ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 261, పేజీలు : 12 వెల : 6.50

నేటి అర్ధరాత్రినుంచి జిఎస్‌ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్ 2లో

నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు 3లో

## పేద రైతుల అభ్యున్నతే
# ప్రభుత్వ లక్ష్యం


గురువారం అవనిగడ్డలో రైతులకు భూమిపత్రాలు అందజేస్తున్న సిఎం జగన్

కొందరు నాయకులు ఏం చేస్తారో చెప్పలేక చెప్పులు చూపిస్తున్నారు..

మూడు రాజధానులని మేం అంటుంటే,వారు మూడు పెళ్లిళ్లు చేసుకోమంటున్నారు

అడనిగడ్డలో రైతులకు భూపత్రాలు అందజేసిన సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** నిరుపేద రైతాంగ అభ్యున్నతి తమ ప్రభుత్వ కీలక లక్ష్యాల్లో ఒక్కటిగాఉందని సిఎం జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు. ప్రజలను మంచిచేయడమే తమకు తెలిసిందన్నారు. మూడున్నరేళ్లకుపైగా తమ ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తాము చేసిన దాని నిర్భయంగా చెప్పుకుంటున్నామన్నారు.ప్రజలకు ఏమీ చేయలేని శక్తులు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారన్నారు. మనం చేస్తున్న మంచి పనులుచూసి వీధి రౌడీలు మాదిరిగా, వ్యవహరిస్తున్నారు. బజారు రౌడీలు కూడా అలా మాట్లాడతారోలేదో తనకు తెలియదని, నాయకులుగా చెప్పుకుంటున్నవారు టీవీల్లో చెప్పులు చూపిస్తూ దారుణమైన బూతులు మాట్లాడు ≫2



## 10 లక్షల కొత్త
# ఉద్యోగాలు
### రేపు రోజ్‌గార్ మేళాను ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశంలో పదిలక్షలమందిని కొత్త ఉద్యోగాల్లో నియమించేందుకు ఉద్దేశించిన ప్రత్యేకప్రణాళిక రోజ్‌గార్‌మేళానుప్రధాని నరేంద్రమోడీ ఈనెల 22వ తేదీఉదయం 11 గంటలకు విడియోకాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభిస్తున్నారు. కొత్తగాచేర్చుకునే 75 వేలమందికి నియామక లేఖలు కూడా అందిస్తారు. యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడంతోపాటు పౌరుల సంక్షేమానికి పూచీపడాలన్న విషయంలోప్రధాని నిరంతర నిబద్ధతను నెరవేర్చేదిశలో ఉందని ప్రధాని కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని ఆదేశాలకు అనుగుణంగా మంజూరైన ఉద్యోగాలకు ప్రతిగా ఇప్పటికేఉన్న ఖాళీలను ఉద్యమంస్థాయిలో నింపేందుకు ≫2


రాహుల్‌గాంధీని ఆశీర్వదిస్తున్న మంత్రాలయం పీఠాధిపతి

## మంత్రాలయంలో
# రాహుల్ గాంధీ
### రాఘవేంద్రస్వామికి ప్రత్యేక పూజలు

**మంత్రాలయం,అక్టోబరు 20,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ గురువారం దర్శించుకున్నారు. శ్రీమఠం అధికారులు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు.అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు శ్రీ రాఘవేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట కర్ణాటక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్, మంత్రాలయం ఇంఛార్జ్ బాబురావు తదితరులు ఉన్నారు.

**ఎమ్మిగనూరులోజోడో యాత్ర**

**ఎమ్మిగనూరు, ప్రభాతవార్త:** దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహించిన జోడో యాత్ర జన హోరుతో గురువారం ఎమ్మిగనూరుకు చేరుకుంది. ఈ యాత్ర ఉదయం 6 గంటల నుండి ఎమ్మిగనూరు మండల పరిధిలోని బోడబండ గ్రామం నుంచి ప్రారంభమైంది. అక్కడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు రాహుల్ గాంధీనికలుసుకొని కాశ్మీర్‌నుంచి కన్యాకుమారివరకు జరగనున్న పాదయా ≫2

## సముద్రంలో నలుగురు
# ఇంజినీరింగ్ విద్యార్థులు గల్లంతు

**గుంటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్త:** విహార యాత్రకు వెళ్లి సముద్రంలోకి దిగిన ఇంజనీరింగ్ విద్యార్థులు నలుగురు గల్లంతైనారు. వారిలో ఒకరు మృతి చెందగా, మరొక ముగ్గురి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు నగర శివారు ప్రాంతానికి చెందిన ఒక కళాశాల విద్యార్థులు గురువారం ఇంటి నుంచి బయలుదేరారు. కళాశాలకు వెళ్లకుండా సరదాగా బాపట్ల జిల్లా వేటపాలెం మండలం రామాపురం బీచ్‌కు వెళ్లారు. స్నానం చేయడానికి ఏడుగురు విద్యార్థులు నీటిలోకి దిగారు. అలల తాకిడికి నలుగరు విద్యార్థులు గల్లంతైనారు. వారిలో మహాదేవ్(హైదరాబాద్) అనే యువకుడి మృతదేహం ఒడ్డుకు వచ్చింది. తెనాలికి చెందిన రమణ, గౌతమ్, గుంటూరుకు చెందిన రోహిత్‌ల కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. వీరంతా ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. విద్యార్థుల పట్ల కళాశాల యాజమాన్యం విద్యార్థుల హాజరుపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ దుర్ఘటన జరిగిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## ఇతర ప్రాంతాలవారికి రాజధానిలో ఇళ్లస్థలాలు
### చట్టాల సవరణకు గవర్నర్ ఆమోదం

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేదలకు రాజధాని అమరావతిలో ఇళ్లు, ఇళ్ల స్థలాల కేటాయించేందుకు ఉద్దేశించిన చట్ట సవరణలకు గవర్నర్ బిశ్వభూషణ్ ఆమోదం తెలిపారు. సిఆర్‌డిఎ, ఎపి మెట్రోపాలిటన్ రీజియన్, అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ చట్టాల సవరణకు ఆమోద ముద్ర వేస్తున్నట్లు తెలుపుతూ గవర్నర్ పేరిట నోటిఫికేషన్ జారీ అయింది. ఇటీవల అసెంబ్లీ సమావేశంలో ఈ చట్టాలను సవరిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసారు.ఈ తీర్మానాలకు అనుగుణంగా రూపొందించిన సవరణలను గవర్నర్ బిశ్వభూషణ్‌కు ప్రభుత్వ అధికార యంత్రాంగం పంపింది, వీటిని గవర్నర్ ఆమోదించారు. ≫2

## ఎస్టీల్లోకి వాల్మీకి బోయలు!
### ఏకసభ్య కమిషన్ ఏర్పాటు

**విజయవాడ.అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ బీసీ జాబితా నుంచి వాల్మీ,బోయలు, బెంతోరియా జాతులను ఎస్టీల్లో చేర్చాలనే డిమాండ్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. ఆ సామాజిక వర్గాల స్థితిగతులపై అధ్యయానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శ్యామ్యూల్ నేతృత్వంలో ఏక సభ్య కమీషన్‌ను ఏర్పాటు చేసింది.ఈ కమిటీ ఈ కులాల స్థితి గతులపై వారి సామాజిక పరిస్థితులపై అధ్యయనం చేస్తోంది. మూడు నెలల్లోగా నివేదికను అందజేయాలని కమీషన్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నివేదికను అనుసరించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. వాల్మీకి, బోయలను బీసీ జాబితా నుంచి ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ చాలా నుంచి విన్పిస్తోంది.ఈ క్రమంలో ఈ ≫2



## 45 రోజులకే
# బ్రిటన్ ప్రధాని రాజీనామా
### కింగ్ ఛార్లెస్‌కు పంపిన లిజ్ ట్రస్
### ఆర్థిక సంక్షోభంలో దేశం
### ముందే వైదొలగిన పలువురు మంత్రులు

**లండన్, అక్టోబరు 20:** బ్రిటన్‌లో మరోసారి రాజకీయ సంక్షోభం చోటుచేసుకుంది. కన్సర్వేటివ్‌పార్టీలో ప్రధాని అభ్యర్థిపై మరోసారి తీవ్రస్థాయి చర్చకు దారితీసింది. ఆర్థిక వ్యవస్థ సంక్షోభానికి కారకులయ్యారన్న విమర్శలతో ప్రస్తుత ప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. గతనెల ఏడవ తేదీ బ్రిటన్ ప్రధానిగా ప్రమాణ స్వీకారంచేసిన ఆమె 45 రోజులకే రాజీనామాచేయాల్సి వచ్చింది. బ్రిటన్‌చరిత్రలో అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా లిజ్‌ట్రస్ రికార్డులకెక్కారు. ఇప్పటివరకూ అతితక్కువ కాలం పనిచేసిన ప్రధానిగా జార్జ్ కానింగ్ మాత్రమే గుర్తించబడ్డారు. ఆయన కేవలం 119 రోజులు మాత్రమేపనిచేసారు. ప్రధానిగా బాధ్యతలుచేపట్టిన తర్వాత జార్జ్ కానింగ్ క్షయవ్యాధిబారిన పడి మృతిచెందారు. ఆయనకంటే తక్కువకాలం ఇపుడు లిజ్‌ట్రస్ ప్రధానిగా 45 రోజులు మాత్రమే పనిచేసారు. పార్టీగేట్ కుంభకోణంతో ప్రధాని పదవినుంచి బోరిస్‌జాన్సన్ వైదొలిగారు. అనంతరం కొత్తప్రధాని ఎంపికకోసం కన్సర్వేటివ్‌పార్టీలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రిషి సునక్‌పై లిజ్‌ట్రస్ విజయం సాధించారు. అనేక సవాళ్ల యుకెప్రజల అచంచల విశ్వాసం మధ్య యుకెప్రధానిగా ట్రస్ బాధ్యతలుచేపట్టారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఆమె సారథ్యంలోని ప్రభుత్వం బడ్జెట్‌ప్రవేశపెట్టింది. లిజ్‌ట్రస్ తీసుకున్న ఆర్థికపరమైన నిర్ణయాలపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇటీవలప్రవేశపెట్టిన బడ్జెట్‌కారణంగానే ట్రస్ తీవ్రవిమర్శలను ఎదుర్కొన్నారు. రెండురోజుల క్రితమే లిజ్‌ట్రస్ స్పందిస్తూ పెద్ద తప్పు జరిగిపోయిందని, ఆ తప్పు చాలా దూరం వెళ్లిందనికూడా ఆమె విచారం వ్యక్తంచేసారు.


2లో
గురువారం తిరుమలలో భక్తుల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్. చిత్రంలో టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఉన్నారు.

## పోలీసుల ఎదుటే
# మహిళ ఆత్మహత్య
### విశాఖ ఎంవిపి పిఎస్‌లో విషాదం
### భార్యాభర్తలకు కౌన్సెలింగ్ చేస్తుండగా పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్న భార్య
### మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు


మృతురాలు శ్రావణి (ఫైల్)


గాయపడిన ఎస్ఐ

**విశాఖ క్రైమ్-ప్రభాతవార్త:** పోలీసుల ఎదుట అత్యంత విషాద సంఘటన చోటు చేసుకొంది. విశాఖ నగరంలోని ఎంవిపి పోలీస్ స్టేషన్లో భార్యాభర్తలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సమయంలో భార్య పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకొంది. ఈ సంఘటనలో ఆమె తీవ్రంగా గాయపడి మృతి చెందింది. ఈ విషాద సంఘటన నేపథ్యంలో ఒక్కసారిగా విశాఖ ఉలిక్కిపడింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల ప్రాంతానికి చెందిన ఎం.శ్రావణి (22)కి మద్దిలపాలెం చైతన్యనగర్‌లో గల వినయ్‌తో నాలుగు నెలల క్రితం వివాహమైంది. శ్రావణి బిఎ, బిఎల్‌ఎల్‌బి చదువుతుండగా అదే కళాశాలలో వినయ్ ఆమెకు సీనియర్.

ఇదిలా వుండగా గత ఐదు రోజులుగా భార్యాభర్తల మధ్య గొడవ జరుగుతుండడంతో శ్రావణి, భర్తపై స్థానిక ఎంవిపి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఇద్దరినీ గురువారం ఉదయం కౌన్సెలింగ్ నిమిత్తం స్టేషన్‌కు పిలిపించారు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో భర్తకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తుండగా, అక్కడే ఉన్న భార్య శ్రావణి పోలీస్ స్టేషన్ సెల్లార్ కిందకి వెళ్లి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుంది. ఈ హఠాత్‌పరిణామానికి విస్తుపోయిన పోలీసులు ఆమెను కాపాడడానికి ప్రయత్నించారు. వెంటనే మంటలను ఆర్పి అంబులెన్స్ ద్వారా శ్రావణిని స్థానిక ≫2



# నేటి అర్ధరాత్రి నుంచే షార్‌లో జిఎస్‌ఎల్‌వి మార్క్-3కి కౌంట్‌డౌన్





## బాహుబలి సిరీస్‌లో ఇది 5వ రాకెట్

## నేడు షార్‌లో కీలక సమావేశాలు

## ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 20 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌థవన్ అంతరిక్ష కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్‌కు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈ భారీ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం ఉదయంనుంచి షార్‌లో కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. ఎంఆర్‌ఆర్, ఎల్‌ఏబీ సమావేశాల తర్వాత స్వల్ప మార్పులు ఏమైనా ఉంటే సరి చూసుకొని ఖచ్చితమైన ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ఇప్పటిదాకా ఇస్రో వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు శుక్రవారం రాత్రి 12.07 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ ద్రవ ఇంధన దశను నింపి ఇతర సమాచార వ్యవస్థలను సరిచూసుకొని శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ రాకెట్‌ను ప్రయోగిస్తారు. అన్నీ అనుకూలిస్తే 23న తెల్లవారుజామున 12.07 గంటలకు రాకెట్ అంతరిక్షంలోకి ఎగరనుంది. 30 నిమిషాల వ్యవధిలోనే యూకేకి చెందిన 36 ఉపగ్రహాలను ఒక్కొక్కటిగా ఈ రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెడుతుంది. ఈ లియో ఆర్బిట్‌లో జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ ఉపగ్రహాలను విడిచిపెట్టడం ఇదే తొలిసారి. గతంలో ఏకంగా 36 వేల కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ఉపగ్రహాలను విడిచిపెట్టిన ఈ అతి పెద్ద రాకెట్ ప్రస్తుతం కేవలం 1200 కిలోమీటర్ల లోపు కక్ష్యలోనే ఉపగ్రహాలను ప్రవేశపెడుతుంది. రాకెట్ క్షేమంగా 36 ఉపగ్రహాలను ప్రవేశపెట్టే లియో ఆర్బిట్‌కు దగ్గరలో గ్రౌండ్‌స్టేషన్ లేకపోవడంతో ఈ సారి సముద్రంలోనే షిప్పులలో గ్రౌండ్‌స్టేషన్‌లను శాస్త్రవేత్తలు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్నారు. అక్కడి నుంచి అంతరిక్షంలోని ఉపగ్రహాలను నియంత్రించే వ్యవస్థ కల్పించుకున్నారు. ఇస్రోఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఈరాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతుండగా, మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, ప్రయోగాన్ని పర్యవేక్షిస్తున్న ఎన్‌ఎస్‌ఐఎల్ అధికారులు ఇప్పటికే షార్‌లో ఉండి రాకెట్ ప్రయోగంలో భాగం పంచుకుంటున్నారు. అత్యంత శీతల, విలువైన క్రయోజనిక్ ఇంధనాన్ని వాడుతున్న రాకెట్ కావడంతో షార్‌లో నిఘా వ్యవస్థను కూడా పటిష్టం చేశారు. శ్రీహరికోట దీవులలో ఇప్పటికే కూంబింగ్ నిర్వహించగా, సుమారు 1200 మందితో కూడిన సీఐఎస్‌ఎఫ్ దళాలు అణువణువు గాలింపు చర్యలు చేపట్టాయి. సమీప గ్రామాలకు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. పులికాట్ సరస్సు, బంగాళాఖాతంలో, షార్ సమీపాన చేపల వేటను నిషేధించారు. అర్ధరాత్రి ప్రయోగం కావడంతో ఈసారి ఈ అతిపెద్ద రాకెట్ వెలుగులు చాలాదూరం కనిపిస్తాయని సమీప గ్రామాల, పట్టణాల ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. దీనికితోడు ఇప్పటికే షార్‌లోని వీక్షకుల గ్యాలరీ నుంచి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా తిలకించేందుకు ఔత్సాహికులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించారు.



ఎమ్మిగనూరు జోడో యాత్రలో ఒక రైతుతో రాహుల్

# రాహుల్ గాంధీ

≫ త్రను ప్రారంభించారు. ఎమ్మిగనూరు సోమప్ప సర్కిల్ మీదుగా పాద యాత్ర బయలు దేరి మం త్రాలయం హైవే రోడ్డు నుంచి మంత్రాలయంకు పాద యాత్రను చేపట్టారు. అలాగే పాదయాత్రలో విద్యార్థి సంఘాల నాయకులు, రైతులు, కార్మికులతో కలసి వారి సమస్యలు తెలుసుకొని ఐక్యతను చాటారు. అమరావతి రాజధానిగా కట్టుబడి ఉన్నామని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విభజన హామీలు అమలు చేయడంతో పాటు, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని, రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. పార్టీ అధికారంలోకి రాగానే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కా ంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందన్నారు. అదేవిధంగా పాదయాత్రలో రైతులు తమ పంట పోలాలపై తమ సమస్యలపే విన్నవించుకున్నారు. అంతేకాకుండా విద్యార్థులు తమ సమస్యలపై రాహుల్ గాంధీకి విన్నవించగా అందుకు ఆయన అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యారంగ సమస్యలు పరిష ్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు నుంచి చేపట్టిన పాదయాత్ర మంత్రాలయంకు చేరుకుంది. ఈ పాదయాత్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దిగ్విజయ సింగ్, శైలజనాథ్, కనుమూరి భాగ్యరాజు, చింత మోహన్, కెవిపి రామ్‌చంద్ర రావ్, కెపిటిసి అధ్యక్షుడు శివ కుమార్, జయరాం రమేష్, తులసి రెడ్డి, జిల్లా నాయకులు, ఎమ్మిగనూరు నియోజక వర్గ ఇంచార్జీ లక్ష్మినారాయణ రెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# వెంకన్న ఆలయంలో కేంద్రమంత్రి సీతారామన్

## ఆలయం వెలుపల భక్తులతో మమేకమై పలకరింపు

**తిరుమల, అక్టోబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ దర్శించుకున్నారు. ఉదయం ఆమె వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ నుంచి ఆలయ మహాద్వారం వద్దకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి అర్చకులు ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న కేంద్రమంత్రి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనంద నిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూల విరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి ,ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. 2023 నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు, కాఫీటేబుల్‌బుక్ బహుకరించారు. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్‌తో బాటు ఆంధ్రప్రదేశ్ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి ఉన్నారు. ప్రభుత్వం తరపున ఆమెకు రాష్ట్రమంత్రి దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూశారు. ఆద్యంతం భక్తిభావంతోనే ఆమె ఆలయంలోపల గడిపారు.

**ఆలయం వెలుపల భక్తులతో మమేకం:** గురువారం ఉదయం వెంకన్న దర్శనం చేసుకుని ఆశీస్సులందుకున్న కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ ఆలయం వెలుపలకు రాగానే పలువురు భక్తులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపారు. ఆమె కూడా భక్తులతో మమేకమై సరదాగా గడిపారు. తమిళనాడుకు చెందిన ఓ భక్తుల కుటుంబంలో చిన్నపాప ఫోటో అడగడంతో కేంద్రమంత్రి అదే ఉత్సాహంతో ఫోటో దిగారు. తన కారులో ఉన్న శ్రీవారి ప్రసాదాలు తెప్పించి స్వయంగా బాలుడికి ఇచ్చారు. ఇక్కడే ఉన్న పలువురు భక్తులతో ఆమె మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. ఆలయ అర్చకులు నిర్మలా సీతారామన్‌ను కలిసి కొద్దిసేపు చర్చించారు.

# రాష్ట్రంలో భారీగా పోలీసు ఉద్యోగాల భర్తీ

**విజయవాడ, అక్టోబరు 20, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో 6,511 పోలీసు ఉద్యోగాలను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని సిఎం జగన్ ఆదేశించారు. సుదీర్ఘకాలం నుంచి పోలీసు శాఖలో ఉద్యోగాల భర్తీకి ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో ఏపీఎస్పీలో 2,520 కానిస్టుబుల్, 3,580 సివిల్ కానిస్టేబుల్, 315 సివిల్ ఎస్‌ఐ, 96 రిజర్వ్ ఎస్‌ఐల భర్తీకి సిఎం ఆమోద ముద్ర వేశారు.

# వాల్మీకి బోయలు!

≫ డిమాండ్ సాధ్యాసాధ్యాలు, ఆయా సామాజిక వర్గాల స్థితిగతుల ఆధారంగా ఈ దిశగా నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసింది. వాస్తవానికి ఈ మూడు తెగలను ఇతర రాష్ట్రాల్లో ఎస్టీలుగానే పరిగణిస్తారు. అయితే ఈ విషయంలో ప్రభుత్వాలు వాగ్దానాలను భిన్నంగా వ్యవహరించాయి.

# ఇళ్ల స్థలాలు

≫ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ఇళ్ల పథకాలు రాజధాని ప్రాంతంలోని వారికి మాత్రమే పరిమితం కాకుండా ఇతర జిల్లాల్లోని అర్హులకు కుడా కేటాయించేలా కొద్ది నెలల కితం రాష్ట్ర కితం రాష్ట్ర ప్రభుత్వం చట్ట సవరణ చేసింది. ఈ విషయంలో సంబంధిత పాలకవర్గంతో పాటుగా ప్రత్యేకాధికారి కుడా నిర్ణయం తీసుకునే విధంగా సీఆర్డీఏ చట్టాన్ని సవరించింది.

# ప్రభుత్వ లక్ష్యం

≫ తున్నారన్నారు. ఇలాంటి వాళ్లు నాయకులా అని ఒక్కో సారి బాధ అనిపిస్తోందని సిఎం జగన్ పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా ప్రత్యుత్తరమిచ్చారు. కృష్ణా జిల్లా అవనిగడ్డలో నిషేదిత జాబితానుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందజేసే కార్యక్రమాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి సిఎం జగన్ ప్రారంభించారు. దీంతో అవనిగడ్డ నియోజకవర్గంలో 15,791 ఎకరాలు, 10,019 మంది రైతన్నలకు ప్రయోజనం కలుగుతుంది. వారందరికి ఈ భూములపై హక్కులు కలుగుతాయి. గత ప్రభుత్వం నిషేదిత జాబితాలో చేరుస్తూ 2016లో చంద్రబాబు జీవోను ప్రభుత్వం జారీ చేసింది. ఈ భూముల డీనోటిఫై చేసి రైతన్నలకు మేలు చేసారు. 22ఏ(1) కింద నిషేదిత జాబితా నుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో జరిగిన బహిరంగ సభలో సిఎం జగన్ స్వయంగా లబ్దిదారులకు అందజేసారు. అనంతరం ఆయన బహిరంగసభలో మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లయినా భూములకు కచ్చితంగా రికార్డులు లేవన్నారు. రికార్డుల్లో వివరాలు పక్కాగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వంద ఏళ్ల తరువాత తమ ప్రభుత్వం మహాయజ్ఞంలా భూసర్వే చేయిస్తాన్నామన్నారు. 15వేల మంది సర్వేయర్లను రిక్రూట్ చేసామన్నారు. అత్యాధికి పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నా మన్నారు. విమానాలు, డ్రోనులు, హెలికాప్టర్లు ఇందుకోసం ఉపయోగిస్తున్నామన్నారు. అత్యాధునిక పరికరాలను భూసర్వేకు ఉపయోగిస్తున్నామన్నారు. భూముల రీసర్వేతో రికార్డులను అప్‌డేట్ చేస్తున్నామన్నారు. చుక్కల భూములని, అనాధీన భూములని ఇటువంటి నిషేది జాబితాలో ఉన్న భూములకు పరిష్కారం చేసామన్నారు. రైతులకు ఏ సమస్య ఉండకూడదని గత ప్రభుత్వాలు ఆలోచించలేదన్నారు. భూములు, స్థిరాస్తులు యాజమానులకు హక్కు పత్రాలు ఇవ్వబోతున్నామన్నారు. నవంబర్‌లో 1500లకుపైగా గ్రామాల్లో సర్వే పూర్తి చేస్తామన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు గ్రామాల్లోనే ఉండే విధంగా అడుగులు వేస్తున్నామన్నారు. పేదవాడి బాగోగులను పట్టించుకునే ప్రభుత్వం మనదన్నారు. మేనిఫెస్టోలో చేసిన 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు. గ్రామాల రూపు రేఖలను మారుస్తున్న ప్రభుత్వం మనదన్నారు. గ్రామ వాలంటీర్ వ్యవస్థతో నేరుగా ఇంటికి సంక్షేమ పథకాలు, ఆర్బీకెల్లో విత్తనం నుంచి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. దేశానికి ఆదర్శంగా ఉండేలా రిజిస్ట్రేషన్, రికార్డుల నిర్వహణ చేస్తున్నామన్నారు. మన పాలన, గత ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించారు. వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు. వెన్నుపోటుదారులంతా ఎవ్వరికీ మంచి చేయలేదన్నారు. దుష్ట చతుష్టయం మన ప్రభుత్వంపై యుద్ధం చేస్తారట అన్నారు. ఒక్క జగన్‌ను కొట్టడానికి ఇంతమంది ఏకమవుతుండటంతో ఆశ్చర్యమేస్తోందన్నారు. ఇది మంచికి మోసానికి జరుగుతున్న యుద్ధమన్నారు. పేదవానికి పెత్తందారులకు జరుగుతున్న యుద్ధమన్నారు. మనం ఎవ్వరికి అన్యాయం చేయలేదన్నారు. మూడు రాజధానుల వల్ల అందరికి మేలు జరుగుతుందని చెబితే, కాదు మూడు పెళ్లిళ్ల వల్లే మేలు జరుగుతుందంటున్నారు. మీరు చేసుకోండి అంటూ ఏకంగా టీవీల్లో చెబుతున్నారన్నారు. అలా అందరు మూడు, నాలుగు పెళ్లిళ్లు చేసుకుంటే వ్యవస్థ ఏం బతుకుతుందన్నారు. పైగా పెళ్ళి చేసుకుని నాలుగేళ్లో ఏమో కాపురం చేసి నష్ట పరిహారం ఇచ్చి వాళ్లను వదిలేయాలని చెబుతున్నారన్నారు. ఆడవాళ్ల మాన ప్రాణాలు, అక్క చెల్లెమ్మల జీవితాలు ఏం కావాలన్నారు. ఇలాంటి నాయకులా మనకు దిశదశ చూపేదన్నారు. దుష్టచతుష్టయంగా ఏర్పడి కలిసి కూటములు కడతారన్నారు. వాళ్లమాదిరిగా నేను కుట్రలు, మీడియాను నమ్ముకోనన్నారు. దేవుడిని నమ్ముకున్నా, అక్క చెల్లెమ్మలను నమ్ముకున్నానన్నారు. రాష్ట్రంలో మంచికి మోసానికి యుద్ధం జరుగుతుందన్నారు. కుళ్లుకుతంత్రాలతో వ్యవహరించే శక్తులను, దత్త తండ్రి, పుత్రులను నమ్మవద్దన్నారు. వారి మీడియాలు చూడొద్దని, మాటలు వినవద్దన్నారు. పేదవాడికి పెత్తందారులకు, సామాజిక న్యాయానికి ప్రస్తుతం యుద్ధం జరుగుతుందన్నారు. సమాజాన్ని ముక్కలు, చెక్కలు చేయాలనుకుంటున్న వారికి మనకు మధ్య యుద్ధం జరుగుతుందన్నారు. ముందుందు ఇలాంటి చాలా చూడాల్సి వుందన్నారు. తనకున్న బలం దేవుని దయ, అక్కచెల్లెలమ్మలు, అన్నదమ్ములు, అవ్వతాతల అండ అన్నారు. తమ ఇంటి బిడ్డగా తనకెప్పుడు వారి సహకారం ఉంటుందన్నారు. ఒక్క జగన్ కొట్టడానికి ఇంతమంది ఏకమవుతున్నారు. రాష్ట్రంతో దత్తపుత్రుడు, దత్త తండ్రి ఏమీ చేస్తున్నారో గమనించాలన్నారు. జగనన్న వలన మంచి జరిగిందనుకుంటే జగన్‌కు తోడుగా ఉండాలన్నారు. సభలో అవనిగడ్డ శాసన సభ్యుడు సింహాద్రి రమేష్ తమ నియోజకవర్గానికి చెందిన పలు సమస్యలను సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు.

కోడూరు రహదారులు, ఇతర నిర్మాణాలకు రూ.35 కోట్లు, క్యాజ్‌వే అభివృద్ధి రూ.8.5 కోట్లు కేటాయిస్తామన్నారు. ఇతర అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తామన్నారు. తాడేపల్లి నుంచి హెలికాప్టర్‌లో అవనిగడ్డ చేరుకున్న సీఎం జగన్‌కు అపూర్వస్వాగతం లభించింది. స్థానిక శాసనసభ్యుడు సింహాద్రి రమేష్, పెనమలూరు ఎంఎల్ఎ, మాజీ మంత్రి కొలసు పార్ధసారధి, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) తదితరులు సీఎం జగన్‌కు ఘన స్వాగతం పలికారు. సభ వేదిక మీదకు వెళుతూ వివిధ ప్రభుత్వరంగ సంక్షేమ స్టాల్స్‌ను ఆయన పరిశీలించారు. సభలో రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ఆర్‌కె రోజా, జోగి రమేష్‌లు ప్రసంగించారు.

## వారం - వర్జ్యం

**21-10-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త

ఏకాదశి మ.02-38; మఖ ఉ.10-59

వర్జ్యం రా.07-32 ల 09-14

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** సాహితీ మిత్రులను కలుస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా వుంటాయి.

**వృషభం:** సన్నిహితుల సహకారంతో ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విదేశీ ప్రయాణ ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆకస్మిక ప్రయాణ సూచన.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కన్య:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. శుభ కార్య చర్చలు వాయిదా వేస్తారు.

**తుల:** బ్యాంకు రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**వృశ్చికం:** వివాదాలు సమసిపోతాయి. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**ధనుస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** సమయస్ఫూర్తితో వ్యవహరించి అందరి మెప్పు పొందుతారు. ధన లాభం.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం. ధన ప్రాప్తి.

**మీనం:** చిరకాల కోరిక తీరుతుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:20/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 473251
2nd Prize Rs.7000/- 49872
3rd Prize Rs.3500/-
03661 04720 21518 24835 29686
30755 40360 85579 92204 96862
4th Prize Rs.200/-
0275 1560 2454 2754 3260 3553 5198
6379 7235 9286
5th Prize Rs.100/-
0776 1159 1888 3187 3245 3391 5565
5659 5685 7419
6th Prize Rs.50/-
0046 1164 3083 4476 5602 7545 9004
0162 1386 3091 4514 5715 7593 9144
0171 1460 3112 4571 5897 7713 9225
0174 1477 3142 4582 5908 7957 9232
0235 1723 3323 4630 6295 7966 9344
0291 1788 3510 4696 6357 8317 9392
0549 1946 3641 4784 6528 8380 9562
0573 1950 3673 4819 6574 8443 9739
0587 2056 3701 4829 6692 8669 9879
0686 2095 3727 4961 6695 8681 9881
0701 2129 3850 5197 6782 8789
0759 2212 3930 5211 6963 8813
0786 2526 3931 5373 7001 8927
1091 2957 4059 5474 7029 8968
1144 3041 4458 5586 7179 8979

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 316238
2nd Prize Rs.7000/- 35622
3rd Prize Rs.3500/-
04600 19255 24215 24711 25431
55612 64653 73733 75507 97334
4th Prize Rs.200/-
2650 2656 3056 5554 6609 6894 7879
8392 9011 9585
5th Prize Rs.100/-
0074 0849 2761 3471 4590 5133 5981
6247 6273 7885
6th Prize Rs.50/-
0152 1575 3048 4660 6163 7747 9273
0164 1638 3074 5043 6441 7799 9310
0409 1852 3195 5084 6458 7830 9414
0447 2086 3217 5175 6483 8157 9430
0632 2090 3297 5271 6696 8218 9543
0806 2340 3300 5362 6791 8239 9686
0870 2344 3454 5377 6834 8270 9795
0882 2363 3460 5461 6852 8371 9913
0909 2392 3551 5521 6880 8564 9924
1021 2398 3581 5536 6976 8640 9946
1037 2411 4063 5604 7202 8710
1260 2586 4344 5804 7330 8882
1339 2622 4390 5889 7555 8968
1379 2767 4507 5891 7577 9200
1428 3008 4555 6155 7707 9207

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:20/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 953714
2nd Prize Rs.7000/- 23511
3rd Prize Rs.3500/-
25859 32943 48735 51648 55106
73663 77832 85779 87609 96082
4th Prize Rs.200/-
0663 1691 3052 3360 7474 7831 8577
8894 9119 9399
5th Prize Rs.100/-
0198 0837 1171 1921 2975 4865 5183
6085 8001 8845
6th Prize Rs.50/-
0031 1474 3522 5064 6489 7666 9323
0055 1496 3681 5173 6508 7700 9325
0133 1721 3688 5196 6526 7952 9403
0221 2055 3733 5244 6609 8005 9555
0226 2078 3831 5299 6679 8066 9587
0400 2131 3940 5307 6700 8208 9600
0695 2437 3985 5676 6905 8234 9672
0713 2563 4033 5754 6911 8316 9772
0799 2677 4209 5990 6922 8397 9787
0959 2888 4242 6203 6976 8647 9847
1014 2967 4462 6318 7006 8709
1055 2995 4489 6333 7162 8967
1062 3057 4535 6379 7196 9027
1332 3278 4569 6389 7256 9047
1351 3352 4691 6475 7528 9316

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 265186
2nd Prize Rs.7000/- 78776
3rd Prize Rs.3500/-
14312 16097 16612 16956 38481
48107 56266 72471 86164 96433
4th Prize Rs.200/-
0506 0942 0999 1030 5554 6083 6410
7249 8116 8929
5th Prize Rs.100/-
0239 0981 1223 1574 3445 5058 7487
7629 7857 8744
6th Prize Rs.50/-
0001 2311 4099 5146 6419 7296 8424
0135 2433 4109 5172 6439 7354 8575
0423 2719 4263 5174 6549 7421 8763
0568 2825 4304 5434 6585 7425 8782
0915 2842 4376 5540 6628 7615 9112
0933 2997 4468 5551 6768 7644 9315
0973 3050 4532 5702 6818 7739 9480
1077 3183 4548 5764 6820 7749 9562
1536 3246 4705 5953 6837 7798 9672
1673 3439 4715 6014 6858 7860 9795
1894 3593 4752 6091 6892 7923
2046 3619 4786 6134 6908 7948
2138 3760 4835 6284 7020 8207
2150 3860 4964 6324 7028 8219
2295 3966 4995 6415 7247 8421

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 526327
2nd Prize Rs.7000/- 05320
3rd Prize Rs.3500/-
11460 12720 14916 21533 39508
53671 53902 57925 76204 78991
4th Prize Rs.200/-
2843 3256 4105 4365 4747 4898 6577
6781 7165 7921
5th Prize Rs.100/-
0187 0943 1043 1491 1512 4283 4462
5546 6051 8425
6th Prize Rs.50/-
0027 1535 2839 4376 5716 7576 8760
0043 1561 2939 4523 6063 7649 8829
0193 1666 3038 4619 6147 7664 9183
0443 1729 3241 4639 6226 7714 9260
0457 1840 3263 4816 6247 7735 9299
0793 1898 3313 4829 6352 7923 9487
1028 1917 3321 4889 6406 8016 9494
1093 1954 3326 4925 6411 8239 9673
1150 2128 3330 4953 6663 8310 9807
1236 2303 3384 4955 6796 8313 9918
1267 2352 3407 5032 6839 8368
1359 2367 3451 5141 6871 8427
1363 2447 3473 5181 6900 8499
1500 2460 3698 5216 7001 8530
1526 2657 4205 5323 7151 8746

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 186759
2nd Prize Rs.7000/- 71429
3rd Prize Rs.3500/-
06846 11045 12349 18641 44473
68416 70992 79111 80694 80917
4th Prize Rs.200/-
0157 0361 1011 1593 2557 5835 6688
8045 9017 9768
5th Prize Rs.100/-
2694 2716 3167 3491 4401 4482 5655
5708 7528 9286
6th Prize Rs.50/-
0130 1713 2851 4207 5714 7204 9136
0385 1885 2950 4208 5915 7250 9185
0640 1892 3034 4647 5916 7803 9682
0659 1933 3085 4721 6048 8027 9687
0676 2004 3134 4749 6129 8058 9734
0706 2124 3502 4758 6310 8071 9801
0759 2161 3581 4793 6378 8258 9818
0861 2227 3593 4902 6516 8285 9844
0907 2277 3603 4924 6784 8414 9876
0943 2410 3621 5040 6795 8595 9992
0965 2421 3749 5165 6967 8736
0967 2454 3943 5296 7001 8872
1046 2653 3985 5605 7094 8923
1195 2840 4060 5693 7144 8955
1325 2847 4166 5701 7181 9020

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:20/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 461718
2nd Prize Rs.7000/- 92035
3rd Prize Rs.3500/-
13120 19414 23766 26614 41007
45040 51618 56407 73780 87586
4th Prize Rs.200/-
1364 1731 2697 3107 3377 4788 5039
6294 7187 7807
5th Prize Rs.100/-
0555 3582 3962 4028 4969 5499 5791
6064 8363 9195
6th Prize Rs.50/-
0159 1501 2597 4472 5757 7035 8687
0394 1509 2699 4609 5765 7053 8697
0424 1541 2837 4696 5785 7132 8992
0664 1689 2898 4756 6003 7144 9145
0682 1715 2927 5224 6041 7189 9350
0774 1805 2964 5233 6099 7300 9373
0909 1911 3181 5244 6137 7360 9448
0928 1963 3233 5250 6220 7381 9629
0982 2024 3559 5291 6227 7466 9781
1144 2051 3899 5297 6252 7723 9826
1248 2064 4090 5325 6634 7962
1265 2174 4310 5337 6637 8110
1272 2339 4382 5492 6641 8296
1309 2377 4383 5605 6673 8635
1326 2538 4393 5657 6784 8686

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 558634
2nd Prize Rs.7000/- 18702
3rd Prize Rs.3500/-
06888 17454 40618 47544 59549
75471 82596 85040 87134 99033
4th Prize Rs.200/-
0531 1594 1687 2890 2899 3726 4277
7263 7360 9209
5th Prize Rs.100/-
1082 2436 2769 3111 3969 6803 7067
7209 7498 7661
6th Prize Rs.50/-
0123 1928 3838 5250 6579 8109 9233
0490 2079 4038 5302 6607 8169 9287
0642 2096 4264 5382 6810 8327 9374
0808 2179 4336 5529 6857 8337 9414
0827 2264 4364 5707 6893 8407 9459
1040 2411 4441 5743 6971 8421 9544
1296 2716 4542 5790 6982 8541 9573
1422 3003 4702 6194 7195 8653 9637
1478 3078 4751 6198 7237 8770 9847
1499 3079 4801 6224 7274 8774 9958
1540 3203 5031 6236 7286 8820
1678 3276 5109 6359 7441 8961
1767 3331 5115 6382 7700 9056
1892 3667 5190 6507 7976 9096
1921 3721 5222 6515 7988 9168

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:20/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 764809
2nd Prize Rs.7000/- 43924
3rd Prize Rs.3500/-
01010 01554 25919 32562 45600
51266 61558 83174 86157 87266
4th Prize Rs.200/-
0342 1540 2009 4040 4368 4984 6175
6704 7028 9578
5th Prize Rs.100/-
0840 1116 2831 4076 4453 4493 7003
8608 8903 9503
6th Prize Rs.50/-
0011 1810 2885 4050 5244 6779 8464
0023 1870 2903 4077 5388 6842 8541
0037 1933 2996 4140 5500 6844 9069
0093 1964 3040 4205 5750 6885 9197
0149 2039 3115 4438 5798 7075 9351
0289 2082 3246 4466 5911 7101 9404
0544 2176 3297 4698 6008 7428 9508
0577 2254 3383 4830 6022 7546 9602
0673 2286 3408 4877 6189 7800 9611
0720 2310 3461 4889 6356 7827 9707
0922 2522 3506 4891 6492 7847
1005 2576 3852 4978 6558 7980
1155 2672 3896 5149 6573 7992
1450 2708 3920 5164 6589 7995
1695 2781 3983 5218 6738 8238

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 942211
2nd Prize Rs.7000/- 56473
3rd Prize Rs.3500/-
07426 15752 21829 44733 51627
54287 75661 83165 84789 86462
4th Prize Rs.200/-
1180 1702 1858 2303 4960 7019 7354
7659 7979 9971
5th Prize Rs.100/-
1428 1514 1828 1975 2438 3437 4081
6025 8385 9345
6th Prize Rs.50/-
0029 1386 3192 4376 5946 7457 9102
0078 1558 3302 4438 6127 7674 9176
0224 1664 3316 4456 6138 7782 9362
0256 1689 3328 4469 6157 7817 9444
0311 1852 3349 4470 6182 7900 9494
0335 2001 3426 4569 6694 8009 9514
0404 2156 3467 4656 6780 8016 9536
0410 2194 3531 4705 6830 8259 9763
0423 2264 3607 4773 6980 8281 9802
0647 2531 3778 4774 7103 8313 9954
0664 2644 3915 4781 7308 8364
0914 2683 3958 5173 7331 8466
1184 2689 4105 5267 7351 8486
1194 2736 4216 5272 7356 8657
1372 2866 4246 5799 7444 8925

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:20/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 929905
2nd Prize Rs.7000/- 75823
3rd Prize Rs.3500/-
18130 29260 31705 42686 53406
53721 64309 75416 86523 97765
4th Prize Rs.200/-
0494 1181 1919 1978 4403 5019 5379
5835 7219 9948
5th Prize Rs.100/-
0039 1525 2945 3675 3793 4234 4490
6967 7204 8997
6th Prize Rs.50/-
0031 1207 3268 4515 5957 7164 8661
0077 1621 3380 4543 5995 7352 8668
0112 1809 3400 4593 6045 7428 8776
0316 1822 3418 4623 6046 7489 9190
0384 1882 3433 4644 6084 7509 9191
0487 1895 3599 4741 6166 7518 9213
0538 2015 3689 4747 6278 7662 9240
0594 2147 3909 5080 6346 7669 9253
0681 2347 4054 5182 6405 7700 9597
0751 2636 4105 5252 6439 7871 9777
0838 2684 4106 5693 6542 7877
0853 2741 4116 5742 6575 8067
1020 2975 4174 5785 6715 8137
1132 3121 4275 5801 6903 8308
1172 3130 4431 5892 6927 8493

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 728725
2nd Prize Rs.7000/- 85902
3rd Prize Rs.3500/-
17554 28431 39107 39678 41562
52722 63832 74417 85210 96637
4th Prize Rs.200/-
1907 2123 3291 3551 4515 4804 6472
7908 8346 8651
5th Prize Rs.100/-
0742 0797 1076 1827 3904 4002 4696
5380 5452 5657
6th Prize Rs.50/-
0066 1269 2552 4052 5652 7449 9105
0092 1288 2612 4148 5757 7506 9270
0097 1476 2746 4256 5993 7579 9333
0174 1507 2766 4337 6024 7708 9470
0512 1519 2771 4385 6109 7943 9531
0600 1560 2893 4394 6215 8096 9687
0603 1671 2908 5050 6260 8233 9830
0776 1754 2911 5155 6380 8544 9837
0811 1811 3264 5241 6422 8644 9872
0816 1959 3267 5257 6662 8658 9945
0848 2105 3468 5353 6671 8667
0980 2168 3582 5397 6846 8746
0989 2400 3694 5473 6900 8812
1005 2514 3846 5478 7306 8908
1161 2526 3942 5628 7349 9082

# ఉద్యోగాలు

≫ వివిధ ప్రభుత్వశాఖలు పనిచేస్తున్నాయి. మొత్తం 38 మంత్రిత్వశాఖల్లోని విభాగాల్లో ఇపుడు కొత్తగాచేరుతున్నారు. గ్రూప్ ఎబిగ్రూప్‌బి నాన్‌గెజిటెడ్, గ్రూప్‌సి అనేకేటగిరీల్లో ఈ నియామకాలు జరుగుతున్నాయి. ఉద్యోగాలలో కేంద్ర సాయుధ దళ సిబ్బంది సబ్‌ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్, ఎల్‌డిసి, స్టెనో, పిఎ, ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్‌లు ఎంటిఎస్ తదితర విభాగాలున్నాయి. ఈ నియామకాలు యుపిఎస్‌సి, ఎస్‌ఎస్‌సి, రైల్వే రిక్రూట్‌మెంట్‌బోర్డు వంటి నియామక సంస్థలతో మిషన్‌మోడ్‌లో చేపడుతున్నట్లు వ్యక్తిత్వ వికాసం మానవవనరుల పెంపువిభాగం ప్రకటించింది.

# ఆత్మహత్య

≫ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలోని వైద్యులు పరిశీలించి అప్పటికే శ్రావణి మృతి చెందినట్టు తెలిపారు. సుమారు 90 శాతం కాలిగాయాలైనట్టు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి పోలీసులు తరలించారు. ఎంవిపి సిఐ కెఎన్‌విఎస్ ప్రసాద్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. దీంతో పోలీసులు గుంటూరులోని శ్రావణి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. భర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**మహిళను కాపాడబోయి ఎస్ఐ చేతికి తీవ్రగాయాలు :** భర్త వినయ్‌కు కౌన్సెలింగ్ చేస్తుండగా శ్రావణి నిప్పంటించుకొని కాలిపోతూ ఉండడాన్ని గమనించిన ఎస్ఐ శ్రీనివాస్ వెంటనే మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఈ తరుణంలో ఎస్ఐ శ్రీనివాస్ ఎడమ చేయి కాలిపోయి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వైద్యులు అతని చేతికి వైద్యం చేసి కట్టుకట్టారు. ప్రాణాలకు తెగించి మహిళను కాపాడ్డానికి ఎస్ఐ ప్రయత్నించిన ఆమె చనిపోవడం విచారకరం. ఏదిఏమైనా సకాలంలో ఎస్ఐ స్పందించిన తీరును స్థానికులు అభినందిస్తున్నారు.

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.16 కోట్లు

మరణాలు-65.77 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2128

మరణాలు - 7

**తెలంగాణలో**

తాజా కేసులు- 83

మృతులు -0

## ఆన్‌లైన్‌లో నేటి ఉదయం అంగప్రదక్షిణ టోకెన్లు,
# మధ్యాహ్నం ఆర్జితసేవా టిక్కెట్లు విడుదల

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఆపదమొక్కుల వాడు. అనాథరక్షకుడు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి దర్శనాలకు సంబంధించి రానున్న డిసెంబర్ నెల ఆర్జితసేవా టిక్కెట్లను శుక్రవారం (నేడు) మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం విడుదల చేస్తోంది. అలాగే నవంబర్‌నెలకోటా అంగప్రదక్షణ టోకెన్లు కూడా నేటి ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్నారు. మరికొన్ని ఆర్జితసేవలను ఆన్‌లైన్ లక్కీడిప్‌లో శనివారం ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉంచుతున్నారు. సాధారణంగా నెలరోజులకు ముందు ఆన్‌లైన్‌లో ఆర్జితసేవలను టిటిడి విడుదల చేస్తోంది. రానున్న డిసెంబర్ నెలకోటాకు సంబంధించి కూడా శుక్రవారం విడుదల కానున్నాయి. నవంబర్‌నెలకు



సంబంధించిన అంగప్రదక్షణ టోకెన్లను నేటి ఉదయం విడుదల చేస్తోంది. నెలలో రోజువారీగా (శుక్రవారం తప్ప)750 టోకెన్లను ఆన్‌లైన్‌లోనే విడుదల చేస్తున్న విషయం విదితమే.

తిరుమలలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామికి రోజువారీగా, వారాంతపుసేవలుగా నిర్వహించే సేవాటిక్కెట్లు రానున్న డిసెంబర్‌నెలకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో, కొన్నిసేవలు ముందువచ్చిన భక్తులకు ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. సేవా టిక్కెట్లు భక్తులు బుక్‌చేసుకునేందుకు వీలుగా 21వతేదీ శుక్రవారం మధ్యాహ్నం 3గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసే టిక్కెట్లను భక్తులు "తిరుపతిబాలాజీ.ఎపి.జివోవి,ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

**ఆర్జితసేవల టిక్కెట్లు బుకింగ్ ఇలా:**
తిరుమల ఆలయంలో శ్రీవారికి జరిగే సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళపాదపద్మారాధన, నిజపాదదర్శనం టిక్కెట్లను ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో కేటాయిస్తారు.

ఈ సేవలను బుక్‌చేసుకునేందుకు 22వతేదీ ఉదయం 10గంటల నుంచి 24వతేదీ ఉదయం 10గంటలవరకు గృహస్థులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి. ఆన్‌లైన్ లక్కీడిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్ల కేటాయింపు జరుగుతుంది. టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అలాగే గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది. ఇక కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకరణసేవ టిక్కెట్లను ముందు వచ్చిన వారికి ముందు అనే ప్రాతిపదికన భక్తులు నేరుగా బుక్‌చేసుకోవచ్చు.



## ఖర్గేను అభినందించిన సుబ్బరామిరెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 20, ప్రభాత వార్త :** జాతీయ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లికార్జున ఖర్గెను కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితుడు డాక్టర్ టి.సుబ్బరామిరెడ్డి వారిని గురువారం అభినందించారు. ఖర్గెను కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలో వివిధ హోదాలను సమర్థవంతంగా నిర్వహించిన ఖర్గే ఆధ్వర్యంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తప్పక వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. ఘనమైన చరిత్ర గల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నికలో ఖర్గే గెలుపొందడం హర్షణీయమన్నారు.

## బకాయి నిధులు విడుదల చేయించండి
### కేంద్రమంత్రిని కోరిన రాష్ట్ర మంత్రి బుగ్గన



**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో బాటు రాష్ట్ర ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి కూడా దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో స్వామివారి సేవలో పాల్గొని ఆశీస్సులందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి రావలసిన నిధుల విషయంలో కేంద్ర ఆర్థికమంత్రికి గుర్తు చేశారు. ఏపికి చాలా బకాయిలు ఉన్నాయని, త్వరలో ఆ నిధులు విడుదల అయ్యేలా చూడాలని బుగ్గన కోరారు. ఆమె కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలిపారు. శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రమంత్రి బుగ్గనకు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పరిమితుల మేరకే మాట్లాడతా
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు సంచలన వ్యాఖ్యలు
### కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యలపై స్పందించనని స్పష్టీకరణ



**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ జనతాపార్టీ ఎపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు గురువారం విజయవాడలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ సునీల్ థియోదర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనపై పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ చేసిన విమర్శలపై తాను ఎటువంటి ప్రత్యుత్తరం ఇవ్వనన్నారు. కన్నా లక్ష్మీనారాయణ పెద్దలని సోము వీర్రాజు అన్నారు. ఆయన విషయంలో తాను స్పందించనని పునరుద్ఘాటించారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబుకలవడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. విశాఖలో పవన్ కల్యాణ్‌ను నిర్బంధించారన్నారు. ఆయన నిర్వహించాల్సిన జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకున్నారన్నారు. ఇలాంటి ఘటన సరి కాదనాన్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా తనకు కొన్ని పరిమితులున్నాయన్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా ఎంత వరకు మాట్లాడాలో అంతే మాట్లాడతానని చెప్పారు. రోడ్ మ్యాప్ ఇవ్వాలని పవన్ కల్యాణ్ అడుగుతున్నారన్నారు. ఈ విషయం తమ పార్టీ పెద్దలు నిర్ణయిస్తారని తెలిపారు. పవన్‌కు భారతీయ జనతాపార్టీ జాతీయ స్థాయి పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. రెండు పార్టీలు కలిసే ముందుకు వెళ్తాయన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలరు తమ పార్టీ పెద్దలకు వివరించామన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీ రూపొందించిన రైతు సంబంధిత పథకాలను సొంత పథకాలుగా సిఎం జగన్ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసామన్నారు. రాజమహేంద్రవరంలో అమరావతి రైతులపై వైకాంగ్రెస్ పార్టీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలను ఎవ్వరు ప్రోత్సహించకూడదన్నారు. దాడులను ప్రేరేపించింది అధికార పార్టీ నేతలన్నారు. తమ పార్టీ వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలను సమదూరంలో ఉంచుతుందన్నారు. జనసేన, బిజెపికలిసే ప్రయాణి స్తాయని ఆయన పునరుద్ఘాటించారు.

## అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తారా!
### రాహుల్ యాత్ర అట్టర్ ఫ్లాప్
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**ఒంగోలు, అక్టోబరు 20, ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చెబుతున్న పాలన వికేంద్రీకరణ బూటకమని, అభివృద్ధి మరచి వివాదాలు సృష్టిస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఒంగోలులోని స్థానిక విష్ణుప్రియ హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమరావతిలో రాజధాని నిర్మాణానికి కేంద్రం సుముఖంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలు ప్రదర్శిస్తోందన్నారు. రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉంటే ఏ ముఖం పెట్టుకొని రాహుల్ గాంధీ యాత్ర చేస్తున్నాడని ప్రశ్నించారు. పోలవరం ప్రాజెక్టు ముంపు మండలాలు తెలంగాణలో ఉంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే ఎపిలో కలపడం జరిగిందన్నారు. రాజధాని నిర్మాణానికి, అనంతపురం-గుంటూరు ఎక్స్‌ప్రెస్‌వే, విజయవాడలో ఫ్లైఓవర్‌లకై నిధులు ఇవ్వడంతో పాటు కేంద్ర విద్యాసంస్థలు, ఎయిమ్స్ ఏర్పాటు చేశామన్నారు. ఉత్తరప్రదేశ్, బీహార్ కంటే ఎక్కువగా ఇళ్ళు మంజూరు చేస్తే టిడిపి, వైసిపి ప్రభుత్వాలు లబ్దిదారులకు అందించలేదన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల విషయ ంలో రాష్ట్రానికి పెద్దపీట వేశామన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిననాటి నుండి దేవాలయాలు, దేవాదాయ ఆస్తులపై దాడులు పెరిగాయని, హిందువుల మనోభావాలు పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. కనపర్తి శివాలయంలో నంది విగ్రహాన్ని గుప్త నిధుల కోసం ధ్వంసం చేయడంపై ఉద్యమించిన పార్టీ నేతలపై పోలీసులు వ్యవహరించిన తీరు ఆక్షేపణీయమని, అరెస్ట్‌లకు బెదరమని తెలుసుకోవాలన్నారు. విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణరాజు, జిల్లా అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పివి శివారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌతమ్‌అశోక్, పార్టీ నేతలు చినయోగయ్య, నాగేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అసౌకర్యం కలగకుండా భక్తుల లగేజీ చేరవేత

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని పలు ప్రాంతాల నుంచి తిరుమల, తిరుపతికి చేరుకుని, కాలినడకన వచ్చే భక్తుల లగేజీని సేకరించి, తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి స్పష్టం చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా లగేజీలను సకాలంలో చేరవేయాలన్నారు. తిరుపతి అలిపిరివద్ద భక్తుల లగేజీ కౌంటర్లను గురువారం మధ్యాహ్నం ఛైర్మన్ సుబ్బారెడ్డి తనిఖీ చేశారు. ఇక్కడ కౌంటర్లలో సిబ్బంది లగేజీలను తీసుకునే విధానం, వాహనాల్లో తిరుమలకు తరలించడం, అక్కడ సకాలంలో భక్తులకు అందజేయడంపై ఛైర్మన్ సుబ్బారెడ్డి ఆరా తీశారు.

## అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం

**తిరుమల,అక్టోబరు 20ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తులకు లేదు అనకుండా అక్షయపాత్రలా రుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీ అన్నప్రసాద ట్రస్ట్‌కు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఉదయం ప్రకాశం జిల్లా అనగర్లపూడికి చెందిన క్రికెట్ క్రీడాకారుడు సిపి వెంకటేశ్ 1.10లక్షలు విరాళమిచ్చాడు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలసి విరాళాల చెక్కును అందజేశారు. హైదరాబాద్‌లో స్థిరపడిన వెంకటేశ్ తెలంగాణా రాష్ట్రం నుంచి అండర్ 19 మ్యాచ్‌ఆడారు. ఇందుకు గాను బిసిసిఐ అతనికి 1.10లక్షల రూపాయలు పారితోషికం అందించింది.

## రూ.16 వేల కోట్లతో ప్రభుత్వ ఆస్పత్రులు ఆధునీకరణ
### కొత్తగా 20 అంబులెన్స్‌లు, 20 మొబైల్ మెడికల్ యూనిట్ వాహనాలను ప్రారంభించిన మంత్రి రజిని

**సచివాలయం. అక్టోబరు 20. ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మారుమూల గిరిజన ప్రాంతాలతో సహా అన్ని ప్రాంతాలకూ మెరుగైన వైద్యసేవలను విస్తరించేందుకు ముఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య , వైద్య విద్యాశాఖ మంత్రి విడదల రజని అన్నారు. గురువారం మంగళగిరిలోని ఎపిఐఐసి వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం వద్ద ప్రభుత్వం కొత్తగా కొనుగోలు చేసిన 20 అంబులెన్స్‌లు (108), 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను మంత్రి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ వైద్య ఆరోగ్య రంగానికి సిఎం జగన్ అధిక ప్రాధాన్యతను కల్పిస్తున్నారన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గిరిజన ప్రాంతాలలో మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా 20 అంబులెన్స్‌లు (108), మరో 20 మొబైల్ మెడికల్ యూనిట్ (104) వాహనాలను అందిస్తుందన్నారు. 2020 నాటికి ఉన్న 336 పాత అంబులెన్స్ (108)వాహనాలకు అదనంగా మరో 412వాహనాలతో పాటు రూ.97 కోట్ల వ్యయంతో వైద్య పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 748 అంబులెన్స్ వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటితో రోజుకు దాదాపు 3200 కేసులు అటెండ్ అవుతూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. 2020 నుండి ఇప్పటి వరకూ మొత్తం రూ.110 కోట్ల వ్యయంతో 656 మొబైల్ మెడికల్ వాహనాలకు (104) వైద్య పరికరాలను కొత్తగా కొనుగోలు చేసి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు రోజుకు దాదాపు 25 వేల మందికి పైగా ఉచిత వైద్య సేవలతో పాటు ఆరోగ్య పరీక్షలు, మందులు అందిస్తూ ప్రజల ఆరోగ్య ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

## నేటి నుంచి దీపావళి ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 20 ప్రభాతవార్త:** దీపావళి పండుగ, ప్రయాణికుల డిమండ్‌ను దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే తెలుగు రాష్ట్రాల్లో మరికొన్ని పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**సికింద్రాబాద్-విశాఖపట్నం ప్రత్యేక రైలు :**
శుక్రవారం సికింద్రాబాద్ నుంచి విశాఖ పట్నంకు బయల్దేరే నెంబర్ 07401 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం 7:50 గంటలకు బయల్దేరి, నల్గొండ రాత్రి 9:39/40, మిర్యాలగూడ 10:00/01, నడికుడి 10:40/41, పిడుగురాళ్ల 10:53/54, సత్తెనపల్లి 11:30/31, గుంటూరు అర్థరాత్రి 12:10/20, విజయవాడ 01:00/10, గుడివాడ 02:00/02, కైకలూరు 02:30/32, ఆకివీడు 02:53/55, భీమవరం టౌన్03:10/12, తణుకు 03:45/47, నిడదవోలు 4:03/05, రాజమండ్రి 04:40/42, సామర్లకోట 05:30/32, అన్నవరం 06:10/12, తుని 06:35/37, అనకాపల్లి 07:40/42, దువ్వాడ 09:00/02, విశాఖ పట్నంకు శనివారం ఉదయం 10:30 గంటలకు చేరుకుంటుంది.

**విశాఖపట్నం-తిరుపతి ప్రత్యేక రైలు :**
విశాఖపట్నం నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07402 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 22న శనివారం సాయంత్రం 5:35 గటలకు విశాఖ నుంచి బయల్దేరి. దువ్వాడ 6:00/02, అనకాపల్లి06:23/25, అన్నవరం 07:20/22, సామర్లకోట 7:40/50, ఏలూరు 10:18/20, విజయవాడ 11:35/50, తెనాలి అర్థరాత్రి 12:30/32, బాపట్ల 01:10/12, చీరాల 01:30/32, ఒంగోలు 02:20/22, నెల్లూరు 04:00/02, గూడూరు 05:18/20, రేణిగుంట 06:58/7:00 తిరుపతికి ఆదిఆవరం ఉదయం 8:00 గంటలకు చేరుకుంటుంది.

**తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ :**
తిరుపతి నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 02763 ప్రత్యేక సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈనెల 23న ఆదివారం సాయంత్రం 5:00 తిరుపతి నుంచి బయల్దేరి, రేణిగుట 05:18/20, శ్రీకాళహస్తి 05:40/41, వెంకటగిరి 05:54/55, గూడూరు 6:53/55, నెల్లూరు 7:24/25, ఒంగోలు రాత్రి 9:03/05, చీరాల 9:43/45, తెనాలి 10:33/35, విజయవాడ 11:15/20, మధిర అర్థరాత్రి 12:19/20, ఖమ్మం 12:44/45, డోర్నకల్ 01:06/07, మహబూబాబాద్ 01:24/25, వరంగల్ 02:28/30, ఖాజీపేట 02:43/45, జనగాం 03:29/30 సికింద్రాబాద్‌కు సోమవారం తెల్లవారు జామున 5:45 గంటలకు చేరుకుంటుంది.

## మహానందికి 30కిలోల వెండి తొడుగులు బహూకరణ
### చెన్నైకి చెందిన భక్తుల వితరణ



ఆలయంలోని సూక్ష్మనందికి వెండి ఉరువు అందిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి, అక్టోబరు20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మహానందికి చెన్నైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త జై మురుగన్ సుమారు రూ.26లక్షల విలువ కల్గిన వెండి ఉరువును బహూకరించారు. శ్రీకాళహస్తీశ్వరుని నిత్యం పూజించేచెన్నైకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త గత నెల వచ్చినపుడు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇక్కడి ఆలయంలోని సేవలను అలాగే ఇక్కడ అమలు చేస్తున్న కాటేజీల పథకాలను వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆలయానికి స్వామి గర్భగుడికి ఎదురుగా తూర్పు అభిముఖుడై వెలసిన పెద్ద నందిగా పిలుస్తారని వివరించారు. స్థూల నంది విగ్రహానికి జైమురుగన్ కుటుంబసభ్యులతో కలసి గురువారం ఆలయానికి వచ్చారు. వారు ప్రత్యేకంగా తయారు చేసిన 30కిలోల వెండి విలువ సుమారు 25లక్షల 79వేల 350ల విలువ కల్గిన ఉరువును తెచ్చారు. ఈ ఉరువును స్వామి సన్నిధిలో పూజలు జరిపారు. తరువాత గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద పూజలు జరిపారు. తరువాత కవచాన్ని ఊరేగింపు జరిపారు.

**దాతలకు సన్మానం:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి దాతల నుంచి విశేషస్పందన వస్తుంది. ఈ నేపథ్యంలో గురువారం సూక్ష్మనందికి తెచ్చిన వెండి ఉరువుకు పూజలు జరిపిన వారు దానిని అందించిన దాతలు మురుగన్ కుటుంబానికి వేదపండితులచే సత్కరించారు. వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందించారు. దుశ్శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా దాతలకు కైలాససదన్ అతిధి గృహానికి కాటేజీలకు విరాళం ఇవ్వటానికి సుముఖత వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు తారక శ్రీనివాసులుతో పాటు బోర్డు సభ్యులు సాధన మునస్వామి, బుల్లెట్ శ్యాం, ప్రత్యేకాహ్వానితులు చింతామణి పాండు, డెప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ హరియాదవ్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## అమరావతి కేసులో ప్రభుత్వ ఎస్ఎల్‌పికి నెంబరు కేటాయించిన సుప్రీం కోర్టు

**విజయవాడ,అక్టోబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధానిగా అమరావతిని కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖల చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)కు సుప్రీం కోర్టు రిజిస్ట్రీట ఎస్ఎల్‌పీ నెంబరును గురువారం కేటాయించింది. అమరావతినే రాజధాని కొనసాగించాలని. ఆరు నెలల్లో అభివృద్ధి చేసి చూపించాలని ఆదేశిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో ఈ తీర్పుపై గత నెలల్లో సుప్రీం కోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. ఇందు సంబంధించి రెండు వేల పేజీలతో కూడిన ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ప్రభుత్వ పిటిషన్‌పై ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకున్న తరువాత ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టు రిజిస్ట్రీ ఎస్ఎల్‌పీ నెంబరును కేటాయించింది. ఈ కేసుపై నేడు విచారించాలని రాష్ట్ర ప్రభుత్వం ధర్మాసనాన్ని కోరింది. కనీసం రేపటికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు విజ్ఞప్తి చేసారు.

సిజెఐ ఎదుట ప్రస్తావించే పిటిషన్ల జాబితా పరిధిలో కేసును చేర్చాలని ఎపి ప్రభుత్వ న్యాయవాదులు రిజస్ట్రీని కోరారు. ఈ కేసుకు సంబంధించి తమ వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని ఇప్పటికే అమరావతి రైతులు ఇప్పటికే సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్లు దాఖలు చేసారు. ఈ కేసులో ప్రతివాదులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ఎస్ఎల్‌పీ కాపీని ఆన్‌లైన్‌లో పంపించారు.

# అల్లూరి జిల్లా 54 గ్రామాల్లో సమగ్ర భూసర్వే
### జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్



**రాజవొమ్మంగి, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల 22 మండలాలు ఉండగా వాటిలో 11 మండలాల పరిధిలో 54 గిరిజన గ్రామాల్లో గల భూములను జగనన్న శాశ్వత భూహక్కు భూరక్షపథకంలో సమగ్ర భూసర్వే చేస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాస్ తెలిపారు. బుధవారం రాజ వొమ్మంగి మండలం చెరుకుం పాలెం గ్రామంలో భూసర్వే పరిశీలనకు వచ్చిన ఆయన పాత్రికే యులతో మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో పాడేరు డివిజన్‌లో 11 మండలాలు, రంపచోడవరం డివిజన్‌లో 7 మండలాల్లో ప్రతీ మండలంలో మూడు గ్రామాలు వంతున భూసర్వే జరుగు తుందన్నారు. సర్వేకు ఒక్కో గ్రామంలో మూడు టీమ్‌లు పనిచేస్తాయన్నారు. టీమ్‌కు నలుగురు ఉంటారన్నారు. సర్వేకు ముందు గ్రామంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు సర్వేపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సర్వే పూర్తి అయ్యే నాటికి నాలుగుసార్లు గ్రామ సభలు జరుగుతాయన్నారు. గ్రామమంతా సర్వే, పోరంబోకు భూములు, గయాళి భూములు, గ్రామ కంఠాలు సర్వేకు రెండుటీమ్‌లు, సాగు భూములు, జిరాయతీలకు ఒకటీమ్ పనిచేస్తారన్నారు. సర్వే నెంబరు ఉండవని, వాటి స్థానంలో ల్యాండ్ పార్సిల్ నెంబరు వస్తుందన్నారు. ఆర్.ఓ.ఆర్ పబ్లికేషన్ చివరదశలో భూములు తప్పులు సరిచేసుకునే వెసులబాటు, మొబైల్‌నెంబర్, ఫొటో సర్వే టీమ్‌కు రైతు ఇవ్వాలన్నారు. అల్లూరి జిల్లాలో 56 ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాల్లో 30 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 57 వేల హెక్టార్లులో 1.56 వేల టన్నుల ధాన్యం దిగుబడి వస్తే వాటిలో 30 వేల టన్నుల దాన్యం కొనుగోలు జరుగు తుందని వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయిస్ డి.యం గణేష్‌కుమార్, తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిటిసి మీనవల్లి సుబ్బారావు, డిప్యూటీ తహాశీల్దారు అల్లి సత్యనారాయణ, విఆర్వోలు నాగేశ్వరరావు, నానాజీ, సర్వేయర్లు అప్పన్నరెడ్డి, రాంబాబు, శివప్రసాద్, కోటేశ్వరరావు, షేక్ నాగూర్‌వల్లీ పాల్గొన్నారు.

**22 టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డిరాక**
అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో టిటిడి ఆధ్వర్యంలో ఈనెల 22తేదీన జరిగే శ్రీనివాస కల్యాణం కార్యక్రమానికి టిటిడి ఛైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి వస్తున్నారని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా & పారిశుద్ధ్య శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.196/టి.ఓ/ఇ-ప్రొక్యూర్‌మెంట్/2022-23, తేది: 15.10.2022
గుంటూరు పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం అనే పథకం క్రింద 1 పనికి గాను అంచనా విలువ: రూ.11.00 లక్షలతో ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్లు 18.10.2022 నుండి www.apeprocurement.gov.in లో చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గ్రా.నీ.స. & పారిశుద్ధ్య డివిజన్, గుంటూరు
DIPR.No.6383/CL/Advt/1/1/2022-23, తేది: 20.10.2022


## దేశప్రజలపై శ్రీవారి ఆశీస్సులుండాలి
### తిరుమలలో విశ్వేశప్రసన్నతీర్థస్వామి



**తిరుమల, అక్టోబరు 20 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సంతోషంగా వుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామితెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శిష్యులతో కలసి స్వామి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

వార్త

అర్హతలేని వారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# మళ్లీ సంక్షోభం..


బ్రిటన్‌లో ఆర్థిక, రాజకీయ సంక్షోభం పతాకస్థాయికి చేరింది. బోరిస్‌జాన్సన్ రాజీనామా తర్వాత సుదీర్ఘ విధానంలో కొనసాగిన ప్రధాని ఎంపిక పూర్తి అయిన ఆరు వారాలకే కొత్తప్రధాని లిజ్‌ట్రస్ రాజీనామాచేసారు. ఆర్థిక సంక్షోభంతో ద్రవ్యోల్బణంపెరగడం, కొత్తప్రధాని వచ్చీరావడంతోనే ఇద్దరు మంత్రులు కేబినెట్‌నుంచి వైదొలగడం ఆమె తీసుకున్న నిర్ణయాలు టోరీ పార్టీకి నచ్చకపోవడం వంటిపరిణామాలు లిజ్‌ట్రస్ రాజీనామాకు దారితీసాయి. దీనితో గురువారం ఆమె తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు ప్రకటించేసారు. కన్సర్వేటివ్ పార్టీకి జరిగిన ఎన్నికల్లోరిషి సునాక్‌పై విజయం సాధించిన లిజ్‌ట్రస్ గతనెల ఐదవ తేదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. కేవలం 44 రోజులే ఆమె పదవిలో కొనసాగారు. బ్రిటన్‌చరిత్రలో అత్యంత తక్కువకాలం పాలించిన ప్రధానిగా లిజ్‌ట్రస్ ఇపుడు రికార్డులకెక్కారు. పన్నుకోతలపై సెప్టెంబరులోప్రవేశపెట్టిన మినీ బడ్జెట్‌తో బ్రిటన్ మార్కెట్లు కుదేలయ్యాయి. మార్కెట్లకు కొత్త ప్రధాని నిర్ణయాలు ఎంతమాత్రం రుచించలేదు. అలాగే డాలరుతో పౌండ్ విలువలు కనిష్టస్థాయికి చేరుకోవడం వంటి వాటితో సంక్షోభం అంచునకు దేశ ఆర్థికవ్యవస్థ చేరినట్లయింది. దీనికితోడు విపక్షం లేబర్ పార్టీ లిజ్‌ట్రస్ నిర్ణయాలే బ్రిటన్‌పతనానికి కారణం అయ్యాయని, సంపన్నులకు పన్నులకోత ఎంతమాత్రం మంచి సాంప్రదాయం కాదంటూ విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికే బ్రిటన్ హోంమంత్రి సువేల్లా బ్రేవర్‌మాన్ రాజీనామాచేసారు. అలాగే ప్రధానిగా ఆర్థికమంత్రిని కూడా అప్పటికప్పుడు మార్చి కొత్త మంత్రిని నియమించారు. హోంమంత్రి స్థానానికి గ్రాంట్ షాప్స్‌ను నియమించారు. ఆర్థికమంత్రి క్వాజీ క్వార్టెంగ్‌ను తొలగించారు. వివాదాస్పద పన్ను నిర్ణయాలే ఈ పరిస్థితికి దారితీసాయి. ఆయన స్థానంలో జెరేమీ హంట్‌ను నియమించిన వెనువెంటనే 45శాతం వరకూ ఉన్న పన్నుకోతల హామీలను ఉపసంహరించు కుంటున్నట్లు చెప్పారు. మినిబడ్జెట్‌లోనే సంక్షోభం ఏస్థాయిలో ఉందో లిజ్‌ట్రస్ తెలుసుకుని తన విధానాలను యుటర్న్‌తీసుకున్నారు. దీనితో ఒక్కసారిగా ప్రతిపక్ష లేబర్‌పార్టీకి అవకాశం ఇచ్చినట్లయింది. పార్లమెంటును రద్దుచేసి ఎన్నికలకు రావాలంటూ కన్సర్వేటివ్‌పార్టీకి సవాళ్లు విసరడం ప్రారంభించారు. మరో వారంరోజుల్లో కొత్త ప్రధానిని ఎన్నుకునేందుకు లిజ్‌ట్రస్ రాజీనామా బాటలువేసింది. పన్నుకోతల విధానంపై టోరీపార్టీ ఎంపిల్లోనే అనేకమంది తిరుగుబాటుచేయడంప్రారంభించారు. ఆమె విధానాలు, నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థకు చేటుతెస్తున్నాయంటూ విమర్శలు బహిరంగంగానేచేసారు. వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అంతటితో ఆగకుండా ఆమెపై ఈనెల 24వ తేదీ అవిశ్వాసం ప్రవేశపెట్టేందుకుసైతం ఎంపిలు సిద్ధం కావడంతో పరిస్థితులు ముందే ఊహించుకున్న లిజ్‌ట్రస్ గౌరవప్రదంగా రాజీనామాకే మొగ్గుచూపించారు. ఈవారం చివరిలోనే బ్రిటన్‌పార్లమెంటులో కొన్ని అనూహ్యపరిణామాలుచోటుచేసుకున్నాయి. డజను మందికిపైగా కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిలు ట్రస్‌ను రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. పన్ను తగ్గింపు ప్రణాళికలవల్ల ప్రభుత్వ వ్యయసంక్షోభానికి దారి తీసిందని, అందువల్లనే మార్కెట్లపతనానికి నాంది పలికాయని వారు వాదించారు. లిజ్‌ట్రస్ తన పాలనలో మాంద్యం చక్కదిద్ద లేక పోయారని, ఆర్థిక వ్యవస్థను మరింత గందరగోళానికి గురిచేసారన్న విమ ర్శలు పెరిగాయి. ఇద్దరు మంత్రుల రాజీనామాకూడా ఆమెపై ఒత్తిడిని పెంచింది. ప్రధాని పదవిచేపట్టినప్పటి నుంచి పలు నిర్ణయాలపై ట్రస్ యూటర్న్‌లు తీసుకు న్నారు. మినిబడ్జెట్‌లో సామాన్య ప్రజలతోసమానంగా ధనిక వర్గాలకు ఇంధనరాయితీలు ఇవ్వడం దుమారం రేపింది. దీనితో ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపించింది. అంతేకాకుండా సొంతపార్టీనేతల నుంచే వ్యతిరేకత పెరిగింది. ఈ పరిణామాలను గమనించిన ప్రధాని తాము తీసుకున్న నిర్ణయాలు, తప్పిదాలకు క్షమించాలనికూడా కోరారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల వరకూ కన్సర్వేటివ్‌పార్టీనేతగానే కొనసాగుతానన్న విశ్వాసం కూడా ప్రకటించారు. అయితే ప్రధాని పదవి నుంచి దిగనిపక్షంలో 24వ తేదీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని సొంతపార్టీకే చెందిన 100 మందికిపైగా ఎంపిలు కసరత్తులుచేస్తున్న సమాచారం లీక్ అయిన వెంటనే ప్రధాని ఇక రాజీనామాతో గౌరవప్రదంగా వైదొలగాలని నిర్ణయించుకున్నారు. ఆమె తన రాజీనామా అంశాన్ని బ్రిటన్‌రాజు ఛార్లెస్‌కు కూడా తెలియజేసినట్లు ప్రకటించారు. ప్రధానిగా లిజ్‌ట్రస్ తొలినాళ్ల నిర్ణయాల కారణంగానే ద్రవ్యోల్బణం 10.1శాతానికిపెరిగిందని అంచనావేసారు. ఇపుడు ప్రధాని రాజీనామాచేసారని తెలియగానే ఆర్థికమార్కెట్లు పుంజుకున్నాయి. బ్లూచిప్ సూచీఎఫ్‌టిఎస్‌ఇ100 సూచీ 0.4శాతం లాభపడింది. పౌండు విలువలు 0.3శాతం పెరిగాయి. నిర్ణయం ప్రకటించిన వెంటనే ఒకటిశాతంపెరిగింది ఆ తర్వాత మందగించి చివరకు 0.4శాతం వద్ద ముగిసింది. మొత్తంగాచూస్తే ప్రపంచదేశాలను వాణిజ్యపరంగా ఒకప్పుడు శాసించిన రాజ్యంలో ఇపుడు అస్థిరత రాజ్య మేలుతోంది. ఏడాదికూడా గడవకముందే మళ్లీ ప్రధానిని ఎన్నుకునేపరిస్థితి ఎదురవుతోంది. డేవిడ్ కేమరూన్‌నుంచి బ్రిటన్‌లో రాజకీయ వ్యవస్థ సంక్షోభంలో ఉంది. కేమరూన్, థెరిస్సామే, బోరిస్‌జాన్సన్ ఇపుడు లిజ్‌ట్రస్ ఇలా పదవిలో ఎవ్వరూ పట్టుమని ఏడాదికూడా కొన సాగిన పరిస్థితుల్లేవు. సంక్షోభం అంచున కొట్టు మిట్టాడు తున్న బ్రిటన్‌కు ఇపుడు శక్తివంతమైన ప్రధాని ఒక్కరే దిక్సూచి అవుతారనడంలో ఎలాంటి సందేహంలేదు. ●

పాటలలో, సూక్తులలో, సందేశాలలో పేదరికం బాగానే ఉంటుంది. కాని ఇంట్లోనూ, నిజ జీవితంలోనూ అది నిజంగా చాలా చెడ్డది.



హెన్రీవార్డ్ బీచర్

పుస్తక పఠనానికి మించిన చౌకైన వినోదం, కలకాలం నిలిచే ఆనందం మరొకటి లేదు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### స్కానింగ్ సెంటర్ల దోపిడీని అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు అమాయక ప్రజలను నిట్టనిలువునా ముంచుతూ కోట్లాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో, పట్ట ణాల్లో వీరి అవినీతికి అడ్డు,అదుపు లేదు. ప్రస్తుతం జ్వరాల సీజన్ కావడంతో ప్రజలు ముఖ్యంగా మలేరియా,డెంగీ, టైఫా యిడ్, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ డాక్టర్లను ఆశ్రయించడంతో ప్రతీవైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలుచేయాలని తమకు అనుకూలంగా ఉన్న ప్రైవేట్‌ల్యాబ్‌లకి పంపుతున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తు న్నారు.తెలుగు రాష్ట్రాల్లో ఉన్న స్కానింగ్ సెంటర్లు, ప్రైవేట్ ల్యాబ్‌లలో జరుగుతూ ఉన్న ఈమోసాన్ని ప్రభుత్వం, సంబం ధిత అధికారులు దాడులు నిర్వహించి అడ్డుకట్టవేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### చెలరేగిపోతున్న కలియుగ కీచకులు

సదాపూజ్యనీయులైన మహిళలపై, అభంశుభం ఎరుగని చిన్నారులపై లైంగికదాడులు, అత్యాచారాలకు పాల్పడడం నిజంగా సిగ్గుచేటని, ఇటువంటి పైశాచిక దాడులను నిరోధించేందుకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేయాలని 2012లో సర్వోన్నత న్యాయస్థానం కేంద్రప్రభుత్వానికి దిశానిర్దేశంచేసింది. ఎన్నిచేసినా ఈ దేశంలో మహిళలపై, చిన్నారులపై లైంగిక దాడులు అప్రతిహతంగా జరుగు తూనే ఉన్నాయి. కామాంధులకు ఈ చట్టాల పట్ల, వాటి అమలుపరిచే సంస్థల పట్ల భయం అసలు లేదు. ఇవన్నీ చూస్తుంటే అసలు మనం సభ్యసమాజంలో ఉన్నామా అన్న సందేహం కలుగుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ముమ్మాటికీ కోర్టు ధిక్కారమే!

పరిపాలనా రాజధానిగా విశాఖ అంటూ మంత్రి బొత్స సత్య నారాయణ చేసిన ప్రకటన కోర్టు ధిక్కారం అవుతుంది. ప్రభు త్వం కోర్టుకు మూడురాజధానులు తీర్మానం ఉపసంహరించు కున్నట్లు సమాచారం ఇవ్వగా, కోర్టు అమరావతి రాజధానిగా అభివృద్ధి చేయాలని విస్పష్టమైన తీర్పు ఇవ్వడం జరిగింది. అందుకు ప్రభుత్వం అయిదు సంవత్సరాలు గడువు కోరింది. ఇప్పుడుఅందుకు భిన్నంగామంత్రులు మూడు రాజధానులం టూ ప్రకటనలు చేయడం కోర్టును తప్పుదారి పట్టిస్తున్నట్లే! ఇంకా చెప్పాలంటే హైకోర్టు తీర్పుని అపహాస్యం చేస్తున్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ప్రభుత్వ పాఠశాలలో తగ్గుతున్న విద్యార్థులు

ఈవిద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిందన్న వార్త ఆందోళన కలిగిస్తున్నది. 5.81 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ బడులకు దూరమయ్యారంటే ప్రభుత్వం కారణాలు లోతుగా విశ్లేషించాలి. చాలా బడులు హేతుబద్ధత లేకుండా మూసివేయడం, ఆంగ్ల మాధ్యమంలో బోధన నిర్బంధం, రాష్ట్రంలో ఉపాధి అవకా శాలు లేక పేద ప్రజలు పెద్దఎత్తున వలసలు పోవడం వలన లేక మరేమైనా కారణాలు ఉన్నాయా అన్నదిపాలకులు విచారిం చాలి. విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలు పరిగణన లోకి తీసుకోకుండా ఏకపక్షధుందుడుకు నిర్ణయాల వలనే విద్యా రంగం సంక్షోభంలోకి వెళ్లింది. దీని ప్రభావం భవిష్యత్తులో చాలా తీవ్రంగా ఉంటుంది..

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు,ఏలూరుజిల్లా

### రాజకీయమే జీవితం

కడుపు నిండగానే చాలనిపిస్తుంది.రుచికరమైన పదార్థాలు ఎన్ని ఉన్నా తినాలనిపించదు. మొహం మొత్తుతుంది. చాలాకాలం నుంచి వివిధ వృత్తుల్లో ఉన్నవారికి ఉద్యోగాల్లో పనిచేస్తున్న వారికి క్రమంగా వీటి మీద ఆసక్తి తగ్గిపోయి విశ్రాంతి తీసు కోవాలనిపిస్తుంటుంది. ఇతరులకు,యువతకు అవకాశాలు వస్తా యనే ఉద్దేశ్యంతో సీనియర్ కళాకారులు, క్రీడాకారులు తమ తమ రంగాలకు గుడ్‌బై చెప్పి వెళిపోతుంటారు. అయితే ఎంత కాలమున్నా ఉండాలనిపించేది ఇతరులకు ఇమ్మన్నా ఇవ్వ కుండా పొమ్మన్నా పోకుండా పట్టుకుని వేళాడుతుండేవి రాజకీ యాలు మాత్రమే. వాటి ద్వారా వచ్చే పదవులు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### నిరుపయోగంగా స్టేషన్లలోని వసతులు

పలు రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం వసతులు ఉన్నా అవి అందుబాటులోకి రాకనిరుపయోగంగా ఉంటున్నాయి. లక్షలాది రూపాయలు ఖర్చుచేసి అన్ని వసతులతో నిర్మించిన ప్రయాణి కులు వేచి ఉండే గది, మరుగుదొడ్లు 24 గంటలు తాళాలు వేసి ఉండడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. తాము ఎక్కాల్సిన రైలు కొరకు ప్రయాణికులు లగేజీలతో ప్లాట్ ఫారాలపైనే నిరీక్షించాల్సి వస్తుంది. రైలు ఆలస్యమైతే గంటల కొద్దీ ఎదురుచూసేందుకు వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బం దులు పడుతున్నారు. ప్లాట్‌ఫారాల మీద ఏర్పాటు చేసిన రాతి బల్లలపైనే ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ కూర్చోవలసి వస్తుంది. అధికారులు స్పందించి ప్రయాణికులకు వసతులు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి,నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# బిజెపికి బిగుసుకుంటున్న 'యాపిల్' ఉచ్చు!

*గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారని చెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చుకొని అందలమెక్కుతుందా వేచిచూడాలి.*



ఐ.వి.మురళీకృష్ణ శర్మ

వైద్యుడు అందుబాటులో లేకున్నా రోగిని ఆపిల్ ఒకరోజైనా కాపాడుతుందని (యాన్ ఆపిల్ కెన్ కీప్ డాక్టర్ ఏ డే అవే) సామెత! అలాంటి ఆపిల్ కాపాడకపోగా హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపిని ముంచుతుందా? స్థానిక పరిస్థితులు, అక్కడి తాజా పరిణామాలను గమనిస్తే, ఎవరికైనా అనుమానం కలగడం ఖాయం. వచ్చే నెల ఎన్నికలు జరగనున్న హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార బిజెపికి 'యాపిల్' ఇబ్బందికర పరి స్థితులను సృష్టిస్తోంది. లోక్‌సభ ఎన్నికలకు ముందు సెమీ ఫైనల్స్‌గా భావించే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో హిమాచల్‌ప్రదేశ్ కూడా ఒకటి. ఎన్నికల ముందు గుదిబండగా మారిన 'యాపిల్' సమస్య పరిష్కారానికి బిజెపి కడపటిరోజుల్లో ఎటువంటి చర్యలు తీసుకొని గట్టెక్కుతుందో వేచిచూడాలి. వరుసగా రెండో పర్యాయం అధికారపగ్గాలు ఒకే పార్టీకి ఇవ్వని ఆ రాష్ట్ర ప్రజలు ఈ మారు సాంప్రదాయాన్ని కొనసాగిస్తారా? చరిత్ర మారుస్తారా? అని రాజ కీయ విశ్లేషకులు ఎదురుచూస్తున్నారు.మూడు వారాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార బిజెపికి యాపిల్‌సాగుదారుల నుండి వ్యతిరేకత ఎదురవుతుంది. యాపిల్ సాగు భారమవడంతో సాగు దారులు రోడ్లపైకి వస్తున్నారు. ప్యాకేజీ వస్తువులు, ఎరువులపై పన్నులు పెరగడంతోపాటు వ్యాపారస్తులు దోపిడీపై వారు నిరస నలు తెలుపుతున్నారు. చండీఘడ్ ఆపిల్‌సాగుదారులు హిమాచల్ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వారి ప్రభావం సిమ్లా ప్రాంతంలోని 18-20 నియోజకవర్గాలపై ఉంటుంది. ఇప్పటి వరకూ వీరు అధికారబిజెపికి వెన్నెముకగా ఉన్నారు. పీపుల్స్‌పల్స్ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే యాపిల్ కేంద్రంగా అనేకఅంశాలు వెలుగు లోకి వచ్చాయి. యాపిల్ సాగులో ఆదాయం తగ్గడంతోపాటు దళారుల దోపిడీ దీనికి ప్రధానకారణంగా తెలుస్తోంది. అంతేకాక ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలతోపాటు ప్రతికూల వాతావరణంలో యాపిల్ నాణ్యత, సైజుతగ్గి బహిరంగ మార్కెట్లో వాటికి తక్కువ ధర లభించింది. దీంతో యాపిల్ సాగుదారులలో అసంతృప్తి మొదలయింది. సాగుదారుల సంఘాలు 27 కలిసి ఏర్పాటు చేసి 'సంయుక్త కిసాన్ మంచ్' ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతా ల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ సంయుక్త కిసాన్ మోర్చాతో జులై 28న సిమ్లాలో సమావేశమై సమస్యల పరిష్కారానికి ఒక కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని తర్వాత కూడా కీలకమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు5న హిమాచల్ సెక్రెటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టాలని యాపిల్ సాగుదారులు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చర్యలు సంతృప్తికరంగాలేవని, కమిటీతో సాగుదారులకు తక్షణ ఆర్థిక ప్రయోజనం చేకూరదని సాగుదారులు విమర్శిస్తున్నారు. గత నాలుగున్నర సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంలోని ఉద్యానవన శాఖ సాగుదారులకు అనుకూలంగాసరైన నిర్ణయాలు తీసుకోలేదని, ప్రస్తుతకమిటీ తమ సిఫార్సులను అందచేసే సమయానికి ఆపిల్ సీజన్ కూడా ముగుస్తుందని సాగుదారుల సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. ప్రభుత్వం ముందస్తుగా సానుకూల నిర్ణయాలు తీసుకో కుండా నిరసనలు ప్రారంభమైన తర్వాత మాత్రమే స్పందించిందని వారు ఆరోపిస్తున్నారు. గత రెండేళ్లుగా యాపిల్ సాగు వ్యయం దాదాపు రెండింతలు అయింది. అందుకు తగ్గట్టుగా రాబడి లేదు. దీనికితోడు జిఎస్టీలో ప్యాకింగ్ పన్ను 12శాతం నుండి 18 శాతం పెరగడంతో యాపిల్ పరిశ్రమలో వినియోగించే ప్యాకింగ్ పెట్టెలు,



ట్రేలు, యంత్రాంగ పరికరాలపై ఆ ప్రభావం పడింది. ఎరువులు, పురుగుల మందులపై 18శాతం జిఎస్టీ కూడా భారమైంది. రాష్ట్ర ప్రభుత్వం హిమాచల్‌ప్రదేశ్ హార్టికల్చర్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ అండ్ ప్రాసెసింగ్ నుండి కొనుగోలు చేసే ప్యాకింగ్ పెట్టెలపై ఆరుశాతం సబ్సిడీని ప్రకటించింది. అయితే ఈ సబ్సిడీ తర్వాత కూడా ఈ ప్యాకింగ్ పెట్టెల ధరల బహిరంగ మార్కెట్ కంటే ఎక్కువగానే ఉన్నాయనే విమర్శలున్నాయి. యాపిల్‌సాగుదారులకు వారి ఉత్పత్తులపై సరైన ధర రావడం లేదు. ప్రతి యేటా వివిధ రకాల యాపిల్ పండ్లకు మంచి ధరతో ప్రారంభమయ్యే ప్రస్తుత సీజన్,ప్రారంభంలోనే ధరలలో మందగమనం కనిపిస్తుందని సాగు దారులు వాపోతున్నారు. ప్రభుత్వ నియంత్రణ విధానాల లోపమే ఈ సమస్యలకు కారణమని సంయుక్త కిసాన్ మంచ్‌ఆరోపిస్తుంది. సేకరణ విధానంలో కనీస మద్దతు ధర లభించడం లేదు. రాష్ట్ర ఏజెన్సీలు జాములు, యాపిల్ జ్యూస్ తయారీ కోసం కిలోకు రూ.10 మాత్రమే చెల్లిస్తూ సి-గ్రేడ్ యాపిళ్లను కొంటున్నారు. అయితే సాగుదారులు కిలో యాపిల్ సాగుకు దాదాపు రూ. 30-32 ఖర్చు చేయాల్సివచ్చింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీల నుండి కొనుగోలు చేసే ఎరువులు, వ్యవసాయ పరికరాల ధరలు బహిరంగ మార్కెట్ కంటే అధికంగా ఉంటున్నాయి. రాష్ట్ర మార్కె టింగ్ ఏజెన్సీలు యాపిల్ సాగుదారుల సంక్షేమానికి పనిచేస్తు న్నాయా లేదా వ్యాపార సంస్థల కోసం పనిచేస్తున్నాయా అని యాపిల్ సాగుదారుల సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. వారి కీలకమైన డిమాండ్లను నెరవేర్చాలని లేకపోతే ప్రభుత్వం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వారు హెచ్చరిస్తున్నారు. సంయుక్త కిసాన్ మోర్చా 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రికి అందచేసింది. చెక్కపెట్టెలు ట్రేలు వంటి ప్యాకేజీ వస్తువులపై జిఎస్టీ రద్దు చేయాలని, మార్కెట్లో ఎ.బి.సి రకాలైన యాపిల్ పండ్లకు మద్దతు ధరను ప్రభుత్వం వెంటనే ప్రకటించా లని వారు కోరుతున్నారు. ఇరాన్‌తోపాటు ఇతర విదేశాల నుంచి దిగుమతి అవుతున్న యాపిళ్లతో స్థానిక సాగుదారుల ప్రయోజ నాలు దెబ్బతింటున్నాయని,యాపిళ్లపై దిగుమతిసుంకం పెంచాలని కూడా వారు డిమాండ్ వినిపిస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఎరువులు కొనుగోళ్లపైరాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలని, ఉద్యాన వన సాగుదారుల సంక్షేమం కోసం ప్రభుత్వం హార్టికల్చర్ బోర్డు ఏర్పాటు చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా కోరుతోంది. వివిధ స్థాయిల్లో యాపిల్ సాగుదారులపై విధిస్తున్న పన్నులు, ఛార్జీలను రద్దు చేయాలని సాగుదారులు కోరుతున్నారు. సాగుదారుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.ఇప్పటివరకూ బిజెపి వెన్నుదన్నుగా ఉన్న యాపిల్ సాగు దారులను సంతృప్తిపరచడం ఆ పార్టీకి ఇప్పుడు చాలాకీలకం. రాష్ట్రంలోని కిన్నార్,సిమ్లా, సిర్‌మౌర్, సోలన్,కుల్లు జిల్లాలతో పాటు చాంబాలోని ప్రాంతాలలో యాపిల్‌సాగుదారుల ప్రభావం అధికంగా ఉంటుంది.దీంతో ఈ నిరసనలు మరింత విస్తరించ కుండా సాగుదారులను సంతృప్తిపరచాల్సిన అవసరం బిజెపి ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే హిమాచల్‌ప్రదేశ్‌లో 1985 తర్వాత ఏ రాజకీయపార్టీ వరుసగా రెండోసారి అధికారం చేపట్ట లేదనే విషయం ఇక్కడ గమనార్హం.ఠాకూర్ ప్రభుత్వం పనితీరుపై కూడుకున్న వ్యతిరేకత, రాష్ట్రంలో ఫ్యాక్షనిజంతోపాటు వివిధ అంశాలలో ఇప్పటికే అసంతృప్తి ఉంది.దీనికి ఇప్పుడు యాపిల్ సాగుదారుల నిరసనలు కూడా తోడయ్యాయి. ప్రతిపక్షకాంగ్రెస్ ఈ అవకాశాలను అందిపుచ్చుకొని లాభపడడానికి సిద్ధంగాఉంది.బిజెపి ప్రభుత్వం ఐదు సంవత్సరాల నుండి యాపిల్ సాగుదారులను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రభుత్వం యాపిల్ సాగుదారులకు సంక్షేమ పథకాలను అందచేయడంలో విఫలమైందని ప్రతిపక్షనేత ముఖేష్ అగ్నిహోత్రి ఇప్పటికే విమర్శిం చారు. గతంలో రాష్ట్రంలో పర్యటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యాపిల్‌సాగుదారులపై ప్రత్యేకదృష్టి కేంద్రీకరిస్తారనిచెప్పినా ఇప్పటివరకూ వారి సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే యాపిల్ సాగుదారుల సమస్యల న్నింటినీ పరిష్కరిస్తామని, యాపిల్ సాగుదారుల, ఉద్యానవన సాగుదారుల సంక్షేమం కోసం అధికారికంగా ఒక బ్లూప్రింట్ ప్రణాళికను ఎన్నికల ముందు విడుదల చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. ఎన్నికలు ముంచుకొస్తున్న ఈ తరుణంలో బిజెపి ఈ సమస్య నుండి గట్టెక్కుతుందా లేదా కాంగ్రెస్ ఈ సమస్యను అందిపుచ్చు కొని అందలమెక్కుతుందా వేచి చూడాలి. ●

# ప్రకృతితోనే మానవుని మనుగడ

పిన్నింటి బాలాజీ రావు

ఈ ప్రకృతిలో ప్రతిజీవి ఇంకో జీవి మీద ఆధారపడి మనుగడ సాగిస్తుంది.ఇదే జీవ వైవిధ్యం. నాగరికత నేర్చిన మానవుడి విచక్షణారాహిత్యం వల్ల ఈ జీవ వైవిధ్యం ప్రమాదాన్ని ఎదుర్కొంటోంది. దీంతో మనుగడ సాగించాల్సిన జీవజాతులు అంతరిస్తున్నాయి. ఇలా ఒకరకమైన జీవులు అంత రిస్తే వాటిమీద ఆధారపడే జీవులూ నశిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అడవుల విధ్వంసం, ప్లాస్టిక్ వినియోగం, రేడియేషన్ పెరిగిపోవటం,రసాయనిక ఎరువుల వినియోగం,సిఎఫ్‌సి లాంటి వాయు ఉద్గారాల విడుదలతో భూతాపం పెరిగి అత్యంత సున్ని తమైన, అరుదైన, అవసరమైన కీటక,వృక్ష, మత్స్య, పక్షిజాతు లు మనుగడ కష్టంగా మారింది. రేడియేషన్ వల్ల గబ్బిలాలు, మూఢనమ్మకాల వల్ల గుడ్లగూబలు, పట్టణీకరణ వల్ల పిచ్చుకలు తగ్గిపోయాయి. పాలపిట్టలు పెద్దగా కన్పించడం లేదు. పెరుగు తున్న కాంతి కాలుష్యంకూడా పక్షులు చనిపోవడానికి కారణమ వుతున్నది. సృష్టిలోని ఏ జాతి మనుగడకైనా జీవ వైవిధ్యం ఎంతో అవసరం. కుందేళ్లు, గేదెలు, జీబ్రాలు వంటివి పచ్చని గడ్డి తింటాయి. ఈ జంతువులను మాంసాహారులైన సింహం, పులి, చిరుతపులులు ఆరగిస్తాయి. గొల్లభామలు గడ్డిని తింటే వాటిని కప్పలు భక్షిస్తాయి. ఈ చక్రంలో ఒక బంధం తెగితే దాని ప్రభావం అనేకరూపాల్లో కనిపిస్తుంది. పాములు నాశన మైతే ఎలుకల సంతతి అనూహ్యంగా పెరిగిపోతుంది. దానితో ఎలుకలు పంటలపై పడితిండి గింజలను తినేస్తాయి. ఎలుకలని పట్టుకోవడానికి బోన్లు పెడితే ఫర్వాలేదు కానీ చంపడానికి విష ప్రయోగాలు చేస్తే వాటితోపాటు అనేక ఇతర జీవులు చనిపోతా యి. మానవుడు తన మనుగడకోసం చుట్టూ ఉన్న పరిసరాలపై ఆధారపడి జీవిస్తాడు. ఆహారం, గాలి, నీరు, రక్షణ, ఆశ్రయం, నిత్యావసర వస్తువులు అన్నీ ప్రకృతి ఉత్పత్తులే. కంటికి కనబ డని ఎన్నో జీవులు సైతం పరోక్షంగా ఎంతో మేలు చేస్తాయి. ఇలా ఒక జీవి మనుగడ మరో జీవి మనుగడకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఉపయోగపడడం వల్లనే సకల జీవులు మాన వాళిలో మనుగడ సాగిస్తున్నాయి. గడచిన వందేళ్లలో ప్రపంచ వ్యాప్తంగా యేటా 20వేల జాతుల చొప్పున అంతరించిపోయా యన్నది పర్యావరణవేత్తల ఆందోళన. 75శాతం మేర జన్యు వైవిధ్య పంటలూ కనుమరుగైపోయాయి. 24శాతం మేర క్షీర దాలు, 12శాతం మేర పక్షుల జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. ఒక పక్షి తెగ అంతరించిపోయినట్టయితే ఒక వృక్ష జాతి అంతరించిపోతోంది. ఆవుపేడ, అడవి ఆకులు దొరకని వ్యవసాయ భూములు విష రసాయనాలతో నిండిపోతున్నాయి. ఈ రసాయన కాలుష్య వైపరీత్యానికి గురై అనేక పక్షిజాతులు, జలచరాలు అంతరించిపోతున్నట్టు దాదాపు ప్రతిరోజు అధ్యయ నాలు ఆవిష్కృతం అవుతుండడం మనం చూస్తున్నాం. ఏటా కీటక జనాభాలో 2.5 శాతం క్షీణత కలుగుతున్నది. ఫలితంగా అనేకచోట్ల పంటలదిగుబడి తగ్గుతున్నదని అధ్యయనాలు తెలియ చేస్తున్నాయి.ప్రపంచంలో 2.3 శాతం భూభాగంలో 12 శాతం జీవ వైవిధ్య జాతులకునిలయంగా ఉన్నభారత్‌లో కూడా ఆందో ళనకర పరిస్థితులు నెలకొన్నాయి.60శాతం ఉభయచరాలు, 47 శాతంసరీసృపాలు ప్రమాదపుటంచుకు చేరుకున్నాయి. ప్రపంచం లోని 12మహా జీవవైవిధ్య ప్రాంతాలలో భారతదేశం ఒకటి. సుమారు45వేల వృక్షజాతులు,దాదాపు 77వేల జంతు జాతులు ఈ దేశంలో ఉన్నాయి. కానీ ఇదంతా గతం.నేడు ఆవిస్తారమైన జీవ సంపదలో 10శాతానికిపైగా ప్రమాదంలో ఉంది.వాటిలో చాలాజాతులు అంతరించిపోయే దశలోఉన్నాయి.గత కొన్ని దశా బ్దాలలో 50శాతానికిపైగా అరణ్యాలు, 70శాతా కిపైగా నీటి వనరులు లుప్తమైపోయాయి.విస్తారంగా ఉన్నపచ్చిక బయళ్లను మన జీవన శైలిలో రూపుమాపేశాం.సముద్రతీరాలకు అతలాకు తలంచేసేశాం.ఇవన్నీ చాలవన్నట్టు అరణ్యాలలోని వన్యప్రాణుల్ని వేటాడి కొందరు అంతమొందిస్తున్నారు. పర్యావరణ సమతుల్య త అంటే ప్రకృతి వనరులనేకాకుండా, అమూల్యమైన జంతుజా లాన్ని కాపాడుకోవడం.జీవ వైవిధ్యం జాతీయసంపదకు సూచిక వంటిది.మానవ వికాసానికి జీవవైవిధ్యం చోదకశక్తిగా పనిచేస్తుం ది. నేడుమానవుడు ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలను తుంగలో తొక్కి జీవవైవిధ్యాన్ని హరించివేస్తున్నాడు. ●

# భద్రతకు భరోసా కల్పించేది పోలీసులే!

పీలి కృష్ణ

భారత అశోక చక్రంలోని నాలుగు సింహాల గురించి వివరిస్తూ ఓ హీరో చెప్పిన డైలాగ్ 'నీతికి, న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపమైన మూడు సింహాలు అయితే ఆ కనిపించని నాలుగో సింహమే ఈ పోలీసు' అన్నట్టుగా నిజ జీవితంలో పోలీసు పాత్రచాలా గొప్పది. మనదేశ ప్రజలను కంటికి రెప్పల చూసుకుంటూ మరోపక్క తీవ్రవాదాన్ని,ఉగ్రవాదాన్నిసంఘ విద్రోహ చర్యలను,మతతత్వ శక్తులను, వైట్‌కాలర్ క్రిమినల్స్‌ని గుర్తించి ఉక్కుపాదంతో అణచివేస్తున్నారు. మహిళల పట్ల అస భ్యంగా ప్రవర్తిస్తున్న కేటుగాళ్లను నియంత్రించి మాదకద్రవ్యాల రవాణా,పంపిణీని అరికట్టివేసి నిరంతరం 24/7 రోజులు పోలీసు వ్యవస్థ నడుస్తుంది.ఈ పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమైందికాదు. అవసరమైతే 24 గంటలపాటు ఉద్యోగం చేస్తున్న ఏకైక వ్యక్తి ఒక్క పోలీసు మాత్రమే. పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేం. ప్రతిఒక్కరు ఏ ఆపదవచ్చినా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వాలకు సైతం ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. అన్ని పరిస్థితుల్లో అన్ని వేళల్లో పోలీసులే ముందుంటారు. సంపన్నుడు మొదలు సామాన్యుడి వరకు ప్రతిఒక్కరూ ప్రతి అవసరానికి సాయం కోరేది పోలీసులనే. దండెత్తి వచ్చేశత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది. సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు వ్యవస్థ మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం కాపలా కాస్తూ శాంతిభద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్లను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. ఎండ, వాన, పగలు,రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగలను కూడా త్యాగం చేసి, ప్రజల కోసం జీవించి, మరణించే పోలీసులకు అందునా ప్రాణాలని పణంగా పెట్టి ప్రజల కోసం పోలీసు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులుబాసిన పోలీసులను స్మరిస్తూ ప్రతి యేడాది అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. 1959 అక్టోబరు 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న 10 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి వీర మరణం పొందారు. వారి స్మృతి చిహ్నంగా జరుపుకుంటున్న ఈ అమరవీరుల సంస్మరణకు నేటితో సరిగ్గా 63 ఏళ్లు. పోలీసుల బాధ్యత మరింత గొప్పగా నిర్వర్తించడానికి ముందుకు రాబోతున్న కొత్త పోలీసులకు విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడం, అమరులైన పోలీసులను స్మరించుకుని వారి కుటుం




నేడు పోలీసు సంస్మరణ దినోత్సవం

బాలకు మేము అండగా ఉన్నాం అని భరోసా, భద్రత కల్పించడం ఈ పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవం ముఖ్యఉద్దేశ్యం. అన్ని జిల్లాల పరేడ్‌గ్రౌండ్‌లో పోలీసులు ఈ అమరవీరుల దినోత్స వం జరుపుతారు. నిద్రాహారాలుమాని డ్యూటీలు చేసే పోలీసు లంటే అటు అధికారులకు, ఇటు సమాజానికి చిన్నచూపే. దీనికి తోడు సమయపాలన లేనివిధులు, పైఅధికారులతో తిట్లు, జనంతో ఛీత్కారాలు ఇలా ఎన్నోసమస్యలను ఎదుర్కొంటున్నారు. అన్ని సమస్యలతో విధులు నిర్వర్తిస్తున్నా ఎవరూ గుర్తించడం లేదని చాలా మంది పోలీసులు వాపోతున్నారు. పోలీ సులకు విశ్రాంతి కావాలనే విషయాన్ని పాలకులు, అధికారులు విస్మరిస్తున్నారు. పోలీసులకు షిఫ్టు డ్యూటీలు అమలు చేయాలంటూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007లో జీవోజారీ చేసింది. కానీ అది రెండు తెలుగు రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలోఉపయోగంలో లేదు అన్నది వాస్తవం.మారిన పరిస్థితులకు అనుగుణంగా ప్రభు త్వం నుండి కొత్త జీవో అమలు చేయాలని పోలీసు అధికారులు, సంఘాలు కోరుకుంటున్నారు. కొన్నిచోట్ల పోలీసులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరం. దురదృష్టకరం. కొంత మంది పోలీసులకు పనిఒత్తిడి కాగా మరికొంతమంది రాజకీయ నాయకుల మధ్య నలిగిపోతున్నారు అనేదివాస్తవం. రాజకీయ నాయకుల మాటలకు తలొగ్గని పోలీసు అధికారులకు బదలీ, బందోబస్తు, కోర్టు కేసులో తిప్పుతూ మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు కూడా చూస్తున్నాం. మరికొందరు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి అన్యాయంగా అమాయకుల మీద అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిరుగుతూ మానసిక ఇబ్బందులకు గురవుతున్న పోలీసులు ఉన్నారు. ట్రాఫిక్ పోలీసుల అనారోగ్యం రోజురోజుకీ మరి దారుణంగా ఉంది. ఎండ, చలి, వానలో తడుస్తూ సమయానికి ఆహారం తీసుకోక వాహనాల శబ్ద, వాయు కాలుష్యంతో శ్వాసకోశ, గుండెజబ్బులతో మంచాన పడు తున్నారు. రాష్ట్రసాయుధ దళాలు పోలీసుల పరిస్థితి అత్యంత దారుణంగాఉంది. కొందరు అధికారుల స్వార్థంకోసం తమ ఇంట్లో పనులు, వాహనాల డ్రైవర్లు తోటలో కూలీలు, వంట సామగ్రి తేవడం,వారి పిల్లలబాగోగులు చూడడానికి కిందిస్థాయిపోలీసులను బలి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు గతంలో ఎక్కువగా ఉన్నప్పటికీ క్రమంగా తగ్గుతుంది. ఇంకాపూర్తిస్థాయిలో తగ్గాల్సి ఉంది. బందోబస్తులో భాగంగా విఐపిల ఇంటి వద్ద టెంట్ల కింద ఉన్నపోలీసులు పరిస్థితిఅత్యంత దారుణంగా ఉంటుంది. ఎన్ని కలు, అధికార కార్యక్రమాలు,ప్రారంభోత్సవాలు,గణేష్ ఉత్సవాలు, రంజాన్, క్రిస్మస్ లాంటి కార్యక్రమాల్లో పోలీసుల పాత్ర మహా అద్భుతం.కానీ వసతులు మాత్రం చాలా దారుణంగా ఉంటాయి. ఏదిఏమైనా పోలీసులు రక్షకభటులు అన్న విషయం మర్చిపోవద్దు. ఈ రోజు ఏ పార్టీ అధికారంలో ఉన్నా ఐదేళ్ల తర్వాత నాయకులు మారుతారు అనే విషయం గ్రహించాలి. పోలీసులు కూడా మన కుటుంబ సభ్యులు అని స్వీకరించి వారికి ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పూర్తి స్వేచ్ఛ ఇస్తేమరింత దృఢంగా, నిజాయితీగా పనిచేసి ప్రజలకు పూర్తి నమ్మకాన్ని విశ్వాసాన్ని అందిస్తారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారులకు 'పోలీసు సంస్మరణ దినోత్సవం' సందర్భంగా ఇవే ఘననివాళులు. ●

# క్రీడలపై దృష్టిసారించాలి



గుంటూరు రూరల్, అక్టోబరు 20, ప్రభాతవార్తః విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడలపై దృష్టిసారించాలని జిల్లా గ్రంథాలయసంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్ కోరారు. గుంటూరు నగర శివారు గోరంట్లలోని నెక్ ్ట జనరేషన్ స్కూల్లో గురువారం 7వ గుంటూరు జిల్లా సబ్ జూనియర్ రబీ ఛాంపియన్-2020 పోటీలు ప్రారంభమైనాయి. కార్యక్రమానికిదేవానంద్ ముఖ్యఅతిధిగా విచ్చేశారు. కార్యక్రమంలో సూ ్కల్ డైరెక్టర్ శ్రీకాంత్, గేరా ప్రకాష్, బండారు శ్రీనివాసరావు, చిల్లర కిషోర్, కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి బొకే అందజేస్తున్న మంత్రి జోగిరమేష్ తదితరులు







అవనిగడ్డ ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన రైతుల క్లియరెన్స్ పత్రాల అందజేత కార్యక్రమంలో భాగంగా వేదికపై రైతులతో కలిసి సిఎంజగన్ మోహన్‌రెడ్డి గ్రూప్ ఫొటో (ఎడమ)
వివిధ స్టాల్స్‌ను సందర్శించి విద్యార్థులతో మాట్లాడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి (ఎగువ)

పూర్తివివరాలు మెయిన్‌లో

## నవంబర్ 1నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల తయారీ

# నిషేధం

**స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్**

గుంటూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి: పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రంలో నవంబర్ 1నుంచి ప్లాస్టిక్, ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధంపై ప్రజలకు విస్తృతస్థాయి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ సైన్స్ అండ్ టెక్నాలజీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిషేధంపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్లాస్టిక్ ఫ్లెక్సీలను ప్రింట్ చేసే వ్యాపారస్తులతో పరిశ్రమల శాఖ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్తంగా ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధంపై అవగాహన కల్పించి, వారిని ప్రత్యామ్నాయయంగా క్లాత్ బ్యానర్లు తయారీకి మార్పు చెందేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు.. ఇందుకు సంబంధించి బ్యాంకుల ద్వారా





వారికి అవసరమైన రుణాలు అందించేందుకు బ్యాంకర్లతో చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు.. ఈసందర్భంగా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్‌ఎం. వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లప నిషేధంపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , పరిశ్రమల శాఖ, పంచాయతీ, మునిసిపల్ అధికారులతోఇప్పటికే సమావేశాలు నిర్వహించటం జరిగిందన్నారు.. పట్టణాలు, గ్రామాల్లోనూ ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం జిల్లా స్థాయి అధికారి నుంచి సచివాలయ ఉద్యోగి వరకు ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం పటిష్టంగా అమలు చేసేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతోందని తెలిపారు. నిషేధం అమలుకు మరింత సమయం కావాలని కొందరు కోరటం జరుగుతోందన్నారు. ఇక్కడ ప్లాస్టిక్ ఫ్లెక్సీలు తయారుచేసి తెలంగాణ రాష్ట్రంలోని ప్రాంతాలకు రవాణా చేయటానికి అనుమతి కోరుతున్నట్టు జిల్లా కలెక్టర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా నవంబర్ 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల నిఫేధం అమలు చేస్తున్నందున రాష్ట్రంలో ప్లాస్టిక్ ఫెక్సీల తయారీ,రవాణా వంటిని చేపట్టటం నిషేధమని స్పెషల్ చీఫ్ సెక్రటరీ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుధాకర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అసిస్టెంట్ ఇంజనీర్ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధిపత్యపోరు కోసమే రమేష్ హత్య: ఈస్ట్ డీఎస్పీ

గుంటూరు క్రైం, అక్టోబరు 20, ప్రభాతవార్తః ఆదిపత్యపోరు కోసమే దుడ్డి రమేష్ హత్యకు కారణమని ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య తెలిపారు. ఈనెల 18న గుంటూరు లాలాపేట స్టేషన్ పరిధి ఏటుకూరు రోడ్డులోని ఒక కిరాణా దుకాణంలో రమేష్ అనే యువకున్ని కొందరు కత్తులతో దాడిచేసి హత మార్చారు. కేసుకు సంబంధించి సంపత్‌నగర్‌కు చెందిన గజవల్లి భార్గవ్‌కృష్ణ, నల్లచెరువు19వ లైనుకు చెందిన షేక్ సులేమాన్ అలియాస్ మున్నా, సంగడిగుంటకు చెందిన షేక్ రబ్బాని, నల్లచెరువు 10వ లైనకు చెందిన షేక్ అరిఫ్, నల్లచెరువు 20వ లైనుకు చెందిన షేక్ బాష అనే ఐదుగురు యువకులను గురువారం లాలాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను ఈస్ట్ డీఎస్పీ సీతారామయ్య గురువారం స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన మాటల్లోనే... లాలాపేట స్టేషన్ పరిధిలో 2017లో జరిగిన ఒక హత్య కేసులో మృతుడు రమేష్ ముద్దాయిగా ఉన్నాడు. అలాగే 2015లో జరిగి ఒక హత్య కేసులో భార్గవ్‌కృష్ణ ముద్దాయి. వీరు ఇరువురూ మొదట సన్నిహితంగా ఉండేవాళ్లు. అనంతరం మనస్పర్థల వల్ల విడిపోయి ఒకరినొకరు చంపుకొనే విధంగా కక్ష్యలు పెంచుకున్నారు. ఎలాగైనా రమేష్‌ను అంతమొందించాలని



భార్గవ్‌కృష్ణ మిత్రులతో పన్నాగం పన్నాడు. ఇంట్లో ఉన్న అతనికి పథకం ప్రకారం రబ్బాని అనే అతని చేత బయటకు రమ్మని ఫోన్ చేయించారు. అనంతరం రమేష్ ఏటుకూరు కూరు రోడ్డులోని వెరైటీ టీ స్టాల్ వద్దకు వచ్చాడు. అదే సమయంలో అక్కడ అదునుకోసం వేచిఉన ్న భార్గవ్‌కృష్ణ, మున్నాలు వేట కొడవళ్లతో అతనిపై దాడి చేశారు. అతను ప్రాణాలు కాపాడుకోవడం కోసం పరుగెత్తుకొంటూ సమీపంలోని కిరాణా దుకాణంలోకి వెళ్లగా అతన్ని వెంబడించి కత్తులతో దారుణంగా హతమర్చారు. అనంతరం అక్కడ ద్విచక్రవాహనాలతో వేచి ఉన్న షేక్ అరిఫ్, షేక్ భాషలతో కలసి పరారైనారు. అరెస్ట్ అనంతరం వారి నుంచి రెండు వేట కొడవళ్ళు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ వివరించారు. మృతుని భార్య మాత్రం పేరా రామకృష్ణ, కె.ప్రతాప్, చకోడి సతీష్‌ల మనుషుల ద్వారా హత్య చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొందని, దానిపై విచారిస్తున్నట్లు ఆయన సూచించారు. సమావేశంలో సీఐ ప్రభాకర్, ఎస్సై ్సలు కె.నాగేంద్రరావు, ఆర్ఎం విజయ్‌కుమార్, కానిస్టేబుళ్లు కె.సుబ్బారావు, షేక్ నాగూర్‌వలి, ఎన్.రవి, పి.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాయజ్ఞంలా భూముల రీసర్వే



గుంటూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేసన్, ల్యాండ్ రికార్డుల నిర్వహణలో దేశానికే మార్గదర్శకంగా ఉండేలా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా సమగ్ర భూసర్వే వంటి మహాయజ్ఞంకు శ్రీకారం చుట్టామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం

**రైతుల మనసు తెలిసిన ప్రభుత్వ మిది రైతుల క్లియరెన్స్ పత్రాల అందజేత కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి**

కృష్ణాజిల్లా అవనిగడ్డలో 22(ఎ)1 కింద ఉన్న నిషేధిక భూముల జాబితా నుంచి డి నోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను రైతులకు అందించే కార్యక్రమంలో సిఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షణలో కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితో కలిసి తిలకించారు.. ఈ సందర్భంగా అవనిగడ్డలో జరిగిన సభలో సిఎం ప్రసంగిస్తూ., భూము సమగ్ర రీసర్వేలో భాగంగా షరతులు గల పట్టా పేరుతో నిషేధిత జాబితాలో అంటే 22 (ఎ)1లో ఉన్న ఈ భూముల సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు క్లియరెన్స్ పత్రాలను ఉన్న సమస్యలు పరిష్కరించి అందరికీ భూహక్కు పత్రాలు ఇచ్చే కార్యక్రమం మొదలుపెట్టామన్నారు. ఇవన్నీ పూర్తిచేసి అక్కడే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో కూడ మన గ్రామంలో ఉండేటట్టుగా



కృష్ణాజిల్లా అవనిగడ్డలో జరిగిన కార్యక్రమంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ హాలు నుంచి తిలకించిన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి

జారీ చేస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 355 గ్రామాల్లో 22(ఎ) నిషేధిత జాబితాలో ఉన్న 18, 880 సర్వే నంబర్లకు సంబంధించి మొత్తం 35,669 ఎకరాల భూముల సమస్యను పరిష్కరించి , ఆయా భూముల్లో సాగుచేసుకుంటున్న మొత్తం 22,042 మంది రైతులకు, వారి భూమి మీద వారికి హక్కు కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.. రాష్ట్రంలో 17వేల పై చిలుకు గ్రామాలకు గాను, నవంబర్ నెలలో 1500 గ్రామాల్లో సర్వే పూర్తిచేసి హద్దులు రీమార్క్ చేసి, అక్కడ అడుగులు వేస్తున్నామన్నారు. నవంబర్ మాసం నుంచి ఏకంగా 1500 గ్రామాల్లో మొదలుపెట్టే ఈ కార్యక్రమం ప్రతినెలా కొన్ని వందల గ్రామాలను యాడ్‌చేసుకుంటూ వెళ్తా.. వచ్చే ఏడాది 2023 చివరి నాటికి మొత్తం 17 వేల పైచిలుకు గ్రామాల్లో పూర్తి చేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యక్ష ప్రసారం వీక్షణలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, సర్వే ఏడీ రూప్లా నాయక్, కలెక్టరేట్ ఇ-సెక్షన్ సూపరింటెండెంట్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ ఫెసిలిటీ భవనాలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలి

**- సమీక్షా సమావేశంలో ఎపి డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి అహ్మద్‌బాబు**

గుంటూరు, అక్టోబర్ 20, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాల్లో మొదటి, రెండో ఫేజ్‌లో నిర్మించిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్ల భవనాలకు పెండింగ్ లేకుండా బిల్లులు చెల్లించేందుకు అవసరమైన చర్యలు





తీసుకోవాలని ఎపి డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండి అహ్మద్‌బాబు జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి మల్టీ పర్పస్ ఫెసిలిటీసెంటర్స్, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్, ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ నిర్మాణాల పురోగతి, జగనన్న పాలవెల్లువపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈసందర్భంగా అహ్మద్ బాబు మాట్లాడుతూ, జిల్లాల్లో 3వ ఫేజ్‌లో మంజూరుచేసిన ఎంపిఎఫ్‌సి గోదాములకు అవసరమైన స్థలాల సేకరణపూర్తిచేసి నిర్మాణాలు ప్రారంభించేందుక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్న పాలవెల్లువకు సంబంధించి గ్రామాల్లో మంజూరు చేసిన బిఎంసి యూనిట్, ఎఎంసి యూనిట్ల భవనాల నిర్మాణం పూర్తిచేసి , అద్దె భవనాల్లో కొనసాగుతున్న వాటిని సొంతం భవనాల్లోకి మార్పుచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాలసేకరణకు సంబంధించి గ్రామాల్లో డ్వాక్రా సంఘ సభ్యులతో పాల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసి సమావేశ మందిరం నుంచి సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, వ్యవసాయశాఖ జెడిఎ వెంకటేశ్వర్లు, డిసిసిబి బ్యాంకు సిఇఒ కృష్ణవేణి పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో రికార్డుల తనిఖీ



గుంటూరు విద్య, అక్టోబర్ 20, ప్రభాతవార్త : ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎస్‌కె ఎండి ఖాశీం గుంటూరు నగరంలోని సంగడిగుంట నందుగల మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. పాఠశాలలో తప్పనిసరిగా ఉర్దూమాధ్యమంలో పాఠ్యాంశాలను బోధించాలని, ప్రతి విద్యార్థి వద్ద ఉర్దూ పాఠ్యపుస్తకాలు కలిగి ఉండాలని సూచించారు. జిల్లాలోని ఉరూ ్ధ మాధ్యమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠ్యపుస్తకాల విషయంలో ఏవైనా సమస్యలుంటే వెంటనే ఉర్దూ డిఐ దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ప్రధానోపాధ్యాయులు హుస్సేన్‌కు పాఠశాల అభివృద్ధి గురించి పలు సూచనలు చేశారు.

## రాష్ట్ర పోటీలకు జిల్లా అథ్లెటిక్ జట్టు పయనం

గుంటూరు స్పోర్ట్ ్స, అక్టోబర్ 20, ప్రభాతవార్త : 93మంది క్రీడాకారులు, 4గురు కోచ్‌లు, మేనేజర్లు మొత్తం 97మందితో కూడిన అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా అథ్లెటిక్ జట్టు ఈనెల 21 నుంచి 23వ తేది వరకు ఏలూరులో జరిగే ఏపి స్టేట్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్నారని జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు 21వ తేది ఉదయం 8గంటలకు గుంటూరు నుంచి సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో ఏలూరుకు బయల్దేరుతున్నట్లు తెలిపారు. ఈ జట్టుకు కోచ్‌లు కె.రవికుమార్, జిజి కిషోర్ లు, మేనేజర్లుగా నాని, సిహెచ్‌వి రాజులు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

vaartha.com

## సముద్రంలో నలుగురు ఇంజనీరింగ్ విద్యార్థుల గల్లంతు

**- ఒకరు మృతి, మిగిలిన వారి కోసం గాలింపు**

విహార యాత్రకు గానూ బాపట్లజిల్లా రామాపురం సముద్రంలోకి దిగిన ఇంజనీరింగ్ విద్యార్థులు నలుగురు గల్లంతయ్యారు . వారిలో ఒకరు మృతి చెందగా, మరొక ముగ్గురి ఆచూకీ కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు

పూర్తివివరాలు మెయిన్‌లో




## బాపట్ల జిల్లా నూతన వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎ.విజయమ్మ

**బాపట్లరూరల్, అక్టోబర్20,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా నూతన వైద్యాధికారిగా డాక్టర్ ఎ.విజయమ్మ బాధ్యతలు చెపట్టారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ విజయకృష్ణన్ ను అమె మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.జిల్లాలో ప్రభుత్వ వైద్యశాలల్లో మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా కృషి చేస్తానన్నారు.అన్నిప్రభుత్వ వైద్యశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పనిచేస్తానన్నారు.

## బాపట్ల జిల్లా నూతన రెవిన్యూ అధికారిగా కె.లక్ష్మిశివజ్యోతి

**బాపట్ల, అక్టోబర్20,ప్రభాతవార్త:**
బాపట్ల జిల్లా నూతన రెవిన్యూ అధికారిగా కె.లక్ష్మిశివజ్యోతి బాధ్యతలు చెపట్టారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ను గురువారం అమె మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.శివజ్యోతి గతంలో మార్కాపురం రెవిన్యూ డివిజనల్ అధికారిగా విదులు నిర్వహించి బదీలిపై బాపట్ల జిల్లా రెవిన్యూ అధికారిగా బాద్యతలు చెపట్టారు.

## పిడిత ప్రజల పక్షాణ నిలబడిని మానవతావాది అనిశెట్టి

**బాపట్లరూరల్,,అక్టోబర్20,ప్రభాతవార్త:**
పిడిత ప్రజల పక్షాణ నిలబడిని మానవతావాది అనిశెట్టి సుబ్బారావు అని ఫోరం కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు.సుబ్బారావు శతజయంతి ఉత్స వాలసందర్భంగా గురువారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆయన చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా



ఆయన మట్లాడుతూ ఆధునిక ఆంధ్ర సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన అభ్యుదయ కవి అనిశెట్టి అని అన్నారు.ఆయన సామ్యవాద దోరణిలో సమాజ స్ధాపన లక్ష ్యంగా అనేక రచనలు చేశారన్నారు.ఆయన తన బహుముఖ ప్రజ ్ఞతో అన్ని సాహిత్య ప్రక్రియలను సృష్టించారన్నారు.అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం స్ధాపకుడిగా వాసి కెక్కారన్నారు. అద్భుతమైన సిని సాహిత్యాన్ని కూడా సృష్టించారన్నారు.క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొని జైలు శిక్ష అనుభవించారన్నారు.తన త్యాగాలను అమ్మకోనని స ్ఫంష్టం చేసి సయర యోదుల ఫించన్కూడా దరఖాస్తు చేయని గొప్ప దేశ భక్తుడన్నారు.ఆయన సహృదయత శాంతి కాముకుత ,అభు ్యదయ శీలత అనన్య సామాన్యమైనవన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట కళాశాల విశ్రాంత తెలుగు శాఖాధిపతి పివి సుబ్బారావు,కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సి పల్ రమణరావు,తదితరులుపాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలి

**కొల్లిపర,అక్టోబరు 20 ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తే ఎటువంటి చీడ,పీడలు ఆశించవని కావున రైతులు ప్రకృతి వ్యవసాయంపై మక్కువ పెంచుకోవాలని ప్రకృతి



వరిసాగును పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి

వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ రాజకుమారి పేర్కొన్నారు.గురువారం మండల పరిధిలోని దావులూరులో గొట్టుముక్కల శ్రీధర్ తన 25 ఎకరాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా వరిసాగు చేయటంతో ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చున్నారు.కార్యక్రమంలో రైతులు,వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు తమ గ్రూపులను అభివృద్ధి చేసుకోవాలి

**కొల్లిపర,అక్టోబరు 20 ప్రభాతవార్త:** డ్వాక్రా బమహిళలు పంచ సూత్రాలు తప్పనిసరిగా పాటించి తమ గ్రూపులను అభివృద్ధి చేసుకోవాలని డీఆర్డీఏ డీపీఎం రాంబాబు పేర్కొన్నారు.గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో యూనిమేటర్లతో డీఆర్డీఏ అధికారులు సమీక్షా సమావేశం



నిర్వహించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు పొదుపు ఎక్కువుగా చేసుకుంటే ఎక్కువ రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు.స్త్రీనిధి ద్వారా రుణాలు తీసుకుని ఆర్ధికంగా అభివృద్ధి చెందాలన్నారు.డ్వాక్రా గ్రూపు సభ్యులు స్త్రీనిధిలో కూడా పొదుపు చేసుకోచ్చున్నారు.సమావేశంలో ఏజీఎం చెన్నకేశవులు,ఎస్ఎన్ మేనేజర్ సాయిబాబు,ఏపీఎం ప్రియదర్శిని,మండల సమాఖ్య అద్యక్షురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త

• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## పోన్నాల కాలువ పై నూతన వంతెన

**-రూ.3కోట్లతో వంతెన రహదారి -కోనా రఘుపతి చోరవతో మంజూరు**

**కర్లపాలెం,అక్టోబర్20,ప్రభాతవార్త:** ఎంతో కాలంగా పరిష్కారం లభించకుండా ఉన్న తీర గ్రామాల ప్రధాన సమస్యల అయిన పొన్నాల కాలువ పై వంతేననిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లబించింది,ఆంధ్ర రాష్ట్రమాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి ప్రత్యేక చోవరవతో అతిత్వరగా పూర్తయ్యే విధంగా పక్కా ప్రణాళిక రచించారు.ఈ క్రమంలో భాగంగా నర్రావారిపాలెం,తుమ్మలపల్లి గ్రామాల



నూతన వంతెనకు రూ.3కోట్లు మంజూరైన పొన్నాల కాలువ

మద్య నిత్యం వంతెన పై నుంచిప్రవహించే పొన్నాల కాలువ పై నూతన వంతెన నిర్మాణంతో పాటుకట్టావాద నుంచి పెద్ద గొల్లపాలెంలోని పేరలిరోడ్డు వరకు నూతన తారురోడ్డు నిర్మించే విధంగా ఆర్అండ్బి శాఖాద్వారాతక్షణం మంజూరు చేయించారు.వాస్తవానికి పొన్నాల కాలువ వంతేక శిధిలావస్థలో ఉంచి అని గ్రహించ 2019లోనే నూతన వంతెన మంజూరు చేయించారు. తీర ప్రాంతాల ప్రజలరాకపోకలకు ఇబ్బంది జరుగుతుందని పోలాల్లో మురుగునీరు పారుదల లేక రైతులు ఇబ్బ ందులు పడుతున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ఉన్నతాధికారులతో మాట్లాడినూతన వంతెన మంజూరు చేయించారు.అయితే వెంటనే కోవిడ్ రావడంతో పనులు చేపట్టలేకపోయారు. ఇప్పుడు దానిపై రైతులు పడుతున్న ఇబ్బందులుగమనించి మరల ఉన్నతాదికారులతో మాట్లాడి పొన్నాల కాల్వ మీద వంతెనతోపాటుఎప్పుడో వేసిన ఇరుకుగా ఉన్న రహదారిని వెడల్పు చేసి నూతనంగా రహదారి కలిపి ఆర్అండ్బి ద్వారా మూడు కోట్లు మంజూరు చేయించారు.దీంతో సముద్రతీర గ్రామాలలో ప్రజలు ప్రధాన సమస్య తీరబోతుంది.అడిగింది వంతెన అయితే వంతెనతోపటు నూతన రహదారినిక కూడా మంజూరు చేయంచారు.కోనారఘుపతి దీంతో త్వరలోనే ఆర్అండ్బి శాఖ పనులు ప్రారంబించబోతున్నారు.

## అర్టీసీ అద్దె బస్సుడ్రైవర్ల సమస్యలు పరిశీలించాలి

**రేపల్లె,,అక్టోబర్20,ప్రభాతవార్త:**
ఆర్టీసి హైర్(అద్దె) బస్ డ్రైవర్ల సమస్యలుపరిష్కరించాలి,డిపో పరిదిలో డ్యూటీలు అపివేస్తూ వేధింపులకు గురి చేయడం మానుకోవాలని సిఐటియూబాపట్ల జిల్లా అద్యక్షులు రేపల్లె డిఫో హైర్బస్ డ్రైవర్ ్స యూనియన్ గౌరవఅధ్యక్షులు సిహెచ్ మణిపాల్ డిమాండ్ చేశారు.గురువారం స్ధానిక సిఐటియూ కార్యాలయంలో మదర్థెరిస్సా హైర్బస్డ్రైవర్స్ యూనియన్ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్నసిఐటియూ జిల్లా అధ్యక్షులు మణిపాల్

యూనియన్అద్యక్షులు జీవి వెంకటేశ్వరరావు అద్యక్షతన సమావేశంలో సిహెచ్ మణపాల్ మాట్లాడుతూ రేపల్లెడిపో పరిదిలో డిపో పరిదిలో డిపో బస్లకు డ్యూటీలకు వెలుతున్న హైర్డ్రైవర్ని వివిధ కారణాలతో డ్యూటీలు అపివేస్తూ అధికారులు వేధింపులకు గురి చేయడం మానుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్త ంగా అన్ని డిపోలో హైర్బస్ డ్రైవర్లని ప్రభుత్వం బస్లకు అన్కాల్పేరుతో ప్రభుత్వ ఆర్టిసి బస్లకు డ్యూటీలకి పంపిస్తూ ఏ రోజు వేతనం ఆరోజు చెల్లిస్తున్నారనానద్రు. కాని డ్రైవర్లకు ఎటువంటి ఉద్యోగ భద్రత కల్పించటం లేదన్నారు. కార్మికులకి ఉన్న హక్కులు ఏమి అమలు చేయకుండా మెసం చేస్తున్నారన్నారు. ఒకపక్క కార్మికులకు అనుకూలంగా ఉన్న చట్టాలు అమలు చేయకపోగా మరో పక్క డ్రైవర్ డిజిల్ అదా చేయాని డిజిల్ పొదుపులో మెరుగైన పాయిట్స్ లేకపోతే అక్రమంగా డ్యూటీలు అపివేస్తూ ఉపాది పొందుతున్న డ్యూటీలు ఇవ్వకుండా పొట్టగొడుతున్నారన్నారు.రోడ్డు బాగోక బస్ టైయిర్లకి ఇబ్బ ంది వచ్చినా డ్రైవర్లని బాద్యులు చేస్తూ డ్యూటీలు అపివేస్తున్నారన్నారు.రోజువారి వేతనంతో డ్యూటీలకు ఎబస్ ఇస్తే అ బస్ మేద డ్యూటీలు కి వెల్లే డ్రైవర్ని బస్లు రిపేర్లకు బాధ్యలుగా చేయరాదన్నారు.అర్హులైన బస్ డ్రైవర్లందరికి బస్పాస్లు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో రెపల్లే డొపో మదర్దెరిస్సా హైర్బస్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జివి వెంకటేశ్వరరావు,కార్యదర్శి పి.బాను,ట్రెజరరల్ జి.రవి ఉపాధ్యక్షులు ఎల్ వెంకట్,డి శ్రీనివాసరావు,ఎన్.రాజు,తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే గోపిరెడ్డి

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని పలు పంట పొలాలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి గురువారం పరిశీలించారు. మండలంలోని పమిడిమర్రు గ్రామంలో వ్యవసాయశాఖ అధికారులతో కలిసి ఆయన పంట పొలాలను చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతుకు అండగా ఉంటామన్నారు. ఇటీవల కురిసిన భారీ



పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

వర్షాలకు పంట నష్టం పోయిన రైతులు భయపడవద్దన్నారు. ప్రభుత్వం పూర్తిగా రైతులకు అండగా ఉంటుందన్నారు. గత టిడిపి హయాంలో పంట నష్టపరిహారం అందించలేదన్నారు. గత మూడు సంవత్స రాల నుండి వైకాపా ప్రభుత్వం క్రమం తప్పకుండా రైతులకు చెల్లించాల్సి న అన్ని రకాల సబ్సి డీలు, వ్యవసాయ పరికాలు, ఇతర చేయూత కార్యక్రమాలను అందిస్తుందని, సిఎం జగన్ పాలన రైతులకు స్వర్ణయుగం అన్నారు. చంద్రబాబు పరిపాలనలో రైతులకు ఒరిగింది ఏమి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, జెడ్పీటీసీ చిట్టిబాబు, వైకాపా నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా, సూపర్, నల్లబెల్లం స్వాధీనం

**నిజాంపట్నం, అక్టోబరు 20, ప్రభాతవార్తః**
నాటుసారా, నాటుసారా తయారీ కోసం ఉపయోగించే నల్లబెల్లం, సూపర్లను స్వాధీనం చేసుకుని నిందితునిపై కేసు నమోదు చేశామని ఎస్ఇబి నగరం సిఐ దేవర శ్రీనివాస్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలోని దిండి శివారు జంపానివారిపాలెంలో దాడులు నిర్వహించామనా ్నరు. ఎం లక్ష్మీనారాయణ నుంచి 2 లీటర్ల నాటుసారా, నాటుసారా తయారీ కోసం ఉపయోగించే నల్లబెల్లం 85 కిలోలు, సూపర్ 35 కిలోలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేశామన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

**నిజాంపట్నం, అక్టోబరు 20, ప్రభాతవార్తః**
మండలంలోని కూచినపూడి వైన్ షాపులో సూపర్వైజర్గా పనిచేస్తున్న వ్యక్తే అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తుండగా పట్టుకునా ్నమని అడవులదీవి ఎస్ఐ ఎస్ రమేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొల్లిపర మండలం మున్నంగికి చెందిన మొగిలి గోపయ్య కూచినపూడి వైన్ షాపులో సూపర్వైజర్గా పనిచేస్తున్నాడని తెలిపారు. గురువారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో 44 మద్యం సీసాలను తరలిస్తుండగా బొర్రావారిపాలెం గ్రామం బయట మద్యవర్తుల సమక్షంలో పట్టుకున్నామని ఆయన తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పిడి యాక్ట్ ప్రయోగిస్తామన్నారు.



## అక్రమ మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవు

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో స్టేషన్....హెచ్చరించారు. మండల పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు నిర్వహిస్తున్న తాడిశెట్టి వెంకటనరసయ్యను అరెస్టు చేసినట్లు చెప్పారు. అతని వద్ద 30మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొన్నట్లు చెప్పారు. ఎవరైనా అక్రమంగా మద్యం, ఇసుక, పాన్పరాగ్లు, ప్రభుత్వం నిషేదించిన వాటిని రవాణా చేసినా, విక్రయించిన కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.



## అమెరికన్ హాస్పటల్ ఏర్పాటు ఈ ప్రాంతవాసులకు వరం

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించేందుకు ఇవాంజిలిన్ బూత్ హాస్పటల్(అమెరికన్ హాస్పటల్) ఏర్పాటు చేయడం ఈ ప్రాంతవాసులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక బాపట్ల రోడ్డులో నూతనంగా నిర్మాణం చేసిన ఇవాంజిలిన్ బూత్ హాస్పటల్(అమెరికన్ హాస్పటల్)ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రాష్ట్రంలో వైద్యం, విద్య, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు.





ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యకు జ్ఞాపికను అందజేస్తున్న ఇవాంజిలిన్ బూత్ వైద్యశాల నిర్వాహకులు

మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వ వైద్యశాలల్లో అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత వాసులకు గ్రామంలోనే వైద్యం అందించేందుకు ప్రతి రెండువేల జనాభా ఉన్న గ్రామాల్లో వెల్నెస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంతోపాటు ఇలాంటి సంస్థలు కూడా ముందుకు వచ్చి అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతవాసులకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు ఈ వైద్యశాల ముందుకు రావడం శుభపరిణామమన్నారు. సాల్వేషన్ ఆర్మీ చీఫ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ కమిషనర్ సురేష్ పవర్ అండ్ మార్దా పవర్ మాట్లాడుతూ సాల్వేషన్ ఆర్మీ ఆధ్వర్యంలో ప్రపంచస్థాయిలో వైద్యశాలలను నిర్వహిస్తూ ఎంతో మంది పేదలకు అతి తక్కువ ధరకు వైద్యసేవలను అందిస్తున్నామన్నారు. పొన్నూరు ప్రాంత వాసులకు కూడా అతి తక్కువ ఫీజుతో మెరుగైన నాణ్యమైన వసతులతో కూడిన వైద్యం అందించడమే లక్ష్యంగా ఈ వైద్యశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్యశాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాల్వేషన్ ఆర్మీ లండన్ ప్రాపర్టీ కన్సల్టెంట్ సువర్ట హంటర్, కల్నల్ యాకూబ్ మషి, సుమిత్రా మషి, చీఫ్ సెక్రటరీ యల్టి కల్నల్ స్టాలిన్, యల్టి కల్నల్ కెజియల్ స్టాలిన్, కల్నల్ బి.జోసఫ్, కల్నల్ అబ్రహం లింకన్, కల్నల్ బిపి ప్రకాష్రావ్, అడ్మినిస్ట్రేటర్ కెప్టెన్ కనకరత్నం, కరస్పాండెంట్ కెప్టెన్ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడి పనిచేసిన వారిక ఎప్పడూ గుర్తింపు ఉంటుంది

**బావట్ల,అక్టోబర్20,ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలో రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయానికిప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేయాలని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వేగేశన నరేంద్రవర ్మ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.అదే విధంగా పార్టీ కార్యవర్గ సభ ్యలుగా నూతనంగా ఎన్నికైన వారికి పార్టీ కండువాలతో

**-పార్టీ గెలుపు కు ప్రతి కార్యకర్త సైనికుల వలే పనిచేయాలి**
**టిడిపి గెలుపు కార్యకర్తల వలనే సాధ్యం**
**-భవిష్యత్ కార్యచరణపై పార్టీశ్రేణులతో దిశా నిర్ధేశం**

స్వాగతం పలికారు.తొలుత పట్టణంలోని చీల్రోడ్డు నుంచి ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏరా ్పటు చేసిన పార్టీ విశృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు అందరూ సమిష్టిగా పనిచేసి బాపట్లలో టిడిపి జెండానే ఏగురు వేయాలన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి పాలనలో అరాచక పాలన సాగుతుందన్నారు. టిడిపి నాయకులపై కక్ష పూరితంగా వైసిపి ప్రభుత ్వం వ్యవహరిస్తుందన్నారు.తాను ఇటివలన కాలంలో పార్టీ జాతీయ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడతో కలిసి నియోజకవర్గ పార్టీ వ్యవహారాలను గురించి వివరించామన్నారు.పార్టీకి ప్రతి కార్యకర్త మూల స్థంబం వంటివాడని ఆయన తెలియజేసారన్నారు.పార్టీలో కష్టపడి పనిచేసిన వారిక ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటదన్నారు. పార్టీజెండా మెసిన చెయ్యి గొప్పదన్నారు.బాపట్ల నియోజకవర్గంలో ఇప్పటికి నాల్గుసార్లు పార్టీ ఓటమి పాలైందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో పారీ గెలిచెందుకు ప్రతి ఒక్కరూకృషి చేయాలన్నారు.రాగద్వేషాలకు తావు లేకుండా పార్టీని గెలిపించుకోని రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడుని రా ష్ట్ర ముఖ్యమంత్రిగా గెలిపించుకోవల్సి న అవసరం మనందరిపై ఉందన్నారు.సభ్యత్వ నమోదు వేగవంతం చేసి ప్రతి ఇంట్లో ఒక కార్యకర్త ఉండే విదంగా పనిచేయాలన్నారు. పార్టీ ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకక్త పనిచేయాలన్నారు. అనంతరం నూతనంగా ఎంపికైన కార్యవర్గ సభ్యులను పార్టీ కండువా కప్పి స్వాగతిం చారు.పార్ ్ట పట్టణ అద్యక్షుడిగా పనిచేస్తున్న వడ్లమూడి వెంకటేశ్వరరావు తన వ్యక్తి గత కారణాల వలన పదవి నుంచి తప్పుకున్నార న్నారన్నారు. కార ్యకర్తగా పార్టీకి సేవలందిస్తా నని ఆయన తెలియజేయటం జరిగిందన్నారు. అనంతరం నూతన పార్టీ కార్యవర్గ సభ్యులను ప్రకటించారు.బాపట్లపట్టణ అద ్యక్షులుగా గొలపల శ్రీనివాసరావు,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా ఉమ్మారెడ్డి వేంకటేష్,నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలిగా చెన్నుపాటి హైమావతి,పట్టణ తెలుగు యువత అద్యక్షులగా దారా అశోక్కు బాద్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు సలగల రాజశేఖర్బాబు,తాతా జయ ప్రకాష్నారాయణ,మానం విజేత,దయాబాబు,పల్లం సరోజిని ,కావూరి శ్రీనివాసరెడ్డి, ముక్కామల శివ,మందపాటి అంద్రేయ, పమిడి బాస్కరరావు,షాఖా అబ్రార్,,పార్లమెంట్ స్దాయి,నియోజవర్గ స్థాయి నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన కార్యవర్గసభ్యులను పార్టీ జెండాలతో అహ్వానిస్తున్న నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

# పల్లెల కామగ్ర అభివృద్ధే లక్ష్యం

**- సచివాలయానికి రూ.20 లక్షల నిధులు**

**రాజుపాలెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ఇనిమెట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మూడేళ్ళలో కలిగిన మేలును ఇంటింటా ప్రజలకు వివరిస్తున్న రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు. ప్రభుత్వం ప్రతి సచివాలయ పరిధిలో మెరుగైన వనరుల వసతుల కల్పనకు రూ.20 లక్షల నిధులతో సమగ్ర అభివృద్ధి చేయనున్నామని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం రాజుపాలెం మండల పరిధిలోని ఇనిమెట్ల గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా గడపగడపకు మంత్రి అంబటి రాంబాబు 353 నివాసాలకు వెళ్ళి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సంక్షేమ లబ్దిని, అభివృద్ధిని తెలుసుకుంటూ పండుగ వాతావరణంలో గ్రామంలో పర్యటించారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మళ్ళీ మీ ఆశీర్వాదం తీసుకోవడానికి మీ దగ్గరకు వచ్చామన్నారు. ఈ మూడేళ్ళలో కొరవడిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సి.సి.రోడ్లు, కల్వర్టులు, సైడ్ డ్రైయినేజీ, విద్యుత్ స్తంభాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల కల్పనకు సచివాలయ నిధులు వెచ్చించనున్నామని పేర్కొన్నారు. గడపగడప కార్యక్రమంలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, ఎంపిపి తేలుకుట్ల రాజేశ్వరి, సర్పంచ్ నూర్‌బాషా సయ్యద్ హుస్సేన్, ఎంపిటిసి షేక్.మహబూబ్ సుభాని, మండల నాయకులు మర్రి సుబ్బారెడ్డి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ శివారెడ్డి, కార్యదర్శి మహంకాళమ్మ, సచివాలయ సిబ్బంది, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రాకర్ షాపులకు అనుమతి తప్పనిసరి

**: ఎస్.ఐ.కృష్ణారావు**

**పెదకూరపాడు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న క్రాకర్ షాపులకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్.ఐ.కృష్ణారావు వ్యాపారులకు సూచించారు. అనుమతులు తప్పక పొందాలని, నిబంధనలను పాటిస్తూ యాజమాన్యం క్రాకర్స్ అమ్ముకోవాలన్నారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్.ఐ.కృష్ణారావు తెలియజేశారు.

# సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్‌గా అజయ్ ఎంపిక

**పెదకూరపాడు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** పెదకూరపాడు అసెంబ్లీ నియోజకవర్గం సోషల్ మీడియా విభాగ కమిటీ కన్వీనర్‌గా బండారు అజయ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కన్వీనర్, కో కన్వీనర్లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే అధికార కార్యదర్శి వెంకటేశ్వరరావు విలేకర్ల సమావేశంలో తెలియజేశారు. కో కన్వీనర్లుగా షేక్.బాజీ, గొత్తిక, తిరుమలరెడ్డి, షారుక్ ఖాన్, కూడేటి విజయ్‌కుమార్‌లను పెదకూరపాడు



ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు బొకేను అందజేస్తున్న అజయ్

అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్లుగా నియమించబడినట్టు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన బండారు అజయ్ ఎమ్మెల్యే నంబూరు శంరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రాజుపాలెం, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని చౌటపాపాయపాలెం గ్రామంలో బోసుల మాధవ్‌కు చెందిన గృహం దగ్ధమైంది. ఈ సంఘటనలో బాధిత కుటుంబం నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబసభ్యులను గురువారం రాజుపాలెం మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట



నరసయ్య పరామర్శించి తక్షణ సహాయంగా క్వింటా బియ్యం, రూ.1000లు నగదును అందజేశారు. జనసేన పార్టీ బాధితులకు అండగా ఉంటుందని నరసయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు, ప్రధాన కార్యదర్శులు కె.రమేష్, కె.శేఖర్, కార్యదర్శి రుసుం వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు అంచుల అవినాష్, తోట రత్నాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు - నేడు ఫేస్-2 లో ఉర్దూ స్కూల్‌కు రూ.36 లక్షలు మంజూరు

**పెదకూరపాడు, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని లగడపాడు ఉర్దూ స్కూల్ నందు గురువారం నాడు - నేడు ఫేజ్-2 పనులను ఎంఈఓ ఏకుల ప్రసాదరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.36 లక్షలను ఉర్దూ స్కూల్ అదనపు గదుల నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నాడు - నేడు ఫేజ్-2 కింద మంజూరు చేసిందన్నారు.



త్వరగా పనులు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జామియా మసీదు దర్వాజా ఏర్పాటు

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** జామియా మసీదుకు దర్వాజా ఏర్పాటు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంద సంవత్సరాల చరిత్ర కలిగిన జామియా మసీదు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ తరుణంలో మసీదు నిర్మాణంలో ముఖ్యమైన దర్వాజ ఏర్పాటు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినట్లు తెలిపారు. జామియా మసీదు నిర్మాణ పనులు తమ



హయాంలో నిర్వహించుకోవడం పూర్వజన్మ సుకృతమని తెలిపారు. నియోజకవర్గంలో ముస్లింలకు సంబంధించి అవసరమైన అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. వేగంగా మసీదు నిర్మాణంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా షాదీఖానా కుల నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పోరేషన్ ఛైర్మన్ ఆషాబేగం ఖాజావలి, వరవకట్ట బాబు, బుజ్జి, సుభాని, కరిముల్లా, ఆదం తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# రైతులపై చంద్రబాబుది కపటప్రేమ

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** రైతులపై చంద్రబాబు కపటప్రేమ చూపిస్తున్నారని, రైతుల పరామర్శ పేరుతో రాజకీయ ప్రకటన చేశారని ఎమ్మెల్యే గోపిరెడ్డి విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు పూర్తిగా రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే పాక్షికంగా మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. ఆయన పాలనలో లేనటువంటి వడ్డీ లేని రుణాలను జగన్ ప్రభుత్వం 1982 కోట్లు ఇచ్చిందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీని 40 నెలల కాలంలో రూ.1800 కోట్లు ఇవ్వడం జరిగిందన్నారు. జగన్ పాలనలో ఒక్క కరువు మండలం కూడా లేదన్నారు. 1600లకు పైగా కరువు మండలాలు చంద్రబాబు హయాంలోనే ఉన్నాయన్నారు. అసలు వ్యవసాయాన్ని దండగ అని చంద్రబాబు చెప్పారని గుర్తు చేశారు. రైతు భరోసా కింద ప్రతి ఏటా రూ.7 వేల కోట్లు రైతుల ఖాతాలలో నేరుగా జమ చేసిందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను రూ.44 వేల కోట్లతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. రైతుల గురించి మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. రైతుల ముసుగులో రాజకీయ ప్రచారాన్ని చంద్రబాబు చేశారని తెలిపారు. నరసరావుపేటలో ఏం చేశారని చంద్రబాబు అడిగారని, వారి హయాంలో జరగని ఎన్నో పనులు గడిచిన 40 నెలల కాలంలో చేసి చూపారన్నారు. 70 సంవత్సరాల కలగా ఉన్న




మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట జిల్లా కేంద్రంగా చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ వెటర్నరీ కళాశాలను రూ.10 కోట్లతో సంతగుడిపాడు గ్రామంలో నిర్మిస్తున్నామన్నారు. కేంద్రీయ విద్యాలయాన్ని ఒకటి రెండు నెలల్లో రొంపిచర్లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు సంబంధించి అన్ని అనుమతులు వచ్చాయన్నారు. రూ.4.50 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నామన్నారు. ఒకటవ గేటు వద్ద ఆర్‌యుబి పనులు త్వరలో ప్రారంభిస్తామన్నారు. జగనన్న కాలనీలో ఇప్పటికే 1600 ఇళ్ళు నిర్మించారని, మరో 4 వేల ఇళ్ళు నిర్మించబోతున్నట్లు తెలిపారు. తెలుగుదేశం ఇప్పటికైనా ఒంటరిగా పోటీ చేసేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి సవాల్ విసిరారు.

# కోటప్పకొండలో హుండీ లెక్కింపులు

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి ఆలయంలో హుండీ లెక్కింపులు గురువారం నిర్వహించారు. దేవస్థానానికి రూ.45 లక్షల 84 వేల 148లు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ వేమూరి గోపి



హుండీ లెక్కింపులు నిర్వహిస్తున్న దృశ్యం

తెలిపారు. ప్రధాన హుండీల ద్వారా భక్తులు రూ.42 లక్షల 5 వేల 310లు కానుకల రూపంలో సమర్పించారన్నారు. అన్నదాన హుండీ ద్వారా రూ.3 లక్షల 4680లు వచ్చాయన్నారు. కొండ క్రింద ఏర్పాటు చేసిన హుండీ ద్వారా రూ.74వేల 158లు వచినట్లు వివరించారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎం.వెంకటరామకృష్ణ కొండలరావు, దేవాదాయశాఖ అధికారులు ఈమని సత్యనారాయణరెడ్డి, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి, లింగారెడ్డి, అర్చకులు దక్షిణామూర్తి, మహీంద్ర, చైతన్య గోదావరి గ్రామీణ అధికారులు, సిబ్బంది, సూపరింటెండెంట్ శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

# న్యాయవాది రావెళ్ళ లక్ష్మీనారాయణకు టిడిపి నాయకుల నివాళి

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** మాజీ కౌన్సిలర్, ప్రముఖ న్యాయవాది రావెళ్ళ లక్ష్మీనారాయణకు తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు గురువారం నివాళులర్పించారు. ఇటీవల ఆయన గుండెపోటుతో మృతిచెందారు. గురువారం ఆయన దశదిన కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో టిడిపి జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు, నరసరావుపేట, మాచర్ల పార్టీ ఇన్‌ఛార్జిలు డాక్టర్ చదలవాడ అరవింద్




బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, నల్లపాటి శివరామచంద్రప్రసాద్, వేములపల్లి వెంకటనరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, ఎస్.కె.జిలానీమాలిక్ పాల్గొన్నారు.

# కార్తీకమాస బ్రాహ్మణ వన సమారాధన

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కార్తీక మాస బ్రాహ్మణ వన సమారాధన కార్యక్రమం నవంబర్ 6వతేదీన నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘాల నాయకులు తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు కె.వి.పురుషోత్తమరావు, ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, విజయ్‌కుమార్, రఘురాం, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. బ్రాహ్మణ సేవా సంఘం, వాగ్దేవి, శారదా స్మార్త పురోహిత సంఘాలు, వైఖానస పరిషత్, గాయత్రీ పరివార్ సత్సంగ్, సద్గురు కళాసమితి, ఓంకార బ్రాహ్మణ సేవాసమితి, ఆదిశైవ అర్చక సంఘం, బ్రాహ్మణ మహిళా సంక్షేమ సమాఖ్య, సర్వేపల్లి బ్రాహ్మణ ఉద్యోగ సేవాసమితుల ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. రుద్రాభిషేకం, గోపూజ, కుంకుమ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే గోపిరెడ్డిని కలిసిన దీపావళి వ్యాపారులు

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డిని గురువారం దీపావళి దుకాణ వ్యాపారులు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భంగా సత్తెనపల్లిరోడ్డులోని జిల్లా క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసే బాణాసంచా షాపులకు కనీసం ఐదు రోజుల అనుమతులు ఇవ్వాలన్నారు. అదే విధంగా వాటికి సంబంధించిన మార్కింగ్‌లను అధికారులు త్వరగా ఇచ్చే విధంగా చూడాలని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి మార్కింగ్ చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాలిచ్చారు. వ్యాపారులు వినియోగదారులకు అందుబాటులో ధరలు ఉండే విధంగా చూడాలని, సంతోషంగా పండుగను అన్నివర్గాల వారు జరుపుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు.

# ఉమ్మడివరంలో గడప-గడపకు మన ప్రభుత్వం

**వినుకొండ, అక్టోబర్20, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు, సంక్షేమ పథకాలు అర్హులైన కుటుంబాలకు ఏ విధంగా అందుతున్నాయి అని తెలుసుకోవడమే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం యొక్క ప్రధానోద్దేశ్యం అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు అన్నారు. గురువారం మండలంలోని ఉమ్మడివరం గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొల్లా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు.



గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అర్హత ఉండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందకుండా ఉంటే నేరుగా తనకు తెలియపర్చా లన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, వైకాపా మండల అధ్యక్షులు చెన్నయ్య, సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రావు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం

**మాచర్ల ఎమ్మెల్యే పీఆర్కే**

**కారంపూడి, అక్టోబరు 20 ప్రభాతవార్తః** నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్లు ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని మాచర్ల, వెల్దుర్తి, రెంటచింతల, దుర్గి, కారంపూడి మండలాల్లో కార్యక్రమలు చేపట్టి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయన్నారు. విలేకరుల సమావేశంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వైసీపీ నేత కొంగర సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేకరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**డ్వాక్రా గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి**

కారంపూడి, అక్టోబరు 20 ప్రభాతవార్తః డ్వాక్రా గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించనున్నట్లు ఎఫెక్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మోహన్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎఫెక్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యాన డ్వాక్రా యానిమేటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మొదటి విడతగా కారంపూడి, పెద కొదమగుండ్ల, పేటసన్నిగండ్ల, ఒప్పిచర్ల, మిర్యాల, చింతపల్లి గ్రామాలను ఎంపిక చేశామన్నారు. యానిమేటర్లు డ్వాక్రా గ్రూపు సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రూపులోని ప్రతి ఒక్కరికీ 40 శాతం సబ్సిడీతో వాటర్‌ప్లాంట్లు, బ్రిక్స్ నిర్మాణం, ఫినాయిలు, హార్పిక్ తదితర వస్తువుల తయారీకి నిధులు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు వీరాంజనేయులు, ఆశీర్వాదం, మల్లేశ్వరరావు, మాచర్ల మండల సమైక్య అధ్యక్షురాలు అమరేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

**మాచర్ల, అక్టోబరు 20 ప్రభాతవార్తః** గ్రామ పెద్దలు, అధికారులతో కలిసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండలంలోని మండాదిలో సైదారెడ్డి నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పల్లెల్లో అభివృద్ధి వైసీపీతోనే సాధ్యమన్నారు. వైసీపీ అధికారం చేపట్టాక గ్రామాలు



సైదారెడ్డి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పీఆర్కే

నూతన హంగులతో కళకళలాడుతున్నాయన్నారు. సీసీ రోడ్లు, వీధి దీపాలు, మంచినీరు తదితర వసతులు కల్పించామన్నారు. ప్రభుత వ్ం గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కోట్లాధి రూపాయలు వెచ్చిస్తుందన్నారు. నాడు, నేడుతో గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు కార్పోరేట్ పాఠశాలలను తలపిస్తున్నాయన్నారు. సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామంలోనే రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కారమయ్యేలా చేశారన్నారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో రైతులకు పంటలపై ఎప్పటికప్పుడు సూచనలు చేస్తూ వ్యవసాయంలో నూతన మెళకువలను అధికారులు సూచిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఎటువంటి ఇబ్బంది లేకుండా అర్హుల ఇంటి వద్దకే తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న రోజుల్లోనే ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన సైదారెడ్డిని దుశ్శాలువలతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా శివరామయ్య, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, ఎంపీడీవో ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ బ్రోచర్ విడుదల


**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** కుంకలగుంట గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్.మహబూబ్ సుభాని, కోశాధికారి అర్వపల్లి నరసింహారావు,



కార్యదర్శులు హరినాథ్‌బాబు, అర్వపల్లి ప్రదీప్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తమ గ్రామ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 13వ కార్తీక వన భోజనాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామానికి సంబంధించి కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పూర్తి ఆహ్లాదకర వాతావరణంలో కార్యక్రమం జరుగుతుందన్నారు. కుటుంబసభ్యులతో ఈ కార్యక్రమానికి గ్రామస్తులు హాజరై విజయవంతం చేయాలని అధ్యక్షులు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి కోరారు.

# శ్రీకృష్ణదేవరాయ అన్నదాన సత్రంలో కంటి పరీక్షలు

**నరసరావుపేట, అక్టోబర్ 20 ప్రభాతవార్త :** శ్రీకృష్ణదేవరాయ ట్రస్ట్ అన్నదాన సత్రంలో గురువారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఎం.వి.రెడ్డి హాస్పటల్ నిర్వాహకులు డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు నిర్వహించారు. కోటప్పకొండ పరిసరాల్లో ఉన్నటువంటి ప్రజలు వంద మందికి పైగా శిబిరంలో కంటి పరీక్షలకు హాజరయ్యారు. 30 మందికి పైగా శుక్లం ఆపరేషన్స్ చేయాలని నిర్ధారించారు. వీరికి ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రిలో ఉచితంగా ఆపరేషన్లు చేసేందుకు డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ రాయల శ్రీనివాసరావు, కార్యదర్శి బెల్లంకొండ పిచ్చయ్య, కోశాధికారి జగన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.



# లక్ష్మీదేవిని పూజించని ముస్లింలలో బిలియనీర్లు లేరా?

## లలన్‌పాశ్వాన్ వాఖ్యలతో మరోసారి భాగల్పూర్‌లో చిచ్చు

**పాట్నా, అక్టోబరు 20:** బీహార్ బిజెపి ఎమ్మెల్యే లలన్‌పాశ్వాన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు ఇపుడు రెండు మతాలమధ్య చిచ్చుపెట్టేవిగా ఉన్నాయి. హిందూ దేవుళ్లకు సంబంధించి ఆయన చేసిన వ్యాఖ్యలు మరింత



అగ్గిని రాజేస్తున్నాయి. పిర్‌పైంతి అసెంబ్లీనియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న పాశ్వాన్ హిందూ దేవుళ్లను కొలవడం తద్వారా మతవిశ్వాసాలకు పునాదులు వేయడంపై ఆయన ఆధారాలతోసహా ప్రశ్నలు గుప్పించారు. భాగల్పూర్‌లోని షేర్‌మారి బజార్‌లో ఆయన వ్యాఖ్యలకు తీవ్ర నిరసన వ్యక్తంచేస్తూ ఆయన దిష్టిబొమ్మను కూడా దగ్ధంచేసారు. దీపావళి సందర్భంగా లక్ష్మీదేవిని పూజించడానికి సంబంధించి ఈ వ్యాఖ్యలుచేసారు. లక్ష్మీదేవిని పూజించడంద్వారా మనకు సంపద వస్తుందనుకుంటే మరి ముస్లింలలో లక్షాదికారులు, కోటీశ్వరులు ఎంతోమంది ఉన్నారు. వారంతా లక్ష్మీదేవిని పూజించరు కదా మరి వారు సంపన్నులు కాలేదా. అలాగేముస్లింలు సరస్వతీ దేవిని పూజించరు మరి వారిలో అంటే ముస్లింలలో పండితులు లేరా అని ప్రశ్నించారు. వారిలో ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు కాలేదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ ఆత్మ పరమాత్మ అనేది కేవలం ప్రజల విశ్వాసాలు మాత్రమేనన్నారు. మీరు దేవతను నమ్మినట్లయితే అది మీ విశ్వాసం అన్నారు. మనం శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని సూచించారు. మీరు ఇలాంటి మతవిశ్వాసాలను వీడితే మీలో మేధోసంపతి సామర్థ్యం మరింతపెరుగుతాయన్నారు. భజరంగ్‌బలి శక్తి, పటిష్టతకు నిదర్శనంగా కొలుస్తామని, ముస్లింలు, క్రైస్తవులు భజరంగబలిని పూజించరని వారంతా శక్తిమంతులు కాదా, ఇలాంటి నమ్మకాలను మీరు వదిలేసినప్పుడే సమాజానికి మంచి మరింతజరుగుతుందని పాశ్వాన్‌పేర్కొన్నారు. గతంలో కూడా ఆర్జెడి నేత లాలూప్రసాద్‌యాదవ్‌తోజరిగిన చర్చలను లీక్‌చేసినకేసులు తీవ్ర స్థాయిలో వివాదాస్పదం అయ్యారు.

# ఒక్కరు మినహా జి23 నేతల్లో ఎవరూ మద్దతివ్వలేదు



## ఎఐసిసి నాయకుడు కేరళ ఎంపి శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** పార్టీలో సంస్కరణలు రావాలని, సంస్థాగత ఎన్నికలు జరగాలని గాంధీయేతర కుటుంబనుంచే అధ్యక్షుడు కావాలని తమ అసమ్మతి గళాన్ని వినిపించి అధినేత్రిసోనియాకు లేఖరాసిన 23 మంది నాయకుల్లో ఏ ఒక్కరూ తనవైపునకు ఎందుకు రాలేదో వారే స్పష్టంచేయాలని కేరళ ఎంపి సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షపదవికి పోటీచేసి ఓటమి చెందిన థరూర్ ఇపుడు జి23 నేతలపై చిక్కుప్రశ్నలు వేసారు. బహుశా వారినుంచి సమాధానం రాకపోవచ్చేమోకాని ఇప్పటికీ అసమ్మతిని లేఖద్వారా వినిపించి ఆ తర్వాత లీక్‌చేసి ఇపుడు అదే లేఖపై సంతకం చేసిన తనపక్షాన ఎందుకు నిలబడలేదో వారే స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఏ వేదికపైన అయినాసరే ఇలాగే నిరంతరం ప్రశ్నిస్తూ ఉంటానన్నారు. జి23 నేతలు తనను వదిలేసారా, తనకు మద్దతుగా ప్రచారంలో ఎందుకు కలిసి రాలేదన్న ప్రశ్నలపై ఆయన వాటికి జి23నేతలే సమాధానం చెప్పాల్సి ఉంటుందని, మీరు వారినే అడగండి అని పేర్కొన్నారు. జి23 నేతలు ఆనాడు సంధించిన ప్రశ్నలను తనకు అందుబాటులో ఉన్న ఏ వేదికపైనా అయినా సరే పార్టీ అధిష్టానంముందు లేవనెత్తుతూనే ఉంటానన్నారు. ఎవరైతే ఈ లేఖపై సంతకాలుచేసారు వారిలో ఒక్కరు మాత్రమే తనతో ఉన్నారని, లేఖలో తామురాసిన అంశాలకు కట్టుబడిపనిచేసారన్నారు. అయితే వీటినుంచి తాను బయటకు వెళ్లడం అనేది సిగ్గుపడాల్సిన అంశమని తానలాంటి పనులుచేయలేనని అన్నారు. అయితే తామేమీ అసమ్మతి వాదుల కూటమి కాదని, పటిష్ట మయిన,శక్తివంతమైన కాంగ్రెస్‌ను కోరుకుంటున్న కొందరు నాయకులు కూడా ఉన్నారని థరూర్ పేర్కొన్నారు. ఎన్నికల్లో తాను పోటీచేయడం ద్వారా మంచి కాంగ్రెస్ వస్తుందనే భావించా నన్నారు. పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు మధ్య ఉన్న గ్యాప్‌ను కొత్త అధ్యక్షుడు భర్తీ చేయాలని ఆయన సూచించారు. హైకమాండ్ లేదా సీనియర్లనుంచి ఎన్నో ఆదేశాలు వచ్చినా తనకు మద్దతుగా నిలిచి ప్రచారంచేసిన అందరికీ ఆయన ధన్యవాదాలుతెలిపారు. ఖర్గే విజయం కూడా పార్టీ విజయమేనని మేం ఇద్దరం సహ చరులమేనని భవిష్యత్తులోకూడా కలిసి పనిచేస్తామన్నారు. అసమ్మతికి దాను దూరంగా ఉంటానని మార్పుకోసం మాత్రమే పనిచేస్తానన్నారు. అయితే పార్టీ ఉన్నతస్థాయి వర్గం కార్యకర్తలతో చేరువగా ఉండాలన్న అవసరం ఉందని దీనివల్ల మరింతగా చర్చలుజరిపే అవకాశాలు వస్తాయన్నారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీలోని కొందరుసీనియర్ నాయకులను తాను తరచూ కలుస్తూనే ఉన్నానని పార్టీ పనితీరుపై వారివద్ద ఆందోళన వారుకూడా ఆందోళన వ్యక్తంచేయడంజరిగిందన్నారు. ఎన్నికల విధానంపై శశిథరూర్ మరోసారి ప్రశ్నలు లేవనెత్తారు. అనేకమంది పిసిసి అధ్యక్షులు బహిరంగంగానే తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసారని, 24ఏళ్ల తర్వాత జరిగిన ఎన్నికలు సంస్థాగత ప్రక్షాళనను సూచించినా పార్టీ మరింతగా పటిష్టం అయ్యేందుకు సంస్థాగత కృషి అవసరమని పేర్కొన్నారు. తనకు వ్యతిరేకంగా ప్రచారంచేసిన పిసిసి అధ్యక్షులపై సంస్థాగతంగా చర్యలు తీసుకున్నారా అనేది హైకమాండ్ చూసుకుంటుందని, కనీసం వారు ప్రాథమిక విచా రణ చేసారా ఆరా తీసారా అన్నది కూడా వెలుగు లోకి రాలేదన్నారు. అలాగే జి23 నేతలపరంగా రాసిన లేఖ ల సారాంశంలో ఏ ఒక్కటి అయినా అమలులోకి వచ్చిందా లేక సవరణలు జరిగాయా అన్నది చెప్పలేనని శశిథరూర్ నర్మగర్భంగా చెప్పారు.

# 75వేల మంది యువతకు

## మోడీ దీపావళి గిఫ్ట్



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** దేశవ్యాప్తంగా వేలాది మంది యువతకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ దీపావళి కానుకలు అందించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ శనివారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 75వేల మది యువతతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి ఉద్యోగ నియామక పత్రాలు అందచేయనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. పలు మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలకు ఎంపికైన యువతకు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లను అందించనున్నట్లు తెలుస్తోంది. రక్షణ, రైల్వే, హోం, కార్మిక-ఉపాధి శాఖలు, తపాలా శాఖ, సిఐఎస్‌ఎఫ్, సిబిఐ, కస్టమ్స్, బ్యాంకింగ్ తదితర రంగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన యువతతో మోడీ మాట్లాడనున్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు, బిజెపి ఎంపీలు కూడా పాల్గొననున్నారు. విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఒడిశా నుంచి, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ గుజరాత్ నుంచి, సమాచార -ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ చండీగఢ్ నుంచి, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ మహారాష్ట్ర నుంచి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి. దేశంలో నిరుద్యోగంపై విపక్షాల నుంచి పెద్దఎత్తున విమర్శలు ఎదురవుతున్న నేపథ్యంలో ఈయేడాది జూన్‌లో ప్రధాని మోడీ కీలక ప్రకటన చేసిన విషయం విదితమే. రానున్న 18 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు సృష్టిస్తామని హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే పలు ప్రభుత్వ విభాగాల్లో ఇటీవల ఉద్యోగాల భర్తీ చేపట్టారు.

# స్మార్ట్‌ఫోన్ కోసం తన రక్తాన్ని అమ్మకానికి పెట్టిన 16యేళ్ల అమ్మాయి

**కోల్‌కతా, అక్టోబరు 20:** మనలో చాలా మంది మంచి ఫీచర్స్ ఉన్న, ఖరీదైన స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉండాలని కోరుకుంటారు. కొంచెం కష్టపడి అయినా మంచి ఫోన్ కొనాలనుకుంటాం. అయితే బెంగాల్‌లోని దినాజ్‌పూర్‌కు చెందిన 16యేళ్ల అమ్మాయి స్మార్ట్‌ఫోన్ కొనేందుకు ఏకంగా తన రక్తాన్ని విక్రయించాలని ప్రయత్నించింది. 12వ తరగతి చదువుతున్న సదరు యువతి ఆన్‌లైన్లఓ రూ.9వేల విలువైన స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేసింది. నాలుగు రోజుల్లో ఫోన్ డెలివరీ అవ్వాల్సి ఉండగా, అంత డబ్బు ఏర్పాటు చేయడం తనకు కష్టమైంది. దీంతో ఆ యువతి బలూర్‌ఘాట్‌లోని జిల్లా ఆసుపత్రిలో డబ్బుకు బదులుగా తన రక్తాన్ని విక్రయించాలని నిర్ణయించుకుంది. ట్యూషన్‌కు వెళ్తున్నానని ఇంట్లో చెప్పి ఆసుపత్రికి చేరుకుంది. అక్కడి బ్లడ్ సెంటర్‌కి వెళ్లి రక్తం ఇస్తాను డబ్బులు కావాలని చెప్పడంతో సిబ్బంది షాకయ్యారు. అనుమానం వచ్చిన బ్లడ్ సెంటర్ సిబ్బంది శిశు సంక్షేమ అధికారులకు సమాచారం ఇచ్చారు. మొదట్లో తన సోదరుడి చికిత్స కోసం తన రక్తాన్ని విక్రయించాల నుకుం టున్నట్లు చెప్పిన సదరు యువతి కౌన్సెలింగ్ తర్వాత అసలు విషయం వెల్లడిం చింది. ఆమెను మందలించిన సిబ్బంది, జిల్లా శిశు సంక్షేమ కమిటీ సహకారంతో యువతిని తల్లిదండ్రులకు అప్ప గించారు.

# ఢిల్లీ సిటీ కమిషనర్‌కు ఎన్‌ఎస్‌ఎ అధికారాలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ప్రత్యేక అధికారాలు దఖలుపడ్డాయి. ఎవ్వరినైనాసరే దేశభద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే జాతీయ భద్రతా చట్టం కింద వారిని అదుపులోకి తీసుకునే అధికారాలు కల్పించారు. లెఫ్టినెట్ గవర్నర్ వికె సక్సేనా ఈమేరకు ఆదేశాలు జారీచేసారు. ముందురోజునుంచే ఈ ఉత్తర్వులు అమలులోకి వచ్చాయి. వచ్చే ఏడాదిజనవరి 18వ తేదీవరకూ అమలులో ఉంటాయి. దేశరాజధానిలో ముప్పుకలించేందుకు యత్నించే ఎవ్వరినైనాసరే ముందుగా అదుపులోకి తీసుకోవచ్చుని తెలిపారు. జాతీయభద్రతా చట్టం సెక్షన్ మూడు, సబ్‌సెక్షన్‌రెండుప్రకారం కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం రెండింటిలో ప్రభుత్వ సంస్థ ఏదైనా సరే ఏ వ్యక్తి అయినా సరే భద్రతకు ముప్పుగా ఉన్నట్లు అనుమానిస్తే వెంటనే ముందస్తు చర్యలకింద అదుపులోనికి తీసుకోవచ్చు. జాతీయ భద్రతదృష్ట్యా ఇంటిలిజెన్స్ అధికారులు ఇస్తున్న నివేదికల ఆధారంగాచర్యలు తీసుకుంటున్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్ ఆదేశాలు స్పష్టంచేస్తున్నాయి.

# 23వ అంతస్తు నుంచి దూకి రియల్టర్ ఆత్మహత్య

**ముంబయి: అక్టోబరు 20:** నగరంలో ప్రముఖ రియాల్టర్, డెవలపర్ పరాస్ పోర్వాల్ ముంబయిలోని ఒక భవనం 23వ అంతస్తునుంచి కిందకి దూకి ఆత్మహత్యచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. 57 ఏళ్ల బిల్డర్ జిమ్ 23వ అంతస్తులో ఉంది. జిమ్‌లోనే ఆయన తన ఆత్మహత్యకు గల కారణాలను కూడా వెల్లడించారు. అలాగే తన మరణానికి సంబంధించి ఎవ్వరినీ ఎలాంటి విచారణలుచేయవద్దని కూడా సూచించారు. ఉదయం ఆరు గంటలకు ఈసంఘటన చోటుచేసుకుంది. 23వ అంతస్తులో ఉన్న జిమ్‌లోని బాల్కనీనుంచి ఆయన కిందకు దూకేసినట్లు తేలింది. శాంతికమల్ హౌసింగ్ సొసైటీలో ఈభవనం ఉంది. ముంబయిలో నిచిన్‌పోక్లి రైల్వేస్టేషన్‌కు సమీపంలోనే ఈ సొసైటీ కాంప్లెక్స్ ఉంది. ఈసంఘటన చూసిన అటుగా వెళుతున్నవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వెనువెంటనే వారు ఆ ప్రాంతానికిచేరుకున్నారు. మృతదేహాన్ని ఫోరెన్సిక్ పరీక్షలకోసం సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం దర్యాప్తుకొనసాగుతోంది. ఆత్మహత్యకు దారితీసేటంతటి తీవ్రస్థాయి సమస్యలు పరాస్‌కు ఏమున్నాయన్న అంశంపై వారు దర్యాప్తును ప్రారంభించారు. మరిన్ని వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# హిమాచల్ అసెంబ్లీ ఎన్నికలు

## బిజెపి అభ్యర్థుల తుది జాబితా విడుదల



**సిమ్లా, అక్టోబరు 20:** హిమాచల్ ప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల కమిషన్ షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదల చేయడంతో రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల్ని ఒక్కొక్కరిగా ప్రకటిస్తున్నారు. ఇదే క్రమంలో బిజెపి గురువారం తమ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. ఇప్పటికే బిజెపి హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే తమ అభ్యర్థుల తొలి జాబితాలను విడుదల చేసింది. మొత్తం 68 సీట్లున్న తొలి జాబితాలోనే అభ్యర్థుల్ని ప్రక టించింది. గురువారం మిగిలిన ఆరుగురు అభ్యర్థుల్ని రెండో జాబితాలో ప్రకటించింది. దీంతో బిజెపి అభ్యర్థుల ప్రకటన పూర్తయి నట్లయింది. రెండో దశలో విడుదల చేసిన అభ్య ర్థుల జాబితాలోని డేరా, జ్వాలాముః, కుల్లూ, బర్సార్, హరోలీ, రాంపూర్ సీట్లున్నాయి. డెహ్రా నుంచి బిజెపి రమేష్ ధావాలా, జవాలాముః నుంచి రవీందర్ సింగ్ రవి, కులు నుంచి మహేశ్వర్ సింగ్, బర్సార్ నుంచి మాయా శర్మ, బరోలి నుంచి రామ్‌కుమార్, రాంపూర్ నుంచి కౌల్ నేగి బరిలోకి దిగారు. తొలి జాబితాలో పేరున్న హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి జై రామ్ ఠాకూర్ తన నియోజకవర్గం సెరాజ్ నుంచి పోటీ చేస్తుండగా, రాష్ట్ర ఆర్థిక సంఘం చీఫ్ సత్పాల్ సింగ్ సత్తి ఉనా నుంచి పోటీ చేయనున్నారు. తొలి జాబితాలో హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం బిజెపి 19 మంది కొత్త ముఖాలను ప్రకటించింది. తొలి జాబితాలో ప్రకటించిన 62 మంది అభ్యర్థుల్లో 19 మంది కొత్త ముఖాలు, తొలిసారి తమ అదృష్టాన్ని పరీక్షించు కుంటున్నారని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సురేష్ కశ్యప్ ప్రకటించారు. బిజెపి తరపున టికెట్లు దక్కించుకున్నవారిలో ఐదుగురు డాక్టర్లు, ఓ రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఉన్నారు. సిమ్లాలోని ఐజిఎంసి ఆసుపత్రి సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జనక్ రాజ్‌కు భర్మౌర్ నుంచి టిక్కెట్ ఇచ్చారు. ఇద్దరు అల్లోపతి వైద్యులు రాజేష్ కశ్యప్, అనిల్ ధిమాన్ సోలన్, భోరంజ్ నుంచి రంగంలోకి దిగారు. ఆయుర్వేద వైద్యులు రాజీవ్ సైజల్, రాజీవ్ బిందాల్‌లకు కూడా టిక్కెట్లు ఇచ్చారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బేఆర్ కత్వాల్ ఝుండుటా స్థానం నుంచి తన అదృష్టాన్ని మళ్లీ పరీక్షించుకుంటున్నారు. బిజెపి అభ్యర్థుల తొలి జాబితాలో ఐదుగురు మహిళ లున్నా రు. చంబా నుంచి తొలిసారిగా ఇందిరా కపూ ర్ కు టిక్కెట్లు ఇచ్చారు. కేబినెట్ మంత్రి సర్వీ న్ చౌదరి షాపూర్ స్థానం నుంచి పచాడ్ నుం చి ఎమ్మెల్యే రీసా కశ్యప్, ఇండోరా స్థానం నుంచి రీటా ధీమాన్ తన అదృష్టాన్ని మళ్లీ పరీ క్షిం చుకుంటున్నారు. ఈ సారి కూడా రోహ్రు నుం చి మాజీ అభ్యర్థి శశిబాలకు టిక్కెట్లు ఇచ్చారు.

# ప్రపంచదేశాల్లో 63.16 కోట్ల మందికి కరోనా

## 65.77 లక్షల మంది మృతి

**జెనీవా, అక్టోబరు 20:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతున్నాయి. గురువారం నాటికి మొత్తం 63.16 కోట్లమందికి కరోనాసోకి 65.77 లక్షలమంది చనిపోయారు. మరో 38, 585 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.25 కోట్లమందికి కరోనాసోకి 19.33 లక్షలమంది చనిపోయారు. మరో 9934 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.47 కోట్లకు పైగా నమోదుకాగా మరో 58.81 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.73 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షలమంది చనిపోయారు. మరో 7908 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.45 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడు తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.23 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9514 మంది పరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. రికవరీలు 18.62 కోట్లకుపైగా నమోదుకాగా 46.06 లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.31 లక్షల మంది చనిపోయారు. 10,139 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 6.26 కోట్లమందికిపైగా నమోదుకాగా మరో 3,27,016 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,749 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లవరకూ నమోదుకాగా మరో 4,05,475 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లో కొట్టు మిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే మొత్తం 1.25 కోట్లమందికిపైగా బాధితులు ఉంటే వారిలో 21,361 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,81,619 మందిపరిస్థితి మరింత విషమించిందని తెలుస్తోంది. రికవరీలకు సమాంతరంగా కేసులు వస్తున్నట్లు కనిపిస్తోంది.

# బాణాసంచా నిషేధంపై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు21:** ఢిల్లీలో బాణాసంచాపై గంపగుత్తగా విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రజల్ని ఊపిరిపీల్చుకోనివ్వండి, పండుగను జరుపుకోవడానికి అనేక మార్గాలున్నాయి, మిఠాయిల కోసం ఆ డబ్బులు ఖర్చు చేయండి అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఢిల్లీలో దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చకుండా ఆప్ ప్రభుత్వం విధించిన నిషేధాన్ని సవాల్ చేస్తూ బిజెపి ఎంపి మనోజ్‌తివారీ వేసిన పిటిషన్ విషయంలో సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇదే అంశంపై దాఖలైన మరో పిటిషన్‌ను విచారణకు స్వీకరించేందుకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. అన్ని రకాల బాణాసంచా తయారీ,అమ్మకాలు, వినియోగంపై ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ(డిపిసిసి) గంపగుత్తగా నిషేధం విధించడాన్ని ఈ పిటిషన్ సవాల్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే అంశంపై పలు వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నందున విచారణ జరపబోమని హైకోర్టు స్పష్టం చేసింది. డిపిసిసి సెప్టెంబర్ 14న బాణాసంచాపై నిషేధం విధిస్తూ ప్రకటన చేసింది. నిషేధాజ్ఞలు 2023 జనవరి 1 వరకు అమలులో ఉంటాయని తెలిపింది. బాణాసంచా నిషేధాన్ని అమలు జరిగేలా చూడడానికి 408 బృందాలను ఏర్పాటు చేసింది. నిబంధనలు ఉల్లంఘించినవారిపై ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి.

# ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు 58 శాతం పెరిగిన బిజెపి ఖర్చులు

## బిజెపి రూ.344 కోట్లు, కాంగ్రెస్ రూ.195 కోట్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు20:** వచ్చే సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా భావించే ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి భారీ మొత్తంలో ఖర్చు చేసింది. ఈ ఏడాది ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్,మణిపూర్, పంజాబ్, గోవా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మిగతా రాజకీయ పార్టీల కంటే బిజెపి అత్యధికంగా ఖర్చు చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్‌కు బిజెపి సమర్పించిన లెక్కల ప్రకారం ఈ ఐదు రాష్ట్రాల్లో రూ.344.27 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది. ఈ రాష్ట్రాల్లో 2017లో చేసిన ఖర్చుకన్నా ఇది 58 శాతం అధికం. అప్పుడు బిజెపి చేసిన ఖర్చు రూ.218.26 కోట్లుగా ఎన్నికల కమిషన్‌కు లెక్క చూపింది. ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ కూడా గతంతో పోలిస్తే 80 శాతం అధికంగా ఖర్చు చేసింది. కాంగ్రెస్ ఈ ఐదు రాష్ట్రాల్లో 2017లో రూ.108.14 కోట్లు, 2022లో రూ.194.80 కోట్లు ఖర్చు చేసింది. ఆయా రాష్ట్రాల్లో బిజెపి ఖర్చుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఉత్తర్‌ప్రదేశ్‌లో 2017లో రూ.175.10 కోట్లు, 2022లో రూ.221.32 కోట్లు,ఉత్తరాఖండ్‌లో 2017లో రూ.23.48 కోట్లు, 2022లో రూ.43.67 కోట్లు ,మణిపూర్‌లో 2017లో రూ.7.86 కోట్లు, 2022లో రూ.23.52 కోట్లు , పంజాబ్‌లో 2017లో రూ.7.43 కోట్లు, 2022లో రూ.36.70 కోట్లు, గోవాలో 2017లో రూ.4.37 కోట్లు, 2022లో రూ.19.07 కోట్లు ఎన్నికల కోసం ఖర్చు చేసింది.

## మరణానికి ముందు డాక్టర్లపై జయలలిత ఆగ్రహం

# సంచలనంగా మారిన ఆడియో

**చెన్నై, అక్టోబరు 20:** తమిళనాడు మాజీ సిఎం దివంగత జయలలిత మరణ రహస్యంపై ఆర్ముగస్వామి కమిటీ రిపోర్టు సంచలనంగా మారింది. నివేదికలోని సంచలన విషయాలను డిఎంకె ప్రభుత్వం అసెంబ్లీలో వెల్లడించింది. దీంతో తమిళనాడు జయలలిత మృతి, ఆమె అనారోగ్యంగా ఉన్న సమయంలో శశికళ సహా పలువురు వ్యవహరించిన తీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తరుణంలో జయలలిత మరణానికి ముందు మాట్లాడిన ఆడియో ఒకటి కలకలం రేపుతోంది. ఆర్ముగం కమిషన్ విచారణ నేపథ్యంలో వెలుగులోకి వచ్చిన జయలలిత ఆడియో, ప్రస్తుతం వైరల్‌గా మారింది. 2015లో చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో బెడ్‌పై ఉన్నప్పుడు జయలలిత మాట్లాడారు. నేను పిలిచినప్పుడు మీరెందుకు రాలేదంటూ డాక్టర్లపై జయలలిత



మండిపడుతున్నట్లు స్పష్టమవుతోంది. చికిత్స సమయంలో తీవ్రంగా దగ్గుతూ, జయలలిత డాక్టర్లపై అసహనం వ్యక్తం చేశారు. "నేను ఇంతలా బాధపడుతుంటే మీరు పట్టించుకోవడం లేదు" అంటూ డాక్టర్లను ప్రశ్నించిన జయలలిత, వారిపై అసహనం వ్యక్తం చేశారు. ఈ సమయంలో ఆసుపత్రి స్టాఫ్ ఆడియోను రికార్డ్ చేసినట్లు తెలుస్తోంది. అదేవిధంగా చెన్నైలో తన ప్రెస్‌మీట్ తర్వాత డాక్టర్ రిచర్డ్ బీల్ మాట్లాడారు. జయలలిత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం ఉందా అని శశికళ ప్రశ్నించగా, ఆమె తప్పక వెళ్లాలని డాక్టర్ చెప్పడంతో వారు అంగీకరించారు. కానీ ఆ తర్వాత జయలలిత చికిత్స కోసం విదేశాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదని అప్పట్లో వార్తలొచ్చాయి. అయితే ఆర్ముగం కమిషన్ రిపోర్ట్ సమర్పించిన నేపథ్యంలో జయలలిత మరణానికి సంబంధించిన విడియోలు, ఆడియోలు ఒక్కొక్కటిగా వైరల్ అవుతున్నాయి. దీంతో తమిళనాడులో రాజకీయాలు వేడెక్కాయి. ఆర్ముగస్వామీ కమీషన్, జయలలిత సన్నిహితురాలు శశికళ, ఆమె బంధువు, వైద్యుడు అశివ కుమార్, ఆరోగ్య శాఖ మాజీ మంత్రి సి విజయభాస్కర్, ఆరోగ్య శాఖ మాజీ కార్యదర్శి రాధాకృష్ణన్‌లను తప్పుపట్టింది.

# గుజరాత్‌లో మిషన్ లైఫ్‌ను ఆవిష్కరించిన ప్రధాని మోడీ

**గాంధీనగర్, అక్టోబరు 20:** ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకరంగా మారుతున్న వాతావరణ మార్పుల నుండి రక్షణ పొందే దిశగా మిషన్ లైఫ్‌ను ఐక్యరాజ్యసమితి అధ్యక్షుడు అంటో నియో గుటెరస్‌తో పాటు ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. మిషన్ లైఫ్‌ను గురువారం గుజరాత్‌లో వీరిద్దరు కలిసి ఆరంభించారు. వచ్చే నెల ఈజిప్ట్‌లో వాతావరణంపై ఐక్యరాజ్యసమితి చేపట్టే సమావేశానికి ముందుగానే ఈ ఆవిష్కరణ చేసారు. జీవన వైవిధ్యానికి వాతావరణ మార్పులను అనుకూలంగా మార్పుచేసుకునేలా ఉండేలా మిషన్ లైఫ్ తోడ్పడేలా మోడీ, గుటెరస్‌లు ప్రారంభించిన మిషన్ లైఫ్ ఉంటుందన్నారు. మిషన్ లైఫ్ గురించి మోడీ మాట్లాడుతూ మారుతున్న ప్రజల అవసరాలు, జీవన శైలికిఅనుగుణంగా స్థిరత్వంతో మూడు రకాలుగా ఉంటుందన్నారు. పరిశ్రమలు, మార్కెట్‌లు, ఉత్పత్తులకు మార్పులకు అనుగుణంగా జరిగే మార్పులకు తోడ్పాటుగా ఉంటుందన్నారు. ప్రభుత్వంపై ప్రభావం చూపుతున్న పరిశ్రమల విధానం, ఉత్పత్తి, వినియోగం, మారుతున్న డిమాండ్లలకు అనుకూలంగా ఉండేలా ఈ విధానం ఉంటుందన్నారు.

# రెండు నాల్కల ధోరణి సరికాదు- శశిథరూర్‌పై భగ్గుమన్న కాంగ్రెస్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచి ఓటమిపాలైన ఆ పార్టీ ఎంపి శశిథరూర్‌పై పార్టీ ఎన్నికల కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ముందు ఒకలా, మీడియా ముందు మరోలా వ్యవహరించడం ఏమిటని ఆయనను నిలదీసింది. ఈ తరహా రెండు నాల్కల ధోరణి సరికాదని కూడా చీవాట్లు పెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ మధుసూదన్ మిస్త్రీ ఆయనపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల పోలింగ్ ఈ నెల 17న జరగగా ఓట్ల లెక్కింపు ఈ నెల 19న జరిగింది. ఫలితాల్లో మల్లికార్జున ఖర్గే చేతిలో శశిథరూర్ భారీ తేడాతో ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఫలితాలలపై అనుమానం వ్యక్తం చేస్తూ థరూర్ పోలింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున రిగ్గింగ్ జరిగిందని కూడా ఆయన అన్నారు. ఇదే విషయాన్ని తెలియచేస్తూ మిస్త్రీకి ఆయన ఓ లేఖ రాశారు. ఆ లేఖ మీడియాకు చేరేలా థరూరే వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై థరూర్‌ను గురువారం పార్టీ కార్యాలయానికి పిలిపించిన మిస్త్రీ ఆయనకు క్లాస్ తీసుకున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2128, మృతులు 7

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,36.517

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2128 కేసులు నమోదయ్యాయి. ఏడుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,36,517కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,82,064 మంది కోలుకోగా 25,510మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,943కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,28,676కి చేరగా,79,77,611మంది వరకు కోలుకున్నారు.1,48,377మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,246కి చేరింది.అందులో 67,42,473మంది కోలుకున్నారు.71,334మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,306కి చేరింది.అందులో 40,23,924మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,89,781కి చేరింది.అందులో 35,47,868మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# ఎవరి మాటా వినం.. మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరు..

## వన్డే ప్రపంచ కప్‌పై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** వచ్చే ఏడాది జరిగే ఆసియా కప్, వన్డే ప్రపంచ కప్ విషయంలో భారత్, పాకిస్థాన్ క్రికెట్ సంఘాల మధ్య మాటల యుద్ధానికి తనదైన రీతిలో కేంద్ర క్రీడలశాఖమంత్రి అనురాగ్ ఠాకూర్ కౌంటరిచ్చారు. క్రికెట్ విషయంలోనేగాక, ఏ విషయంలోనూ మమ్మల్ని ఎవరూ డిక్టేట్ చేయలేరని ఠాకూర్ అన్నారు. ఎవరి మాటా వినాల్సిన అవసరం కూడా భారత్‌కు లేదన్నారు. వచ్చే ఏడాది ఆసియా కప్ పాకిస్థాన్‌లో జరగాల్సి ఉంది. అయితే,



అక్కడ క్రీడాకారులకు సరైన భద్రత కల్పించలేరన్న దృష్టితో ఆసియా క్రికెట్ కౌన్సిల్(ఎసిసి) అధ్యక్షుడు, బిసిసిఐ కార్యదర్శి జయ్‌షా చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీశాయి. పాక్‌లో కాకుండా తటస్థ వేదికపై అయితేనే ఆసియా కప్ ఆడ్తామని జయ్‌షా అన్నారు. జయ్‌షా కామెంట్స్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) స్పందించింది. అలా అయితే, తాము కూడా భారత్‌లో జరిగే 2023 వన్డే ప్రపంచకప్‌లో పాల్గొనబోమని, ఎసిసి నుంచి వైదొలుగుతామని పిసిబి తెలిపింది. ఈ క్రమంలోనే అనురాగ్ ఠాకూర్ పై వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో జరిగే వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌సహా అన్ని పెద్ద జట్లూ పాల్గొంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వన్డే ప్రపంచ కప్‌ను నిర్వహించే బాధ్యత బిసిసిఐదే. ఈ అంశంలో బిసిసిఐ స్పందిస్తుందన్నారు. భారత్ క్రీడలకు కేంద్రంలాంటిది. చాలా ప్రపంచ కప్‌లు ఇక్కడ నిర్వహించామని ఠాకూర్ గుర్తు చేశారు. ఇదిలా ఉండగా..అక్టోబర్ 23న ఆస్ట్రేలియాలో జరిగే టి 20 ప్రపంచ కప్‌లో పాక్‌తో భారత్ తలపడనుంది. సూపర్ 12లో భాగంగా రెండు జట్ల మధ్యా జరిగే మ్యాచ్ ఇరు దేశాల క్రీడాభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గతేడాది దుబాయ్‌వేదికగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ చేతిలో భారత్ ఓడిపోయింది.

# నవరాత్రి పూజల్లో జగనన్నను పేదలు పూజిస్తున్నారు!

## - ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 20 ప్రభాతవార్త:** నవరాత్రి పూజల్లో జనం దుర్గమ్మను పూజించినట్లు నేడు రాష్ట్రంలో మహిళలు,ప్రజలు ముఖ్యమంత్రి జగనన్నను పూజిస్తుంటే పవన్‌కళ్యాణ్, నారాచంద్రబాబునాయుడులు రెచ్చిపోయి మాట్లాడటం రాబోవు ఎన్నికల్లో డిపాజిట్లు రావనే భావంతో శాంతిభద్రతల సమస్యను



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి

సృష్టిస్తున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవటానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి దేవస్థానం పరిపాలనా భవనాల వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవన్‌కళ్యాణ్ సృష్టిస్తున్న హంగామాపై ఉప ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు.ఏపవన్ కళ్యాణ్‌ను ప్యాకేజి స్టార్ అంటే తప్పేమిటి? అని పునరుద్ఘాటించారు. ఆయన నారాచంద్రబాబునాయుడుతో ప్యాకేజి ఒప్పందం కుదుర్చుకోకుంటే విశాఖ వేదికగా ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించారు. ఆంధ్ర రాష్ట్రాన్ని విదేశాలకు అమ్మేసిన చంద్రబాబునాయుడుతో చేతులు కలపటం వెనుక అసలు రహస్యమేమిటో జనం చూస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ చంద్రబాబునాయుడు విసిరేసిన బిక్షం సీట్లలో పోటీ చేసిన విషయం వాస్తవం కదా? అని ఉప ముఖ్యమంత్రి తీవ్ర ఆరోపణలు చేసారు. నమ్మిన వారిని ద్రోహం చేసే నారాచంద్రబాబునాయుడుతో పవన్ కళ్యాణ్ దోస్తి చేసారంటే ఈయన వ్యక్తిత్వం ఏమిటో అర్థమౌతుందని ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి ప్రశ్నించారు. రంగాను పథకం ప్రకారం చంపించింది. నారాచంద్రబాబునాయుడు అనేది అప్పటిలో చర్చనీయాంశంగా మారితే పెదవి విప్పలేదే పవన్ కళ్యాన్, చెప్పులు ఒక్క పవన్‌కే కాదు. ముసలోళ్లు,ముతకోళ్లు కూడా రెండు కాళ్ళకు ఉంటాయని, వైకాపా తిరగబడితే పవన్ పరిస్థితి ఏమిటో అర్థమౌతుందన్నారు. పవన్‌కళ్యాణ్, నారాచంద్రబాబునాయుడు ఆడుతున్న డ్రామాను జనం ప్రత్యక్షంగా చూస్తున్నారని నారాయణ స్వామి వివరించారు. ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఆయన మృతికి కారకుడు చంద్రబాబు నాయుడు కాదా? అని అన్నారు. అమరావతి ప్యాకేజీల రాజధాని అని విమర్శించారు. రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు ముందు చూపు గల సిఎం జగన్మోహన్‌రెడ్డి పరిపాలనతో తమకు రాజకీయ పుట్టగతులుండవని బావించిన ప్రతిపక్షాలకు చెమటలు పడుతూ నేడు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కల్పించుటకు ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. పవన్ నారాచంద్రబాబునాయుడు తొత్తు కాదని చెప్పె ధైర్యం ఉందా? అని నారాయణ స్వామి ప్రశ్నించారు. పైగా మహిళా జాతిని అవమానపరచే విధంగా పవన్ మాట్లాడటం ఆయన విజ్ఞతకే వదలి పెట్టామని నారాయణ స్వామి అన్నారు. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని, దేవాలయాన్ని ఎందరో పరిపాలించారు. కానీ వైకాపా ఎంఎల్‌ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాలయాన్ని బంగారు మయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## వెబ్‌సైట్ ద్వారా ప్రేమ కలాపాలు

### - పెనుమూరు యువతిని మోసం చేసిన ఢిల్లీ యువకుడు

**చిత్తూరు, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** తెలుగు మార్టిమెనియల్ వెబ్‌సైట్ ద్వారా చిత్తూరు జిల్లా పెనుమూరుకు చెందిన రేవతి ఢిల్లీకి చెందిన డాక్టర్ విక్టర్ సతీష్‌కుమార్ పేరుతో పరిచయం చేసుకొని పెళ్ళిచేసుకొంటానని మోసం చేశాడు. రేవతి నుండి డాక్టర్ విక్టర్ పేరుతో సతీష్‌కుమార్ 6.5 లక్షల రూపాయలు తీసుకొని మోసం చేశాడు. డాక్టర్ విక్టర్ పేరుతో సతీష్‌కుమార్ పెనుమూరుకు చెందిన రేవతితో వాట్సాప్ ద్వారా మెసేజ్‌లు చేస్తూ పరిచయం పెంచుకొన్నాడు. తాను నెదర్లాండ్స్ దేశంలోని హాలెండ్ హాస్పిటల్‌లో డాక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్నానని, ఈ మేరకు తనను వివాహం చేసుకొంటానని నమ్మబలికాడు. తాను ఇండియాకు రావాలంటే ఇండియన్ కరెన్సీ అవసరమని చెప్పి నమ్మకం కలిగించి తాను ఇచ్చే ఇండియన్ కరెన్సీని అంతర్జాతీయ మార్కెట్‌లో పెట్టుబడిగా పెట్టి అధిక లాభాలు ఇప్పిస్తానని రేవతికి నమ్మకం కల్గించాడు. దీనిని నమ్మిన రేవతి వివిధ సందర్భాల్లో వివిధ బ్యాంకు ఖాతాల నుండి 6.5 లక్షల రూపాయల మేరకు డాక్టర్ విక్టర్‌కు పంపించింది. ఈ నేరాలకు డాక్టర్ విక్టర్ జైపూర్‌కు చెందిన అమాయకుల బ్యాంకు అకౌంట్లను వాడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో చిత్తూరు ఈస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మద్దయ్యాచ్చారి వచ్చిన కచ్చితమైన సమాచారం మేరకు నిందితుడు డాక్టర్ విక్టర్ ఢిల్లీ నుండి తిరువనంతపురంకు కేరళ ఎక్స్‌ప్రెస్ రైలులో వెళ్తున్నట్లు కచ్చితమైన సమాచారం అందింది. ఇన్స్‌పెక్టర్ మద్దయ్యాచ్చారి పెనుమూరు ఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బందితో కాట్పాడి రైల్వే స్టేషన్ చేరుకొని ఢిల్లీకి చెందిన సోదరులు ఇద్దరిని అరెస్టు చేశారు. ఈ కేసులో పోలీసులు ఆరీఫ్‌ఖాన్, ఆసీం ఖాన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## చిన్నారులకు సబ్‌కలెక్టర్ పాఠాలు

### విస్తుపోయిన ఉపాధ్యాయులు, గ్రామస్తులు

**పాలకొండ, అక్టోబర్ 20 ప్రభాతవార్త:** పాలకొండ డివిజన్‌కు కొత్తగా సబ్‌కలెక్టర్‌గా వచ్చిన నూర్ కౌమర్ ఆకస్మిక పర్యటనలతో షాకిస్తున్నారు. మండలంలోని గురువారం సుడిగాలి పర్యటనతో అధికారులకు చెమటలు పట్టించారు. గతంలో రెవెన్యూ డివిజనల్ అధికారి అయినా, కలెక్టర్ అయినా సందర్శనలు, పర్యటనలు చేసేసమయంలో ఇటు అధికారులకు చెప్పి పర్యటించేవారు. కానీ సబ్‌కలెక్టర్ మాత్రం ఆకస్మిక పర్యటనలతో డివిజన్‌లోని సమస్యలను గుర్తించేందుకు కంకణం కట్టుకున్నట్టు కనిపిస్తోంది. ముందుగా మండలంలోని చినమంగళాపురం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులతో చాలాసేపు ముచ్చటించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని పరీక్షించేందుకు టీచర్‌గా అవతారమెత్తారు. చిన్నారులను చూసి దగ్గరకు వెళ్లి బ్యాగ్‌లో పుస్తకాలను స్వయంగా తెరిచి పాఠ్యాంశాలను అడిగి జవాబులను రాబట్టారు. సబ్‌కలెక్టర్ విద్యార్థులతో పాటు నేలపైనే కూర్చుని ప్రశ్నించడం చూసి ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఒక్కసారిగా విస్తుబోయారు. అయితే చిన్నారులు మాత్రం సబ్‌కలెక్టర్‌కు సంతృప్తికరంగా తరగతిలో చెప్పిన పాఠాలు వివరించడంతో కౌమర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధునిక విధానాల్లో చిన్నారులకు నచ్చే రీతిలో పాఠాలు బోధిస్తే వెంటనే గ్రహించగలిగే సామర్థ్యం వస్తుందని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రిజిష్టర్లు, స్టాక్ సంగతి అడిగి తెలుసుకున్నారు. అలాగే పోషకపదార్థాలు ఏవేవి ఇస్తున్నారో ప్రశ్నించారు. అనంతరం అక్కడ నుండి సింగన్నవలస గ్రామంలో జరుగుతున్న భూ రీసర్వే ప్ర క్రియను పరిశీలించారు. అక్కడి రైతులు వారి ఖాతా నెంబర్ల, సర్వేనెంబర్లతో సర్వే మా ్యచ్ అవుతున్నదీ లేనిది గమనించారు. రీసర్వేపై మండల తహశిల్దార్ పి.సోమేశ్వరరావు సబ్‌కలెక్టర్‌కు మా ్యప్‌ద్వారా సంపూర్ణంగా వివరించారు. తరువాత పాలకొండ మండలం అర్దలి గ్రామంలో రీసర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ కౌమర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు ఎంతో ఉపయోగపడే సర్వే ప్రక్రియను రైతుల ఎదుట నిర్వహించాలని, ఎటువంటి అనుమానాలకు తావివ్వకుండా ప్రభుత్వ నిర్దేశించిన గడువులోగా భూసర్వేను పూర్తి చేయాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట తహశిల్దార్‌తో పాటు ఆయా గ్రామాల విఆర్ఒలు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎపిలోకి అక్రమంగా తరలిస్తున్న బంగారం, నోట్ల కట్టలు పట్టివేత

**విజయవాడ,అక్టోబరు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి లోకి అక్రమంగా తీసుకొస్తున్న 13,189 కిలోల బంగారాన్ని కస్టమ్ ్స అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వంద మంది కస్టమ్స్ అధికారులు 20 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు. విజయవాడ ఇతర ప్రాంతాల నుండి ఏపీ లోకి అక్రమంగా తీసుకొస్తున్న బంగారాన్ని కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విజయవాడ మీదుగా వెళ్ళే బస్సులు,రైళ్ళల్లో ఉదయం నుండి తనిఖీలు నిర్వహించి 13,189 కిలోల బంగారం వ్యవహారాన్ని ఛేధించినట్లు కస్టమ్స్ కమీషనరేట్ కార్యాలయం వెల్లడించింది. నెల్లూరు, ఏలూరు, కాకినాడ, సూళ్ళూరుపేట, చిలకలూరిపేటలలో ఒకేసారి ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపింది. వంద మంది కస్టమ్స్ అధికారులు 20 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించినట్లు వెల్లడించింది. చెన్నై నుండి సూళ్ళూరుపేటకు బస్సులో వస్తున్న ఓ వ్యక్తి నుండి 5 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. లెక్కల్లో చూపని రూ.4.24 కోట్ల నగదు కూడ పట్టుకున్నట్లు కస్టమ్స్ విభాగం వెల్లడించింది. స్మగ్లింగ్ చేస్తున్న బంగారంపై విదేశీ కంపెనీల గుర్తులున్నట్లు తేల్చింది. స్మగ్లింగ్‌కు సంబంధించి నలుగురిని అరెస్ట్ చేసి ఆర్థిక నేరాల కోర్టులో హాజరుపర్చినట్లు వెల్లడించింది.

# మంగళగిరిలో ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మంగళగిరి, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** తాడేపల్లి పట్టణ పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన పేద ప్రజల కోసంఏర్పాటుచేసిన సంజీవని ఆరోగ్యకేంద్రాన్ని గురువారం సాయంత్రం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. అనంతరం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నారా లోకేష్ మాట్లాడుతూ మంగళగిరిలో ఓడిపోయినా ప్రజల్లోనే ఉన్నాను. మంగళగిరి నియోజకవర్గంలో 12సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలుఅమలు చేస్తున్నామని స్వర్ణకారుల సంక్షేమం కోసం లక్ష్మీ నరసింహ స్వర్ణకార సంక్షేమ సంఘం ఏరా ్పటు చేసానని అన్నారు. నియోజకవర్గంలో పెళి ్ళళ్ళు జరిగితే పెళ్ళి కానుక ఇస్తున్నామని పురోహితులకు, పాస్టర్లకు, ఇమామ్, మౌజన్లకు పండుగ కానుకలు ఇచ్చామని అన్నారు. కోవిడ్ సమయంలో వైద్యసహాయం అందించామని మంగళగిరి, తాడేపల్లిలో అన్నా క్యాంటిన్లు ప్రారంభిచామని అన్నారు. ప్రభుత్వం చేతగాని తనం వలన రోడ్లు వెయ్యకపోతే నేను కొన్ని గ్రామాల్లో గ్రావెల్‌రోడ్డు వేశానని వికలాంగులకు ట్రై సైకిళ ్ళ,స్వయం ఉపాది కోసం 300తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు అందించామని కృష్ణానది పక్కనే ఉన్నా నియోజకవర్గంలో తాగునీటి సమస్య అలానే ఉంది. జలధార కార్యక్రమం పెట్టి ట్యాంకర్ల ద్వారా ఉచితంగా తాగునీరు అందించాం. కొన్ని గ్రామాల్లో తాగునీటి ప్లాంట్స్ ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి కార్యాక్రమం ద్వారా టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నామని మంగళగిరి యువతకు యువ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లో ఉచితంగా సాఫ్ట్‌వేర్ కోర్సుల్లో శిక్షణ ఇపి ్పస్తున్నామని అన్నారు. ఎన్టీఆర్ సంజీవని కార్యక్రమం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నామని దుగ్గిరాలలో ఎన్టీఆర్ సంజీవని వైద్యరథం, మంగళగిరి, తాడేపల్లిలో ఎన్టీఆర్ ఎసంజీవని వైద్య కేంద్రాలు ఏర్పాటుచేశామని అన్నారు. ఇప్పటికి 10వేల మంది పేదలకు వైద్య సహాయం అందించామని త్వరలో 15రోజులకు ఒకసారి మా నాయకులను ఇంటికి పంపి బిపి, షుగర్ కి మందులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో పేదలకు 10వేల ఇళ్ళుకట్టాల్సిన అవసరంఉంది .తాడేపల్లి గంజాయికి అడ్డగా మారినా చర్యలుల్లేవు, గంజామి మత్తులో మృగాళ్ళు కృష్ణానది ఒడ్డున మహిళను అత్యాచారం చేశారు. ఇప్పటివరకు ఆ కుటుంబానికి న్యాయం చేయలేదని అన్నారు. రైల్వే భూముల్లో ఇళ్ళు నిర్మించుకున్న పేదలకు అక్కడే పట్టాలు ఇస్తానని హామీ ఇచి ్చ ఆర్కేఎందుకు మాట తప్పారు. ఎమ్మెల్యే ఆదేశాలతోనే వారికి నోటీసులు ఎందుకు వెళ్ళాయి గెలిచిన వెంటనే యూ1 జోన్ ఎత్తేస్తాం అన్నారు. ఇప్పుడు 2శాతం పన్నుకట్టాలి అని వేదిస్తున్నారు. పవన్ వ్యాఖ్యల్లో తపే ్పముంది? మహిళల్ని అగౌరవపరుస్తూ వైసీపి నేతలు మాట్లాడినప్పుడు సీఎం చర్యలు తీసుకోకపోగా... నవ్వుతూ ఎంజాయ్ చేశారు. టిడిపి, జనసేన కలసి ప్రజాసమస్యలపై పోరాడతామని అన్నారు. టిడిపి ప్రభుత్వం ఉన్న ప్పుడు లోకేష్ దస్‌పల్లా భూము లు కొట్టే ్శాడు అని ఆరో పణలు చేశారు.



దస్పల్లా భూము లపై సిబిఐ ఎంక్వైయరీ వేసే దమ్ము జగన్‌రెడ్డికి ఉందా జగన్ కోరిక, డిమాండ్స్ మేరకే మేము అమరావతిని రాజధానిగా ఎంపికచేశాం. ఇప్పుడు ఆయన మాట తప్పి, మడమ తిప్పాడు. వైసీపీ ఎంపి అమరావతి రైతులకు చెప్పుచూపించి దాడా చేయించాడు. ఆ ఎంపికీ ఒళ్ళు బలిసింది. అలాగే దాడి చెయ్యాలి అనుకుంటే చంద్రబాబు పై మాట్లాడిన మాటలకు జగన్ హైదరాబాద్ నుండి ఆం ధ్రాలో అడుగు పెట్టేవాడా? పాదయాత్ర చెయగలిగేవాడా? రైతులను అవమానించిన వారికి శాపం తగలడం కాయం, ఇసుక, అక్రమ మద్యం దందాలో జగన్ దోపిడి రోజుకి నాలుగు కోట్లు విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, జంగాల సాంబశివరావు, మంగళగిరి రాము. జుంజు మరియదాస్, దానబోయిన సుందర్‌రావు యాదవ్, తమ్మిశెట్టి జానకీదేవి, పోతినేని శ్రీనివాసరావు, ఆకుల జయసత్య, ఇట్టా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

# రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### - 25 కంపెనీలతో 2వ విడత జాబ్‌మేళా - యువకులకు మంచి అవకాశం

### - రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్

**యర్రగొండపాలెం, అక్టోబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య లేకుండా చూడాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రపగ్గాలు చేపట్టిన వెంటనే యువతపై ప్రత్యేక దృష్టి సారించారని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ఒకేసారి 4లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో గురువారం 2వ విడత జాబ్ మేళా కార్యక్రమన్ని బీఆర్‌అంబేడ్కర్, బాబూజగ్జీవన్‌రాం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాల కార్యక్రమాన్ని స్కిల్‌డవలప్‌మెంట్ జిల్లా అధికారి ఆర్ లోకనాదం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా మంత్రి సురేష్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధి కార్యాలయం, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, డీఆర్‌డీఏ-సీడప్, రూడ్‌సెట్, మెస్‌మా వారు ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయడం సంతోషకర మన్నారు. జీవితం నేర్పిన అనుభవం చాలా గొప్పదని, చదువే కాకుండా నైపుణ్యత అవసరమని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చెప్తున్నారని, ప్రతి ఒక్కరు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నది ఆయన ధ్యేయమని అన్నారు. జిల్లాలో పూర్తిగా వెనుకబడిన ప్రాంతంమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఉన్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళాను ఏర్పాటు చేశామని ఈ అవకాశన్ని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. నేడు ఈ జాబ్‌మేళాలో 27మంచి కంపెనీలు పాల్గొన్నాయని, ఈ కంపినీల ద్వారా సూమారు 2,500లకు పై బడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఇంటర్వ్యూల సమయంలో యువత తమలో దాగిఉన్న సృజనాత్మకతను బయట పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరి నైపుణ్యతను బట్టి ఉద్యోగ అవకాశాలు వస్తుంటాయని అయన అన్నారు. అన్నిరంగాల్లో మహిళా అభ్యర్థినీలు ఎక్కువగా ఉద్యోగాలు సంపాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేదు మాదవన్, డీఆర్‌డీఏ పీడీ బాబురావు, మార్కాపురం డీఎల్‌డీవో బీ.వీ.ఎన్. సాయి కుమార్, మార్కెట్ యాడ్ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, యంపిపిలు దొంతా కిరణ్‌గౌడ్, కోట్ల సుబ్బారెడ్డి, బెజవాడ పెద్దగురవయ ,జడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, నాయకులు రెంటపల్లె సుబ్బారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఈ రాజశేఖరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జర్మనీతో ఎపి ఉన్నత విద్యా ప్రతినిధి బృందం చర్చలు

### - ఎంప్లాయిమెంట్ లింక్డ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో ఏపి విద్యార్థులకు అవకాశాల కల్పన

**అనంతపురం, అక్టోబర్ 20 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ నుంచి 18 మంది సభ్యులతో కూడిన అకడమిక్ అలయన్స్ మిషన్-17 అక్టోబర్ 2022 (సోమవారం) ఎపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొ.కె.హేమచంద్రారెడ్డి నేతృత్వంలో జర్మనీకి వెళ్లిన విషయం తెలిసిందే. ఈ బృందం జర్మనీలోని బెర్లిన్‌లోని స్టెయిన్ బీస్ విశ్వవిద్యాలయం అధికారులతో పలు అంచాలను చర్చిచారు. జర్మనీలోని స్టెయిన్‌బిస్ యూనివర్సిటీ అందించే ఎంప్లాయిమెంట్ లింక్డ్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థులను చేర్చుకునే విధానాలపై కూడా చర్చించినట్లు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, జర్మనీలోని స్టెయిన్ బీస్ విశ్వవిద్యాలయం మధ్య సహకారాన్ని మరిన్ని అవకాశాలపై కూడా వారు చర్చించినట్లు వారు తెలిపారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈ చైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి ఎపిఎస్‌సిహెచ్‌ఈ యొక్క విజయాలు, మొదటి రకం కార్యక్రమాలను అందించారు. జర్మనీతో కలిసి పని చేయడంలో ఆంధ్ర ప్రదేశ్ దృక్పథాన్ని కూడా ఆయన అందించారు. ఎపిఎస్‌సిహెచ్‌ఈ సాధించిన విజయాల గురించి తెలుసుకుని యూనివర్సిటీ అధికారులు ఆశ్చర్యపోయినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సరైన దిశలో పయనిస్తోందని కితాబు ఇచ్చినట్లు సమాచారం. ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ గోల్స్, క్వాలిటీ అష్యూరెన్స్ సెల్, ఎపి హయ్యర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు, కమ్యునిటీ డెవలప్‌మెంట్ బోర్డు, స్టేట్ రీసెర్చ్ బోర్డ్, రీజనల్ క్లస్టర్ గ్రూప్స్ మొదలైన వాటి గురించి వారు మొదటి సారి విన్నట్లు తెలిపారు. గ్రీన్ టెక్నాలజీస్‌లోని కార్యకలాపాలపై ప్రదర్శిన సైతం నిర్వహించారు. హైడ్రోజన్ ఎనర్జీలో పరిశోధనలను ప్రోత్సహించేందుకు గ్రీన్ ఎనర్జీపై సహకరించుకోవడానికి రెండు పార్టీలు అంగీకరించాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని సాంకేతిక విశ్వవిద్యాలయాలలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని స్థాపించడానికి జర్మనీకి చెందిన డిఎస్ఈ కన్సార్టియంతో ఎపిఎస్‌సిహెచ్‌ఈ ఒక అవగాహన ఒప్పందాన్ని సైతం కుదుర్చుకుంది. ఈ ఎంఓయు సంతకం క్లీన్ టెక్నాలజీస్‌పై జర్మన్-ఇండియన్ అలయన్స్ ఏర్పాటుకు సహకారాన్ని పెంచుతుందన్నారు. ఎపిఎస్‌సిహెచ్ఈతో ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేయడం గౌరవంగా భవిస్తున్నట్లు యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బేర్‌ట్రామ్ లోహ్‌ముల్లర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రభుత్వం మధ్య సహకారం యొక్క సాధ్యమైన రంగాలపై చర్చించడానికి బాడెన్-వుర్టెంబెర్గ్ ఇంటర్నేషనల్ టాలెంట్, యూనివర్సిటీ సర్వీసెస్ హెడ్ సోంజాదూబేతో ఆంధ్రప్రదేశ్ నుంచి అకడమిక్ అలయన్స్ మిషన్ సభ్యులు సమావేశమయ్యారు. బాడెన్-వుర్టెంబర్గ్, జర్మనీ, అంతకు ముందు, జర్మనీలోని బాడెన్-వుర్టెంబర్గ్ ప్రభుత్వం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలతో అవగాహన ఒప్పందాలను కుదుర్చుకుందని తెలిపారు. బాడెన్-వుర్టెంబర్గ్ రాష్ట్రం ఆవిష్కరణల భూమి అన్నారు. ఎపిఎస్‌సిహెచ్ఇ 553 ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇంక్యుబేషన్, స్టార్ట్-అప్ సెంటర్‌లను (ఇఐఎస్‌సిఎస్) ఆంధ్రప్రదేశ్ అంతటా హెచ్‌ఇఐలలో హ్యాండ్‌హోల్డింగ్ విద్యార్థులు కాబోయే వ్యవస్థాపకులుగా మార్చడానికి ఏర్పాటు చేసింది. ఎపిఎస్‌సిహెచ్ఇ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి బాడెన్-వుర్టెంబర్గ్ ప్రభుత్వంతో సహకరిస్తోంది. బాడెన్-వుర్టెమ్‌బెర్గ్ ఇంటర్నేషనల్ టాలెంట్ అండ్ యూనివర్సిటీ సర్వీసెస్ హెడ్ సోంజాదుబే, ఆంధ్రప్రదేశ్‌లో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి వర్చువల్‌గా తన సహాయాన్ని అందించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌సిహెచ్ఈ చైర్మన్ ప్రొ.కె.హేమం ద్రారెడ్డి, ఎపి ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, జెఎన్‌టియు (కాకినాడ) వైస్ ఛాన్సలర్ జివిఆర్.ప్రసాదరాజు, జెఎన్‌టియు విసి (అనంతపురం) రంగజనార్ధన్, శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం కె.రాజారెడ్డి, ఎస్‌పిఎంవివి విసి డి.జమున, యోగివేమన విశ్వవిద్యాలయం విసి ఎం.సూర్యకళావతి, జర్మన్ వర్సిటీ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ వివిఎన్ రాజ్ బృందంలో ఉన్నారు.



ఎంఒయును చూపుతున్న జర్మనీ యూనివర్సిటీ, ఎపి ఉన్నత విద్యా ప్రతినిధుల బృందం సభ్యులు

# అధికారం కోసం కలిసొచ్చే పొత్తు జనసేన, టిడిపి కలయికపై ఊహాగానాలు

**సచివాలయం, అక్టోబర్20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి జనసేన కలయిక కలిసొచ్చే పొత్తు అని రాజకీయ విశ్లేషకులు పలువురు నాయకులు భావిస్తున్నారు. చంద్రబాబు తెలుగుదేశం పార్టీ అధినేతగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఎన్నికలకు వెళ్లిన ప్రతిసారీ పొత్తుల భాగస్వామ్యంలోనే ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకున్నట్టు తెలుస్తుంది. 1999లో భాజాపాతో కలిసి ఎన్నికలకు వెళ్లటం అప్పటి దేశ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ నాయకత్వానికి ఏపీలో ఉన్న ఓటర్లు కూడా స్వాగతించడం కలిసొచ్చింది. దీంతో దేశంలో భాజాపా రాష్ట్రంలో తెలుగుదేశం అధికారం సాధించారు. ఆ సందర్భంలో రెండేళ్ల తరువాత ముందుగా భాజాపా కేంద్ర మంత్రివర్గంలో ఉన్న టీడీపీ కేంద్ర మంత్రులను రాజీనామా చేయించడం ద్వారా చంద్రబాబు, భాజాపా భాగస్వామ్యాన్ని వ్యతిరేకించారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఒంటిరిగా ముందుస్తు ఎన్నికలకు వెళ్లిన టీడీపీ అప్పటి ఉమ్మడి ఏపీలో రాజశేఖర్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. అనంతరం 2009లో జరిగిన త్రిముఖ పోటీలో కాంగ్రెస్ చేతిలో వరుసగా రెండోసారి ఓటమిపాలవ్వడం మూడో పార్టీగా ప్రజారాజ్యం పార్టీకి 18 శాతం ఓట్లు వచ్చినప్పటికీ అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ సారధ్యంలోని కాంగ్రెస్ పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. ఈ సందర్భంలో తెలంగాణ ఉద్యమం బలపడడం కేంద్రంలో వరుసగా రెండు సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఆంధ్రప్రదేశ్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించడం జరిగింది. 2014లో ప్రత్యేకాంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్నికల్లో జాతీయ పార్టీ భాజాపాతో కలిసి ఉమ్మడిగా ఎన్నికలకు వెళ్లడం అప్పటికే కొత్తగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కూడా టీడీపీకి మద్దతు పలకడంతో ప్రస్తుతం అధికారంలో ఉన్న వైఎస్సార్ సీపీపై విజయం సాధించి ముఖ్యమంత్రిగా పరిపాలన సాగించారు. 2014 నుంచి 2019 మధ్య కాలంలో కేంద్రలోని అధికార భాజాపాతో వచ్చిన ఇబ్బందులు కారణంగా ఆపార్టీని విభేదించింది. దీంతో 2019 ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగానే ఎన్నికలకు వెళ్లడం



జనసేన, బీజేపీతె పాటు ప్రతిపక్షపార్టీగా ఉన్న వైఎస్సార్ పార్టీ బరిలో ఉండడంతో ఏకైక పెద్ద పార్టీగా 175కు 151సీట్లు గెలిచి వైఎస్సార్ సీపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. ఆ ఎన్నికల్లో 39 శాతం ఓట్లు వచ్చినప్పటికీ 23 సీట్లుతో ప్రతిపక్ష హోదాని అతి కష్టం మీద టీడీపీ నిలబెట్టుకుంది. 2019 నుంచి అధికారాన్ని వైఎస్సార్ సీపీ ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందంటూ రాష్ట్రంలోని అన్ని విపక్ష పార్టీలు ముక్తకంఠంతో వ్యతిరేకించడం జరుగుతుంది. ప్రారంభం నుంచి జనసేన నేత పవన్ కళ్యాణ్ అధికార పక్షాన్ని గద్దెంక్కించేందుకు వెనకాడబోమని స్పష్టం చేస్తున్నారు. అయితే కేంద్రంలోని బీజేపీతో కలిసి 2024 ఎన్నికల్లో పోటీ చేస్తానని రాష్ట్ర ప్రజలందరికీ సంకేతాలు ఇచ్చినప్పటికీ గత వారం రోజులుగా జరుగుతున్న రాజకీయ పరిణామాలు చూస్తుంటే ప్రతిపక్ష టీడీపీ అధినేతతో చర్చలు జరపడంతో రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలసి ఎన్నికలకు వెళితే అధికారం చేపట్టే అవకాశం లేకపోలేదని టీడీపీ నాయకులతో పాటు పలు రాజకీయ విశ్లేషకులు తమ అభిప్రాయాలను వెలువరిస్తున్నారు.

# బాణాసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని బాణాసంచా విక్రయదారులు తప్పనిసరిగా సంబంధిత శాఖలను నుంచి అనుమతులు తీసుకోవాలని చేబ్రోలు ఎస్సైలు సత్యనారాయణ, వెంకటాద్రి కోరారు. ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచా



విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలుకు చెందిన వేమూరి గణేష్‌బాబు అనే వ్యక్తి ఎటువంటి అనుమతులు లేకకుండా బాణా సంచా నిల్వ చేసి విక్రయాలు జరుపుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో గణేష్‌బాబు వద్ద అనుమతలు లేకుండా సుమారు రూ.10వేలు విలువచేసే బాణా సంచా ఉన్నట్లు గుర్తించారు. బాణా సంచా సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసు, ఫైర్, రెవెన్యూ శాఖల నుంచి అనుమతులు తప్పనిసరిగాతీసుకోవాలన్నారు.

# ఎన్జీ రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** రైతు జన బాంధవుడు, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసిన ఆచార్య ఎన్జీరంగా 122వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు కమిటి సభ్యులు తెలిపారు. నిడుబ్రోలు జరిగిన సమావేశంలో కమిటి సభ్యులు పలు నిర్ణయాలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆచార్య ఎన్జీ రంగా కమిటి సభ్యులు

తీసుకొన్నారు. నవంబరు 7వ తేదీన నిడుబ్రోలు ఆచార్య ఎన్జీ రంగా ఇంటి వద్ద జరిగే వేడుకలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వ్యవసారంగంలో కృషిచేసిన పలువురికి సన్మాన కార్యక్రమాలు నిర్వహించేందుకు కమిటి నిర్ణయం తీసుకొంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, డాక్టర్ ఎలమంచిలి శివాజి, వడ్డేశోభనాద్రీశ్వరరావు, డాక్టర్ సంధ్యారాణి, శ్యాంసుందర్, శివాజీ గౌత్‌లను ఆహ్వానించనున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో రంగా కమిటి సభ్యులు కిషోర్‌బాబు, నన్నపనేని ప్రభాకరరావు, ఆకుల జానకిబాబు, బొద్దులూరి రంగారావు, కొసరాజు వెంకట్రాయుడు, గోగినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపరిహారం పొందేందుకు పంట నమోదు తప్పనిసరి

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు రైతులు నష్టపరిహారం పొందాలంటే తప్పని సరిగా పంట నమోదు, ఈకెవైసీ చేయించుకోవాల్సిందేనని వ్యవసాయ సహాయ సంచాలకు రాలు సిహెచ్ తిరుమలాదేవి అన్నారు. మండల పరిధిలోని దండమూడి, ఆరెమండ గ్రామాల్లో పంట నమోదుకు సంబంధించిన రికార్డులను గురువారం ఆమె



స్వయంగా పీల్డ్‌మీదకు వెళ్ళి పరిశీలించారు. పంట నమోదు కార్య క్రమం పూర్తయిన సందర్భంలో కిందిస్థాయి సిబ్బంది ఏ మేరకు పంట నమోదు, ఈకెవైసీ చేశారో పరిశీలించేందుకు సూపర్ చెక్ కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాలను ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే వైకాపా ధ్యేయం

**పొన్నూరు, అక్టోబరు 20,ప్రభాతవార్త:** మహిళా సాధికారతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి గడప గడపకు తిరిగి ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధి గురించి వివరించారు. అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వాలంభన సాధించనప్పుడే ఆ కుటుంబం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య,ఆ వార్డు నాయకులు తదితరులు

నిలదొక్కుకుంటుందని పథకాలన్ని మహిళల పేర్లమీదనే అందజేస్తున్నారన్నారు. దేశంలో 85శాతం ఉన్న పేదలకు న్యాయం చేసేందుకే పథకాల లబ్దిని నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి బటన్ నొక్కి పంపుతున్నారు. విశ్వసనీయతకు, పాదర్శకతకు నిదర్శనంగా ఈ ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వాలు చేసింది తక్కువ ప్రచారం ఎక్కువ అన్న రీతిగా వ్యవహరించిందన్నారు. టిడిపి ప్రభుత్వం పేదలను విస్మరించి ధనికులకు, సంపన్నులకు పెద్ద పీట వేసి వారిని బలోపేతం చేసిందన్నారు. మూడు ప్రాంతాలు బలోపేతం కావాలనే ఉద్దేశంతోనే పరిపాలన వికేంద్రీకరణకు జగన్మోహనరెడ్డి మూడు రాజధానులు అభివృద్ధికి కంకణం కట్టారన్నారు. రాష్ట్ర ప్రజలంతా జగన్మోహనరెడ్డి ఆలోచనా విధానానికి మద్దతు పలకాలని కోరారు. టిడిపి నాయకులు అమరావతిని భ్రమరావతిగా మార్చారన్నారు. ప్రస్తుతం టిడిపి కనుసన్నల్లోనే అమరావతి రైతుల పాదయాత్ర సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక సంక్షేమం అంటే ఏ విధంగా అమలు చేసి చూపించారన్నారు. నేడు దేశం మొత్తం జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టి పథకాలను, సంస్కరణలను అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ జగన్మోహనరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాథ్, మునిసిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, ట్రైడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), ముస్లీం మైనార్టీ యూత్ నాయకుడు షేక్ సైఫుల్లా, షేక్ వలిబాషా, ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, గోవాడ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీకమాస ఏర్పాట్లపై ఆలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం

**పెదకాకాని. అక్టోబర్20,ప్రభాతవార్త:** పెదకాకాని శివాలయంలో కార్తీకమాసము పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థము తీసుకొనవలసిన ఏర్పాట్లపై దేవస్థాన సహాయకమీషనరు యస్.శ్రీనివాస రెడ్డిదేవస్థాన ఆర్చకస్వాములు,వేదపండితులు, కార్యాలయ సిబ్బందితో కార్యలయము నందు ప్రత్యేక సమావేశం నిర్వహించినారు, కార్తీకమాసములో భక్తులకు దర్శనము, అభిషేకములు,క్యూలైనలు,ప్రసాతములు తదితర ఆంశములపై సిబ్బందికి సహాయకమిషనర్ పలు సూచనలు చేసినారు,భక్తులకు దర్శనము మరియు అభిషేకములు జరిపించుకొనుటకు



ప్రత్యేక క్యూలైనులు ఏర్పాటుచేసినట్లు,ఆలయం ప్రాంగణములో కార్తీకమాస దీపారాధనలు చేసుకొనుటకు ఏర్పాట్లు చేస్తునట్లు ఆలయ సహాయకమీషనర్ యస్.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

# టెన్త్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతి

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** ప్రతిభ కలిగిన పిల్లలు పేదరికంలో ఉండి విద్యనభ్యసించే అవకాశం కోల్పోతారో వారికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ అండగా ఉండి సహకరిస్తుందని ఫౌండేషన్ ఛైర్మన్ షేక్



జాన్‌సైదా అన్నారు. గురువారం మండలంలోని బొప్పూడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్షలలో మెరిట్ సాదించిన విద్యార్థులకు నగదు బహుమతులు అందచేశారు. 550 మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ 10వేల రూపాయిలు, 500 మార్కులు పైన వచ్చిన 6మంది విద్యార్థులకు రూ5వేలు వంతున అందచేశారు. పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని సైరాభానుకు రూ 7వేలు నగదు అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, గొంటు శ్రీనివాసరెడ్డి, తోట లక్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొప్పూడి వెంకటేశ్వర్లు, గుత్తా కోటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు 'చౌదరయ్య' విద్యార్థుల ఎంపిక

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** గుంటూరు బ్రహ్మనందరెడ్డి స్టేడియంలో ఇటీవల జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 బాలికల విభాగంలో చౌదరయ్య పాఠశాలకు చెందిన ఈ హేమసాయి, యండి ఆసియా, షాట్‌పుట్ విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు



ఎంపికఅయ్యారు. అదేవిధంగా అండర్ 14 బాలుర విభాగంలో ఆర్ పవన్‌నాయక్ జావాలిన్‌లో ద్వితీయ స్థానం, అండర్ 16 బాలికల విభాగంలో రుపాలిత పాత్ర జావాలిన్‌లో ప్రథమ స్థానం సాధించింది. బాలుర విభాగంలో సోమేశ్వర్ డిస్కస్‌త్రోలో. అజయ్ లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికఅయ్యారు. వీరందరిని గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో స్కూల్ కరస్పాండెంట్ పేర్ని వీరనారాయణ, డైరక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ బాష, పిఈటి రాజు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# కనపర్రు సచివాలయంలో భూరీసర్వేపై రైతులకు అవగాహన

**నాదెండ్ల, అక్టోబరు20,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామ సచివాలయంలో గురువారం రైతులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిధిగా మండల తహాశీల్దార్ ఎవి రమణ పాల్గొని రైతులకు రీ సర్వేపై అవగాహన కలిగించటంతో పాటు వారు చేస్తున్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాల సిబ్బందికి టైం స్కేల్ అమలుపట్ల హర్షం

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** మండలంలోని కస్తూరిబా గాంధి పాఠశాల సిబ్బందికి మినిమం టైంస్కేల్ అమలు పట్ల యస్‌టియు హర్షం వ్యక్తం చేసింది. గురువారం సాయంత్రం యస్‌టియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి కృషిమేరకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సెప్టెంబరు 15వతేది నుంచి మినియం టైంస్కేల్ అమలు చేయాలని అధికారులను ఆదేశించడం పట్ల హర్షం వెలిబుచ్చారు. ఈ సమావేశంలో యస్‌టియు నాయకులు మేకల కోటేశ్వరరావు, షేక్ జమీర్‌భాష, వినుకొండ అక్కయ్య, ఈ అంకమ్మరావు, పి సాగర్‌బాబు, వెంకటస్వామి ఎడుకొండలు,జయప్రకాష్, ఫరీసా తదితరులు పాల్గొన్నారు.

# యోగి వేమన జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వినతి

**యడ్లపాడు, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** ప్రజా కవి, సంఘసంస్కర్త విశ్వదాభిరామ వినురవేమ అనే మాట వినని తెలుగు వాడు ఉండడు. అటువంటి ప్రజాకవి జనవరి 19వ తేది యోగి వేమన జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతున్నామని కొండవీడు అభివృద్ధి కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి గురువారం రాష్ట్ర అటవీ శాఖా మాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని తాడేపల్లి అయన నివాసంలో కలసి వినతి పత్రం అందజేయటం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చరిత్ర కలిగిన కొండవీడు కోట ప్రాంతములో ప్రస్తుతం జరుగుతున్న



అభివృద్ధి కార్యక్రమాలను వివరించటం జరిగిందని, కొండవీడు కోటను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొండవీడు అభివృద్ధికి కృషిచేయాలని కోరటమైందని తెలిపారు.

# నగరపాలక సంస్థ కార్మికులకు ఇన్సూరెన్స్ బాండ్లు పంపిణీ

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 20, ప్రభాతవార్త :** కార్మికుల సంక్షేమానికి నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు.గురువారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నగర పాలక సంస్థలో ఆప్కాస్ విధానంలో ప్రజారోగ్య,ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 3వేల మంది కార్మికులకు ఇన్సూరెన్స్ బాండ్స్ పంపిణీ కార్యక్రమం నగర మేయర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ,ప్రజారోగ్యం కోసం ప్రాణాలను ఫణ్ణంగా పెట్టి పనిచేసే కార్మికులకు రాష్ట్రంలో ఏ నగరపాలక సంస్థలో లేని విధంగా ఇన్సూరెన్స్ చేయించి,వార్షిక ప్రీమియం కూడా నగర పాలక సంస్థ చెల్లించుట జరిగిందన్నారు.ప్రమాదవశాత్తు కార్మికులు మరణిస్తేవారి కుటుంబానికి నగర పాలక సంస్థ తరుపున పూర్తి అండగా ఉంటున్నామని,ఇన్సూరెన్స్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడం జరుగుతుందన్నారు.కార్మికులు కూడా నగర పరిశుభ్రతకు,స్వచ్ఛ సర్వేక్షణ్ 2023లో గుంటూరు నగరం మొదటి 20లోపు ర్యాంకు సాధించేలా కృషిచేయాలన్నారు.ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ,కార్మికుల శ్రేయస్సు కోసం ఎక్కడా లేని విధంగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు.ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ నగర ప్రజల ఆరోగ్యం మరియు పారిశుద్య కార్మికుల పనితీరుపై ఉంటుందని కార్మికులకు మెరుగైన సేవలందిస్తున్న నగర పాలక సంస్థకు అభినందనలు అన్నారు.కమీషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ డిప్యుటీ మేయర్ వనమా బాల వజ్రబాబు కౌన్సిల్లో కార్మికులకు ఇన్సూరెన్స్ అమలు చేయాలని చేసిన ప్రతిపాదనను మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందన్నారు.కార్మికుల పాలసీలకు వార్షిక ప్రీమియంలు నగర పాలక సంస్థే చెల్లిస్తుందన్నారు.వీటి ద్వారా కార్మికుల సాధారణ మరణానికి రూ.2లక్షలు,ప్రమాద వశాత్తు మరణానికి రూ.12లక్షలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు.ఎమ్మెల్యే మహ్మద్ ముస్తాఫా మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా కార్మికులకు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించడం ద్వారా వారి కుటుంబాలకు అండగా నిలిచిన ఘనత గుంటూరు నగర పాలక సంస్థకు దక్కుతుందన్నారు.ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వంతోపాటు గుంటూరు నగరపాలక సంస్థ కూడా శ్రద్ధ చూపడం అభినందనీయమన్నారు.డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు,డిప్యూటీ మేయర్ షేక్ సజీల లు మాట్లాడుతూ కార్మికులకు ఇన్సూరెన్స్ కల్పించిన పాలకవర్గంలో తాము భాగస్వామ్యం అయినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.అనంతరం సచివాలయాల వారీగా మెరుగైన పారిశుద్యం కోసం కృషిచేసిన కార్మికులకు సన్మానం చేసి,ఇన్సూరెన్స్ బాండ్లను,అభినందన పత్రాలను అందించి వారి సేవలకు సెల్యూట్ చేశారు.రెగ్యులర్ కార్మికులకు యూనిఫారం,పనిముట్లు అందించారు.కార్యక్రమంలో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి రామాంజనేయులు,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,ఇన్‌చార్జ్ అదనపు కమీషనర్ శ్రీనివాసరావు,డిప్యూటీ కమీషనర్లు వెంకటకృష్ణయ్య,యూనియన్ చీఫ్ మేనేజర్ బ్రహ్మానందరావు,ఎంహెచ్‌ఓ భాను ప్రకాష్,బయాలజిస్టు మధుసూదన్,విఎస్‌పిఎస్ ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు,ఎస్‌ఎస్‌లు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌కు అండగా నిలవాలి

## 17వ వార్డులో 'గడప గడపకు మన ప్రభుత్వం'లో మంత్రి రజనీ

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** పట్టణంలోని 17వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని



రాచుమల్లు నగర్‌లో గడప గడపకు కార్యక్రమంలో మహిళకు బుక్‌లెట్ అందిస్తున్న మంత్రి విడదల రజిని

మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల కాలంలో సిఎం జగన్ చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా స్థిరపడి మంచి జీవనం కొనసాగిస్తున్నారన్నారు. వైయస్‌ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా అన్నిరకాల జబ్బులు ప్రభుత్వ ఆసుపత్రులలో విలేజ్‌క్లినిక్‌లలో ఉచితంగా వైద్యం అందించటంతోపాటు మందులు కూడా ఇస్తున్నారన్నారు. అన్ని విధాల బడుగు, బలహీన వర్గాలకు అండదండలుగా ఉంటున్న ముఖ్యమంత్రి జగనన్నకు రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని మంత్రి విడదల రజిని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాదం, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వార్డ కౌన్సిలర్ పుల్లగూర అనురాధ, వార్డు ఇన్‌చార్జి ఊసా రమేష్, వైసిపి నాయకులు మోషే, బేరింగ్ మౌలాలి, వేటపాలెం సుభాని, బొల్లెద్దు చిన్నా, నతానీలు, కొమ్మతోటి శ్రీను, కొమ్మతోటి రవి, ఎసోబు, పౌలు, వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అవనిగడ్డలో సిఎం జగన్‌కు స్వాగతం పలికిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** కృష్ణజిల్లా అవనిగడ్డలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి హెలిప్యాడ్ వద్ద కృష్ణ, యన్‌టిఆర్‌జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో 22 ఎ(1) కింద ఉన్న నిషేదిత జాబితానుంచి డీనోటిఫై చేసిన భూముల క్లియరెన్స్ పత్రాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అందించారు.



# ప్లాస్టిక్ వాడకం నిషేధం ప్రకటనలకే పరిమితం

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** ప్లాస్టిక్ నిషేదంపై అధికారుల హడావుడి ప్రకటనలకే పరిమితమైందని టిడిపి మైనారిటి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు షేక్ జమాల్‌భాష అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కమీషనర్‌గా ఉన్న అదికారి కొత్తగా వచ్చిన సందర్భంలో పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుతానని పదే పదే చెప్పారు. కానీ అది పట్టణంలో అమలు కావటంలేదని ఆయన



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

విమర్శించారు. ప్లాస్టిక్ కవర్లు వాడుతున్న వారిపై కూడా ఎలాంటి చర్యలు అధికారులు తీసుకోకపోవటం వల్లనే వాటి వాడకం కొనసాగుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జూనియర్ యన్‌టిఆర్ అభిమానులు చంద్రబాబుకు నిరసన తెలిపారని వైసిపి నాయకులు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. వారు ప్రచారం చేసే అసత్యాలను, అబద్దాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన అన్నారు. ఇకనంచి అయినా వాస్తవాలు మాట్లాడాలని వైసిపి నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు కొండా వీరయ్య, షేక్ జానీభాష, మద్దుమాల రవి, షేక్ అజారుద్దీన్, బి చిననాయక్, పిల్లికోటి పాల్గొన్నారు.

# పవన్‌కళ్యాణపై మంత్రి రజనీ వ్యాఖ్యలకు రాజారమేష్ ఖండన

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ల చీకటి ఒప్పందాలు బయటపడ్డాయని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని విమర్శించటాన్ని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి తోట రాజారమేష్ ఖండించారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి 3 రాజధానుల మీద



మాట్లాడుతున్న జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్

రిఫరెండంగా రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్‌చేశారు. నియోజక వర్గంలో విషజ్వరాల బారినపడి ప్రజలు, పిల్లలు అల్లాడి పోతుంటే స్థానిక ఎమ్మెల్యే అయిన రజిని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి ఇంతవరకు అదికారులతో ఒక్క సమీక్ష కూడా పెట్టకపోవటం విడ్డూరంగా ఉందన్నారు. పవన్ కళ్యాణపై మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసిపి నాయకులు అసభ్యపదజాలంతో దూషించనప్పుడు మీరు ఎందుకు ఖండించలేదని మంత్రిని ప్రశ్నించారు. మీకు ఒక న్యాయం, మాకు ఒక న్యాయమా అని అన్నారు. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో జనసేన కార్యకర్తలను మంత్రి రోజ రెచ్చగొట్టినదానిని మీరు ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, మునీర్‌హసన్, లీలాకిషోర్, తోట రామాంజనేయులు పాల్గొన్నారు.

# ఇద్దరు కౌన్సిలర్లకు మంత్రి రజనీ పరామర్శ

**చిలకలూరిపేట,అక్టోబరు20,ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురిఅయిన ఇద్దరు మహిళా వైసిపి కౌన్సిలర్లను గురువారం సాయంత్రం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి పరామర్శించారు. 12వ వార్డు కౌన్సిలర్ యడ్ల ఇందిర ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు. అదేవిధంగా 33వ వార్డు కౌన్సిలర్ కొచ్చెర్ల విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యానికి గురిఅయ్యారు. అదేవిధంగా 12వ వార్డుకు చెందిన వైసిపి నాయకుడు సాతులూరి రాజు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నారు. కాగా వారి నివాసాలకు మంత్రి విడదల రజిని వెళ్లి వారిని పరామర్శించి ధైర్యం చెప్పారు. మంత్రితోపాటు మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాదం, మాజీ ఛైర్మన్ బొల్లెద్దు చిన్నా, వైసిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# 'చెకుముకి సంబరాలు' కరపత్రాల ఆవిష్కరణ

**చిలకలూరిపేటటౌన్,అక్టోబరు20,ప్రభాతవార్త:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సంబరాలు ఈ నెల 28వ తేదినుంచి ప్రారంభం అవుతాయని చిలకలూరిపేట మండల విద్యాశాఖాధికారి కె లక్ష్మి గురువారం తెలిపారు. స్థానిక ఆర్‌వియస్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో చెకుముకి సంబరాల కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో ఈనెల 9వ తేదిన



8,9,10 తరగతుల విద్యార్థులచే చెకుముకి టెస్ట్ రాయించవలసి ఉంటుందన్నారు. మండల స్థాయిలో నవంబర్ 18వ తేదిన చెకుముకి టెస్ట్ నిర్వహిస్తామన్నారు. హైస్కూల్ ఉపాధ్యాయులు తమ విద్యార్థులచే తప్పకుండా చెకుముకి టెస్ట్‌ను రాయించి వారికి సైన్స్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, జెవివి సభ్యులు కె అరుణ, సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు పాల్గొన్నారు.

# నెదర్లాండ్స్‌పై శ్రీలంక విక్టరీ




## 16 పరుగుల తేడాతో విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌లో క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్నశ్రీలంక జట్టు ఎట్టకేలకు సూపర్12 దశకు అర్హత సాధించింది. నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో 16 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక మిగతా సమీకరణాలతో సంబంధంలేకుండా గ్రూప్‌ఎనుంచి తదుపరి దశకు చేరుకుంది. ఈ మ్యాచ్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన శ్రీలంక ఆరు వికెట్ల నష్టానికి 162 పరుగులుచేసింది. నెదర్లాండ్స్ 9 వికెట్లు నష్టపోయి 146 పరుగులకేపరిమితం అయింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ కుశాల్ మెండిస్ 44 బంతుల్లో 79 పరుగులతోమెరిశాడు. అసలంక 30 బంతుల్లో 31పరుగులు, రాజపక్ష 13 బంతుల్లో 19 ఆతడికి సహకరించారు. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ జట్టులో ఓపెనర్ మ్యాక్స్ ఓడౌడ్ 53 బంతుల్లో 71 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు.మిగిలిన బ్యాటర్లనుంచి ఆతడికి సహకారం అందలేదు. ఒదశలో నాలుగు వికెట్ల నష్టానికి 100 పరుగులతో ఉనన నెదర్లాండ్స్ పది పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు నష్టపోయింది. నెదర్లాండ్స్‌పై విజయం సాధించిన శ్రీలంక సూపర్12రౌండ్‌కు అర్హత సాధించింది. క్వాలిఫయర్‌మ్యాచ్‌లు ఆడుతున్న మిగిలిన జట్లకంటే పటిష్టమైన శ్రీలంక అనూహ్యంగా తొలిమ్యాచ్‌లో నమీబియా చేతిలో 56 పరుగులుతేడాతో ఓడించింది. తర్వాతయుఎఇతోజరిగినమ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో విజయం సాధించిన లంక సూపర్12 రేసులోకి వచ్చింది. శ్రీలంకచేతిలో ఓడినా నెదర్లాండ్స్ సూపర్12కు చేరేఛాన్స్ ఉంది. యుఎఇతో జరిగే మ్యాచ్‌లో నమీబియా విజయం సాధిస్తే ఇప్పటికే రెండుసార్లు విక్టరీనమోదుచేసిన నెదర్లాండ్స్ ఇక సూపర్12రౌండ్‌కు చేరుతుంది. యుఎఇపై నమీబియా గెలిస్తే మెరుగైన రన్‌రేట్ ఉన్న నమీబియానే ముందుకువెళుతుంది.

# ఈ ముగ్గురూ పాక్ మ్యాచ్‌కు డౌటే!



## రిషబ్‌పంత్, హర్షల్‌పటేల్, చాహల్‌పై సందేహాలు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ సన్నాహక మ్యాచ్‌లు పూర్తిచేసిన టీమిండియా పాకిస్థాన్‌తోప్రధానపోరుకు సిద్ధం అవుతోంది. ఆదివారంమెల్‌బోర్న్ వేదికగాజరిగే తొలిమ్యాచ్‌తో ఇరుజట్లు పోటీపడతాయి. గత ఏడాది దుబాయ్‌వేదికగాజరిగిన టి20 ప్రపంచకప్‌లో తొలి మ్యాచ్‌లోనే దాయాదిదేశాలు తలపడితే భారత్ ఓటమి చవిచూసింది. ప్రతీకారంతో ఉన్న టీమిండియా ఆ ఓటమికి బదులు తీర్చుకునే లక్ష్యంతోఉంది. అయితేఈ హై ఓల్టేజి మ్యాచ్లట టీమిండియా బరిలోకి దిగే కాంబినేషన్‌పై సర్వత్రా ఆసక్తినెలకొంది. రోహిత్‌శర్మ కెఎల్‌రాహుల్‌లు ఓపెన ర్లుగా వస్తారని అంచనా.
ప్రాక్టీస్‌మ్యాచ్‌లో రాహుల్‌ధాటిగా ఆడి అర్ధసెంచరీతో సూపం 'ఫామ్‌లోకి వచ్చాడు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం టచ్‌లోకి రావాల్సి ఉంది. ఇప్పటివరకూ ఆడిన మూడు సన్నాహక మ్యాచ్‌ల్లో రోహిత్‌ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. పాకిస్థాన్తఒజరిగే మ్యాచ్‌లో రోహిత్‌శర్మ కెప్టెన్‌గా సత్తాచాటాల్సిన అవసరం ఉంది. ఈ మెగాపోరుతో భారత్ విజయం సాధించాలంటే ఓపెనర్లు రానించాలి. ఫస్ట్‌డౌన్‌లో విరాట్‌కోహ్లీ బరిలోకి వస్తాడు. ఆసియా కప్ 2022లో సెంచరీబాదిన విరాట్ ఆదేజోరు కొనసాగిస్తాడు. ఇక నాలుగోస్థానంలో మిడిలార్డర్‌ప్లేయర్ సూర్యకుమా ర్‌యాదవ్ వస్తాడని అంచనా. సూర్య ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. ఆస్ట్రేలియా గడ్డపై జరిగినమూడు సన్నాహక మ్యాచ్‌ల్లోనూ దంచికొట్టాడు. ఇదే జోరును పాక్‌తోపోరులో కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. ఐదోస్థానంలో పేస్ ఆల్‌రౌండర్ హార్దిక్‌పాండ్యా ఆరోస్థానంలో అక్షర్‌పటేల్ ఉన్నాడు. హార్దిక్‌ఫినిషర్‌గా మంచి పరుగులుచేయాలి. బౌలింగ్‌లోనూ అదనపు బౌలర్‌గా బౌలర్లకు అండగా ఉండాల్సిందే. ఇక అక్షర్‌పటేల్, జడేజాలేని లోటు భర్తీచేయాలి. వికెట్‌కీపర్‌గా ఉన్న పంత్‌కు బదులు దినేశ్‌కార్తీక్ ఆడే అవకాశాలే ఎక్కువ ఉన్నాయి. గత ప్రాక్టీస్‌మ్యాచ్‌ల్లో పంత్ దారునంగా విఫలం అయ్యాడు. బంగారంలాంటి అవకాశాలను చేజార్చుకున్నాడు. మరోవైపు ఫినిషర్‌గా దినేష్ కార్తీక్‌సత్తాచాటాడు. క్రీజులోకి వచ్చినవెంటనే కార్తీక్ ఆడిన తొలిబంతినే సిక్సర్‌గా బాదగలడు. పైగా గత కొన్ని మ్యాచ్‌ల్లో ఫినిషర్గఆ అదరగొట్టాడు. డెత్ ఓవర్లలో తనదైన బ్యాటింగ్‌తో బౌలర్లను ఆడుకున్నాడు.
స్పెషలిస్టు స్పిన్నర్‌గా చాహల్, అశ్విన్‌లలో ఒకరు బరిలోకి దిగనున్నారు. ప్రత్యర్థి టీమ్ కాంబినేషన్ పిచ్‌కండిషన్స్ ఆధారంగా ఈ ఇద్దరి విషయం లోనిర్ణయం తీసుకుంటారు. బ్యాటింగ్ డెప్త్ కావాలంటే ప్రత్యర్థిజట్టులో ఎడమ చేతివాటం ఎక్కువ ఉన్నా అశ్విన్‌ను దించుతారు. పేసర్లుగా భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్షదీప్‌సింగ్‌లు తుదిజట్టులో ఆడే ఛాన్స్ ఉంది.పిచ్‌కండిషన్ ఆధారంగా హర్షల్‌పటేల్‌కు ఛాన్స్‌వస్తుంది. నెమ్మదయిన పిచ్‌లుంటే హర్షల్ పటేల్‌ను జట్టులోకి తీసుకుంటారు. పాక్‌తోపోరుకు ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే చాన్స్ ఉంది. ఇక తుదిజట్టుపరంగా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్దిక్‌పాండ్యా, అక్షర్‌పటేల్, దినేశ్‌కార్తీక్, రవిచం ద్రన్ అశ్విన్ యుజ్వేంద్రచాహల్, భువనేశ్వర్‌కుమార్, మహ్మద్‌షమీ, అర్షదీప్ సింగ్, హర్షల్‌పటేల్‌లున్నారు.

# ఆఫ్రిది బంతికి గుర్బాజ్ విలవిల




**బ్రిస్బేన్:** మోకాలు గాయంతో కొన్నిరోజులు ఆటకు దూర మైన పాకిస్థాన్ కీలకపేసర్ షహీన్ ఆఫ్రిది తిరిగి జట్టు లోచేరాడు ప్రపంచటోర్నీల్లో భాగంగా ఇంగ్లండ్‌తోజరిగిన తొలి వార్మప్‌మ్యాచ్‌లో బరి లోకి దిగాడు. రెండు ఓవర్లు వేసిన ఆఫ్రిది ఒక వికెట్‌కూడా తీయలేకపోయాడు. తాజాగా అవ్ఘనిస్తాన్‌తో జరిగిన రెండోవార్మప్‌మ్యాచ్‌లో షహీన్ రెండు వికెట్లు తీసాడు. అఫ్ఘన్ ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్, హజ్రతుల్లా జజాయ్‌ను ఔట్‌చేసాడు. ఆఫ్రిది వేసిన ఓ బలమైన యార్కర్‌కు ఆఫ్ఘన్ బ్యాటర్ గుర్బాజ్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. షహీన్‌వేసిన బంతిని ఆడే క్రమంలో గుర్బాజ్ ఎడమపాదానికి గాయం అయింది.గుర్బాజ్ గాయంతో కొంతసేపు విలవిల్లాడాడు. వెంటనే ఆతడిని వైద్యపరీక్షలనిమిత్తం ఆసుపత్రికి తరలించారు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆఫ్ఘన్ 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 154పరుగులుచేసింది. అనంతరం బ్యాటింగ్‌చేసిన పాక్ 2.2 ఓవర్లలో 19 పరుగులుచేసింది. ఈసమయంలో వర్షం రావడంతో ఆటను నిలిపివేసారు.




# పోరాడి ఓడిన నమీబియా

## యుఎఇపై ఏడు పరుగుల తేడాతో ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 పోరుకు అర్హత సాధించేనాలుగుజట్లలోరెండు టీమ్‌లు స్పష్టంగా తెలిసిపోయాయి. గ్రూప్‌ఎనుంచి శ్రీలంక, నెదర్లాండ్స్ సూపర్12లోకి దూసుకుపోగా చివరిమ్యాచ్‌లో నమీబియాపైయుఎఇ గెలవడంతో నెదర్లాండ్స్‌కు అదృష్టం కలిసొచ్చింది. ఇక మరో రెండు జట్లు తేలా లంటే శుక్రవారం వరకూ వేచి చూడాలి. గ్రూప్‌బినుంచి స్కాట్లాండ్, జింబాబ్వే, వెస్టిండీస్, ఐర్లాండ్‌లు పోటీపడుతున్నాయి. సూపర్12కు అర్హతకోసం తప్పక గెలిచే మ్యాచ్‌లో నమీబియా చివరి వరకూ పోరాడి ఓడింది. యుఎఇతో జరిగిన మ్యాచ్‌లో 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియా 141/8 స్కోరుకే పరిమితం అయింది దీంతో యుఎఇ ఏడుపరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన యుఎఇ నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్లనష్టానికి 148 పరుగులుచేసింది. మహ్మద్ వసీమ్ 50 అర్థశతకం సాధించగా, చుందంగపోయిల్ రిజ్వాన్ 43 రాణించాడు. అర్వింద్ 21, బసిల్ అహ్మద్ 25 పర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో బెన్ వీజ్ స్కాల్జ్ తలో వికెట్‌తీసారు. 149 పరుగుల లక్ష్యఛేదనలో నమీబియాకు బోణీ రాలేదు. యుఎఇ బౌలర్లు ధీటుగా బౌలింగ్‌చేయడంతో 70 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. చివరి రెండు ఓవర్లలో 20 పరుగులు అవసరమైన వేళ యుఎఇ బౌలర్ జహూర్‌ఖాన్ కేవలం ఆరుపరుగులే ఇచ్చాడు. దీనితో చివరి ఓవర్‌లో 14 కొడితే నమీబియాదే విజయం. కానీ మహ్మద్ వసీమ్ బౌలింగ్‌లోక్రీజులో పాతుకుపోయిన వీజ్‌భారీషాట్‌కోసం ప్రయత్నించి బౌండరీ లైన్‌వద్ద షరాపుచేతికి చిక్కాడు. దీనితో నమీబియా ఓటమి ఖరారైంది.

# భారత్‌జట్టు పాక్‌పర్యటన ప్రభుత్వ పరిధిలో ఉంది

## బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్ వేదికగా వచ్చే ఏడాది సెప్టెంబరులోజరిగే ఆసియాకప్ వన్డే టోర్నీలో భారత పాల్గొనేదిలేదంటూ బిసిసిఐ కార్యదర్శి జైషా చేసిన వ్యాఖ్యలుదుమారం రేపాయి. ఈ వివాదాస్పద అంశంపై బిసిసిఐ కొత్తబాస్ రోజర్‌బిన్నీ స్పందించాడు. జైషా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిన్నీ ఒక ప్రకటనచేసాడు. భారత్‌జట్టు పాకిస్థాన్‌లో పర్యటించాలా వద్దా అనేది భారత ప్రభుత్వం పరిధిలోని అంశమని, కేంద్రం నిర్ణయాన్ని బిసిసిఐ అనుసరిస్తుందే తప్ప సొంత నిర్ణయాలు తీసుకునే హక్కు బిసిసిఐకి లేదని అధ్యక్ష హోదాలో రోజర్‌బిన్నీ ప్రకటించాడు. ప్రస్తుతం బిసిసిఐ కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించలేదని, ఒకవేళ కేంద్రంనుంచి ఏవైనా కీలక ఆదేశాలు వస్తే మీడియాకు ప్రకటిస్తామన్నారు. ఇదే అంశంపై క్రీడలమంత్రి అనురాగ్‌ఠాకూర్‌కూడా స్పందించారు. భారత జట్టు పాకిస్థాన్‌లోపర్యటించాలంటే కేంద్ర హోంశాఖనుంచి క్లియరెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని,ప్రస్తుతం ఈ అంశం ప్రభుత్వ పరిశీలనలోకి రాలేదన్నారు. జైషాచేసినప్రకటనపై ఉలిక్కిపడిన పాక్‌బోర్డు ఆసియాకప్ ఆడేందుకు భారత్ పాక్‌కు రాకపోతే భారత్‌లోజరిగే వన్డే వరల్డ్‌కప్‌లో పాక్‌కూడా పాల్గొనబోదని బెదిరించింది.

# 40శాతం తగ్గిన స్టీల్ ధరలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** గత ఆరు నెలల్లో దేశీయ మార్కెట్‌లో స్టీల్ ధర 40శాతం తగ్గి టన్ను రూ.57వేలకు చేరి నట్లు స్టీల్‌మింట్ తెలిపింది. ఎగు మతులపై 15 శాతం సుంకం విధించడంతో విదేశీ ఆర్డర్లు తగ్గా యని పేర్కొంది. అందువల్లే దేశీయంగా ధరలు దిగొచ్చాయని వెల్లడించింది. 2022 ఆరంభం లో హాట్ రోల్డ్ కాయిల్ ధరలు పెరగడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమైన విషయం విదితమే. స్థిరాస్తి, నిర్మాణం, మౌలిక వసతులు, ఆటోమొబైల్, వినియోగవస్తువులు, నివాస రంగాలన్నింటిపై స్టీల్ ధరల ప్రభావం నేరుగా ఉంటుంది. ఏప్రిల్‌లో స్టీల్ టన్ను ధర రూ.78,800గా నమోదైంది. 18 శాతం జీఎస్‌టితో ధర రూ.93వేలు వద్ద గరిష్టానికి చేరింది. ఏప్రిల్ చివరి నుంచి ధరలు తగ్గుముఖం పడుతూ వచ్చాయి. జూన్ చివరి నాటికి టన్ను ధర రూ.60,200కు దిగొచ్చింది. సెప్టెంబర్ కల్లా అది మరింత తగ్గి రూ.57వేలకు చేరింది. స్టీల్ ఉత్పత్తులపై ప్రభుత్వం విధించిన పన్నులు, విదేశీ ఆర్డర్లు తగ్గడం, అధిక ద్రవ్యోల్బణం, ఇంధన ఖర్చులు పెరగగడమే ధరలు దిగిరావడానికి ప్రధాన కారణాలుగా స్టీల్‌మింట్ పేర్కొంది. వచ్చే త్రైమాసికంలోనూ ధరలు పరిమిత శ్రేణిలోనే కదలాడే అవకాశం ఉందని స్టీల్‌మింట్ అంచనా వేసింది. విదేశీ ఆర్డర్లు మరో రెండు నెలల పాటు పెద్దగా పుంజుకోకపోవచ్చునని తెలిపింది.



# బులియన్ మార్కెట్ కళకళ

**ముంబై, అక్టోబరు 20:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్న విషయం విదితమే. తాజాగా బంగారం ధరలు పెరగ్గా, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. గురువారం 22 క్యారెట్ల 10గ్రాముల బంగారం ధర రూ. 130 పెరిగి రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.140 మేర పెరిగి రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర రూ.200 మేర తగ్గి




రూ.56,400లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,700, 24 క్యారెట్ల ధర రూ.50,950గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర 10 గ్రాములకు రూ.46,550, 24 క్యారెట్లు రూ.50,780గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.47వేలుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,270గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.46,600లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,840గా ఉంది. కేరళలో 22 క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.46,550లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780 లుగా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.46,550 లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. విశాఖపట్నంలో 22క్యారెట్ల ధర రూ.46,550గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,780గా ఉంది. కిలో వెండి ధర ఢిల్లీలో రూ.56,400లుగా ఉండగా, ముంబైలో రూ.56,400, చెన్నైలో రూ.61,500, బెంగళూరులో రూ.61,500, హైదరాబాద్‌లో రూ.61,500, విజయవాడలో రూ.61,500, విశాఖపట్నంలో రూ.61,500లుగా కొనసాగుతోంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ సూచీలు


**ముంబై, అక్టోబరు 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజూ లాభాలను నమోదు చేశాయి. ఉదయం నుంచి నష్టాల్లో ట్రేడయిన మార్కెట్లకు ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతు అండగా నిలిచింది. ఆరంభంలో స్పష్టమైన నష్టాలను నమోదు చేసిన సూచీలు మధ్యాహ్నా నికి ఫ్లాట్‌గా మారాయి. చివరి అరగంట వరకు దాదాపు అదే దారిలో పయనించాయి. సూచీలకు కలవరపెట్టిన రూపాయి విలువ కొంత మేర కోలుకోవడం మార్కెట్లకు కలిసొచ్చింది. ఉదయం సెన్సెక్స్ 58,824.48 పాయింట్ల వద్ద లాభా లతో ప్రారంభమై చివరికి 95.71 పాయింట్లు



పెరిగి 59,202.90వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 51.70 పాయింట్లు పెరిగి 17,563.95 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఐటిసి, టిసిఎస్, ఇన్ఫోసిస్, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, మారుతి సుజుకి, హెచ్‌డిఎఫ్‌సి నష్టాల్లో ముగిసాయి. కెనరా బ్యాంకు రెండవ త్రైమాసికం లాభాలు 89శాతం పెరిగి రూ.2,525 కోట్లకు చేరాయి. దీంతో బ్యాంకు షేరు గురువారం 16.58శాతం పెరిగి రూ.93.25 వద్ద నిలిచింది. బృహత్ ముంబై విద్యుత్తు సరఫరా, పంపిణీ నుంచి అదానీ ట్రాన్స్‌మిషన్ రూ.1300 కోట్లు విలువ చేసే ఆర్డర్‌ను దక్కించుకుంది. ఇందులో భాగంగా ముంబైలో 10 లక్షల స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసి కొన్నేళ్లపాటు వాటిని నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఆర్డరు నేపథ్యంలో కంపెనీ షేరు గురువారం రూ.4.09 శాతం పెరిగి 3,270.05 రూపాయల వద్ద నిలిచింది.

# నిబంధనల్ని ఉల్లంఘిస్తే క్షమించం: విప్రో చైర్మన్

**ముంబై, అక్టోబరు 20:** మూన్‌లైటింగ్‌పై విప్రో కఠినంగా వ్యవహరి స్తోంది. గత నెలలో ఏకంగా 300 మంది ఉద్యోగులను తొలగించిన విప్రో, తాజాగా కంపెనీ టాప్ 20 పొజిషన్లలో ఉన్న ఒక వ్యక్తిని నిర్దాక్షిణ్యంగా తొలగించింది. పైగా నిబంధనల్ని అతిక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరికలు జారీచేసింది. ఈ విషయంలో సీని యర్ ఎంప్లాయీస్‌కి కూడా ఎటువంటి మినహాయింపులు ఉండబో వని నాస్కమ్ ప్రొడక్ట్ కాన్‌క్లేవ్ బెంగళూరులో నిర్వహించిన కార్యక్రమంలో విప్రో చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ ఈ మేరకు తెలిపారు. పెద్ద హోదాలో ఉన్న ఓ అధికారి నైతిక అతిక్రమణకు పాల్పడి నందుకు తొలగించామన్నారు. కంపెనీకి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తెలిసిన 10 నిముషాల్లోనే నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు. నిజానికి కంపెనీ వ్యవహారా ల్లో అతను కీలక రోల్ పోషిస్తున్నాడు. కంపెనీ నిబంధనలను అతిక్రమించడం వల్ల అతన్ని తొలగించామని రిషద్ పేర్కొన్నారు. మూన్‌లైటింగ్ అనేది పూర్తిగా నైతిక అతి క్రమణ కిందకి వస్తుందని చెప్పిన రిషద్ సదరు వ్యక్తి మూన్ లైటింగ్‌కు పాల్పడ్డారా, లేదా ఇతర నిబంధనలను ఉల్లంఘించారా అనే విషయం మాత్రం వెల్లడించలేదు. దేశంలోని స్టార్టప్ కంపెనీ లు వాల్యుయేషన్‌కు బదులుగా విలువైన వ్యాపారాలను నిర్మిం చడంపై దృష్టిపెట్టాలని రిషద్ వ్యాఖ్యానించారు. కంపెనీలకు నిర్మించడం అనేది సుదీర్ఘమైనదన్నారు. సంక్లిష్టమైన ఈ ప్రయాణం కొన్ని సార్లు నెమ్మదిగా ఉంటుందని, డబ్బు సంపాదించాలని అనుకుంటున్నట్లయితే కంపెనీ భిన్నంగా ఉంటుందన్నారు. సరైన వ్యక్తులను నియమించుకోవడం చాలా కీలకమైనదని రిషద్ అన్నారు. అత్యంత ప్రమాదకరమైన వ్యక్తులు చాలా విజయ వంతమైన వ్యక్తులుగా ఉంటా రన్నారు.




# మైక్రోసాఫ్ట్ సిఇఒకు 'పద్మ భూషణ్'

**న్యూఢిల్లీ, అక్టోబరు 20:** భారత దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషన్ అవార్డును అందుకోవడం తనకు గౌరవంగా భావిస్తున్నానని మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్ల పేర్కొ న్నారు. సాంకేతిక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందు కు, వృద్ధి ప్రమాణాలను పెంచేందుకు భారతదేశ ప్రజల తో కలిసి పనిచేయడం కోసం ఎదురుచూస్తున్నానని సత్య నాదెళ్ల తెలిపారు. శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ టివి నాగేంద్ర ప్రసాద్ నుంచి విశిష్ట సేవలకుగాను భారత ప్రభుత్వం అందించిన పద్మభూషణ్ పురస్కారాన్ని సత్య నాదెళ్ల అందుకున్నారు. ఈ యేడాది గణతంత్ర వేడుకల సందర్భంగా భారత ప్రభుత్వం మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్య నాదెళ్లకు 'పద్మ భూషణ్' అవార్డును ప్రకటించిన విషయం విదితమే. 17 మంది అవార్డు గ్రహీతలలో ఆయన ఒకరిగా ఎంపికయ్యారు. అయితే రాష్ట్రపతి అందించే ఈ అవార్డును స్వీకరించడానికి సత్యనాదెళ్ల అనివార్య కారణాల వల్ల భారత్‌కు రాలేకపోయారు. దీంతో ఆయనకు అమెరికా శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సుల్ జనరల్ ఈ అవార్డును బహూకరించారు. పద్మభూషణ్ అవార్డు అందుకున్న తర్వాత సత్య నాదెళ్ల మాట్లాడుతూ పద్మభూషణ్ అవార్డును అందుకోవడం, ఎంతో మంది అసాధారణ వ్యక్తులతో గుర్తింపు పొందడం గర్వంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, భారత ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సాంకేతికతతో కూడుకున్న అభివృద్ధిని సాధించడంలో సహాయ పడడానికి, భారతదేశ ప్రజలతో కలిసి పనిచేయడం కోసం తాము ఎదరుచేస్తున్నట్లు తెలిపారు. వచ్చే యేడాది జనవరిలో భారతదేశాన్ని సందర్శించడానికి యోచిస్తున్నట్లు సత్య నాదెళ్ల తెలిపారు.
హైదరాబాద్‌లో జన్మించిన నాదెళ్ల ఫిబ్రవరి 2014లో మైక్రోసాఫ్ట్ సిఇఒగా నియమితులయ్యారు. జూన్ 2021లో ఆయన కంపెనీ చైర్మన్‌గా కూడా నియమితులయ్యారు. బోర్డుకు ఎజెండాను రూపొందించే పనిలో ఆయన నాయకత్వం వహిస్తున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా యేటా ప్రకటించే భారతదేశ అత్యున్నత పౌర పురస్కారాలలో పద్మ అవార్డులు ఒకటి. అవార్డులు మూడు విభాగాలలో ఇస్తారు.




# ఓయో, మేక్‌మై ట్రిప్‌లకు సిసిఐ భారీ షాక్

**ముంబై, అక్టోబరు 20:** ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ సంస్థలు మేక్‌మై ట్రిప్, గోఐబిబో, ఓయోలకు భారీ షాక్ తగిలింది. యాంటీ కాంపిటీటివ్, అక్రమ విధానాలకు పాల్పడుతున్నా రంటూ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) భారీ జరిమానా విధించింది. ఏకంగా రూ.392 కోట్ల మేర ఫైన్ విధిస్తూ సిసిఐ ప్రకటించిన నిర్ణయం వ్యాపార వర్గాల్లో కలకలం రేపింది. హోటల్ విభాగంలో అన్యాయమైన వ్యాపార విధానాలకు పాల్పడినం దుకు మేక్ మై ట్రిప్–గోఇబిబో రూ.223.48 కోట్లు, ఓయోకురూ.168.88 కోట్ల నగదు జరిమా నాలు విధించింది. ఈ మేరకు సిసిఐ 131 పేజీల ఆర్డర్‌ను జారీ చేసింది. పలు హోటళ్లు, రెస్టారెంట్లతో ఈ ఏజెన్సీల అక్రమ ఒప్పందాలు మార్కెట్లో పోటీని దెబ్బతీసేలా ఉన్నాయని వ్యాఖ్యా నించింది. ఈ ధోరణి వినియోగదారుల హక్కుల్ని దెబ్బతీయడంతో పాటు, గుత్తాధిపత్యా నికి తెర తీస్తుం దని సిసిఐ చురక లేసింది. అంతేకాకుండా తమ ద్వారా బుక్ చేసుకున్న ధర కంటే తక్కువకు ఇతరులకు గదులను కేటాయించకుండా ఆంక్షలు విధించడంపై మండిపడింది. తక్షణమే దీన్ని సవరించుకోవాలని, ముఖ్యంగా ధర, గది లభ్యతపై హోటళ్లు, గొలుసు హోటళ్లతో ఉన్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని కూడా ఆదేశించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14